25-6Pg1exHMNWJQE.qxd:25-6Pg1exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1

మాజిక్ గత సారంటీల్లో పై టెలిస్కోప్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 146 పేజీలు: 12 వెల: 6.50

హాజ్ యాత్రలో 1,301 మంది మృతి

కేరళ పేరు మార్పునకు అసెంబ్లీ తీర్మానం

5లో



## కొలువుదీరిన కొత్త సభ

- ప్రమాణం చేసిన ప్రధాని, మంత్రులు
- 18వ లోక్‌సభ సమావేశాలు ఆరంభం
- ప్రొటెం స్పీకర్ నియామకంపై విపక్ష కూటమి నిరసన
- 26న స్పీకర్ ఎన్నిక, 27న ఉభయ సభల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. 18వ లోక్‌సభ తొలిరోజు సమావేశాల్లో ఎంపిలు, కేబినెట్ మంత్రులు ప్రమాణస్వీకారాలుచేసారు. సమావేశాల ప్రారంభానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో ప్రొటెమ్‌స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు షురూ అయ్యాయి.కేబినెట్ మంత్రులప్రమాణ స్వీకారాలు మెహతాబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ప్రమాణస్వీకారం అనంతరం ప్రధానిమోడీ, లోక్‌సభలో ఇతర నాయకులు మెహతాబ్‌ను అభినందిస్తూ ప్రసంగాలుచేసారు. తర్వాత ప్రధాని నరేంద్రమోడీ ముందుగా ప్రమాణస్వీకారంచేసారు. ఆతర్వాత కేంద్ర మంత్రులు మొత్తంగా తొలిరోజు ప్రమాణాలుచేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, కింజరాపు ఎర్రన్నాయుడు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విద్యుత్‌మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, రోడ్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులతోతో ప్రొటెమ్ స్పీకర్‌ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఇక వచ్చే రెండురోజులపాటు జరిగే సమావేశంలో ఇతర సభ్యుల >>2




సోమవారం పార్లమెంటుకు పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పలనాయుడు

## పార్లమెంటులో తెలుగు పరిమళం

### పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పల నాయుడు

### పురందేశ్వరి సహా నలుగురు ఎంపీలు తెలుగులో ప్రమాణం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లోక్‌సభ సభ్యులు ప్రమాణ స్వీకారం సమయంలో తెలుగుదనం వెల్లివిరిసింది.ఎపి నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు,సభ్యులు సోమవారం అచ్చతెలుగు ఆహార్యంలో వచ్చి తేట తెలుగులో ప్రమాణ స్వీకారం చేసారు.ఈ ముచ్చట దేశవ్యాప్తంగా ఎపి, తెలంగాణ, తెలుగువారున్న అనేక ప్రాంతాల్లోని ప్రజలను ఉప్పొంగింప చేసింది. తొలిపదాలతో "---అనే" అంటూ మన వాళ్లు ప్రమాణం చేస్తుంటే వర్తమానం భాషాభిమానం ఉప్పొంగింది. యాస మరిచి అందంగా ఈ దృశ్యాలను హృదయాల్లో పదిల పరుచుకుంది.18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రోటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేసిన మహా విశేషాన్ని సృష్టించారు.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు (టిడిపి), పెమ్మసాని చంద్రశేఖర్ (టిడిపి), బండి సంజయ్ (బిజెపి), భూపతిరాజు శ్రీనివాసవర్మ (బిజెపి) తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల >>2



సోమవారం కేబినెట్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు

## త్వరలో 7 శ్వేత పత్రాలు

- పోలవరం, అమరావతి సహా ఏడు అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్న సిఎం చంద్రబాబు
- మంత్రిమండలి కీలక నిర్ణయం
- మెగా డిఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, సామాజిక పింఛను మొత్తాల పెంపు
- హెల్త్ విశ్వవిద్యాలయానికి తిరిగి ఎన్టీఆర్ పేరు
- గంజాయి నియంత్రణకు హోంమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.అధికారంలోకి రాగానే వాగ్దానాలను అమలు చేసేందుకు తాను తొలిసారి సంతకాలు చేసిన అయిదు అంశాలు తక్షణం అమలులోకి వస్తాయన్నారు.నూతనంగా రాష్ట్రంలో అధికారంలో వచ్చిన టిడిపి, జనసేన,బిజెపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశం సోమవారం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ భేటీలో పలు కీలకంశాలపై చర్చించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,



కేబినెట్ మీటింగ్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత తదితరులు

లాఅండ్ ఆర్డర్, పోలవరం,అమరావతి, విద్యుత్తు, పర్యావరణం, మద్యం అంశాలను విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు అయిదు కీలక డాక్యుమెంట్లుపై సంతకాలు చేసారు.

వీటిపై ఒక్కొక్కటిగా క్యాబినెట్‌లో చర్చ జరిగింది. తొలి సంతకం చేసిన మేగా డిఎస్సీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డిఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డిఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జూలై1 నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు.ఫించన్ల పెంపుపై మంత్రి వర్గంలో చర్చించారు.మేగా డిఎస్సీలో కేటగిరి వారిగా గమనించినప్పుడు ఎస్టీటీ 6371, పిఇటి 132, స్కూల్ అసిస్టెంట్లు 7725, టిజిటి 1781,పిజిటి 286, ప్రిన్సిపల్స్ 52, ఇతర పోస్టులు ఉన్నాయి. >>2



సోమవారం శ్రీశైల మల్లికార్జునుడి దర్శనానికి వచ్చిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి, పలువురు ఎమ్మెల్యేలు 4లో

## గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

-మంత్రి కొల్లు రవీంద్ర బాధ్యతల స్వీకారం



సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైన గనులు, ఎక్సైజ్ శాఖలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టంచేసారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన ఖనిజ సంపద వనరులను ప్రజా శ్రేయస్సు కోసం సద్వినియోగం చేస్తామన్నారు. సోమవారం ఉదయం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేదపండితుల మంత్రోశ్చారణల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2022వ సంవత్సరం నుంచి పెండింగ్ ఉన్న ఓఎన్జీసీ పెట్రోలియం మైనింగ్ లీజు పునరుద్ధరణ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. పెట్రోలియం నేచురల్ గ్యాస్ నిబంధన 1959 ప్రకారం కొన్ని షరతులకు లోబడి >>2



సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన చలనచిత్ర నిర్మాతలు

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అండ

### తనను కలిసిన సినీ నిర్మాతలకు డిప్యూటీ సిఎం పవన్ హామీ

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.తెలుగు చిత్రరంగం నుంచి వచ్చిన తనకు పరిశ్రమ బాధలు తెలుసునన్నారు.తాను ఇప్పటికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన వాడిననే విషయం మరువద్దన్నారు.ఒక సినిమా నిర్మాణం దాని వెనుక కష్టాలు,నిర్మాతలు,దర్శకులు,నటులు పడుతున్న ఇక్కట్లు,సినిమాలు విడదలయి అవ్వకముందే జరిగే నేగిటివ్ ప్రచార ప్రభావంపై ఎటువంటిదో తనకు తెలుసున్నారు.తప్పకుండా ఏపీలో సినిమా రంగ అభివృద్దికి అందరి సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు అడుగులు వేస్తామన్నారు.సినిమా చంద్రబాబుకు సినిమా వారి అభ్యున్నతి గురించి మంచి దూర దృష్టితో కూడిన ఆలోచన ఉందన్నారు.పవన్ కల్యాణ్‌తో తెలుగు సినీ నిర్మాతలు సోమవారం మధ్యాహ్నం తరువాత భేటీ అయ్యారు. చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీరంగం విస్తరణకు ఉన్న అవకాశాలు, తదితర కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొన్న నిర్మాతలు..అక్కడి నుంచి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అప్పుడే తొలి క్యాబినెట్ భేటీ ముగిసిన తర్వాత అక్కడికి చేరుకున్న పవన్‌తో సమావేశమయ్యారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను పవన్‌కు నివేదించారు.

ఈ సమావేశంలో సినిమా టొగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సైతం ఉన్నారు. పవన్‌ను కలిసిన వారిలో ప్రముఖ నిర్మా తలు అల్లు అరవింద్, అశ్వనీదత్, సురేశ్‌బాబు, ఏఎం రత్నం, >>2

## తొలిసంతకాలు చేసిన లోకేష్

♦ మంత్రిగా బాధ్యతలు స్వీకారం ♦ విద్యాలయాలకు అత్యంత ప్రాధాన్యమిస్తానని వెల్లడి



సోమవారం మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నారా లోకేష్

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఐటి,విద్యా,ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సోమవారం సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. పలు దస్త్రాలను ఆయన పరిశీలించారు. మెగా డిఎస్సీ సంబంధిత దస్త్రంపై నారా లోకేష్ మొదటి సంతకం చేసారు. 16,347 పోస్టుల భర్తీకి విధివిధానాలను క్యాబినేట్ ముందుపెట్టే ఫైల్‌పై ఆయన సంతకం పెట్టారు. అంతకు ముందుకు సచివాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు పండితులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. చాంబర్ లోకి నారా లోకేష్ ప్రవేశించిన తరువాత వేదాశీస్సులు అందించారు.

ఈ నడుమ బాధ్యతలను స్వీకరించిన అనంతరం నారా లోకేష్‌కు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు,తెలుగుదేశం పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.మంత్రులు వంగలపూడి అనిత,గుమ్మిడి సంధ్యారాణి, సవిత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్,భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక లోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించే ముందు తనకుర్చికివేసిన కవర్లు తీసివేసారు. ఇలా ఎప్పుడు చేయవద్దని అందరి మాదిరిగానే తనకుర్చి ఉండాలన్నారు. తమ మంత్రిత్వశాఖలకు చెందిన పలు అంశాలపై లోకేష్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు.ప్రతి అంశాన్ని ప్రాధాన్యతతో కూడినదిగా భావించి పనిచేద్దామన్నారు.లోకేష్ బాధ్యతలను స్వీకరించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఏపీలో పాఠశాలనుంచి ఉన్నత విద్య వరకు నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఐటిరంగంలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడి నాయకత్వంలో మానవ వనరుల రంగంలో మంచి ఫలితాలను సాధిస్తామన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి అంశాన్ని ఉపాధ్యాయవర్గాలతో చర్చిస్తామన్నారు. మంత్రిగా లోకేష్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంలో ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు ఆయనను స్వయంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. వారితో లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ. విద్యార్థి వర్గాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## ఉచిత సీట్ల జీవో రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలంటూ గత ప్రభుత్వం జారీచేసిన జీవోను రద్దు చేస్తూ ఎపి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టం పరిధిలో అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై 25శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తూర్పుగోదావరి జిల్లా ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్, ఇస్మా సంయుక్తంగా వేసిన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. ప్రభుత్వం జీవోలు జారీ 2022-23.2023-24 విద్యాసంవత్సరాలకుగాను ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లు కల్పించాలన్న గత ప్రభుత్వ జీవోలను ప్రభుత్వ నిర్ణయాన్ని ఎపి హైకోర్టు తప్పుబట్టింది.ఈ నిర్ణయాన్ని తొందర పాటు చర్యగా అభివర్ణించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలను విన్పించారు.ఈ కేసులో జీవోలను రద్దు చేసినందున ప్రభుత్వ ఉత్తర్వులు అమలులో ఉండవని హైకోర్టు స్పష్టం చేసింది.



సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వచ్చిన విజయనగరం ఎంపి అప్పల నాయుడు

# త్వరలో 7 శ్వేత పత్రాలు

>> వీటన్నింటిని ఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీని కింద ఐదేళ్ల మొత్తం రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై1 నుంచి పెంచిన పింఛన్ల అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు. 'ఎన్టీఆర్ భరోసా' పేరుతో ఇక ఈ పథకం అమలులో ఉంటుంది. వృద్ధులు, వితంతువు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల పింఛన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జులై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్, మే, జూన్ నెల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జులైలో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు. పూర్తి స్థాయిలో అస్వస్థత గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి ఇచ్చే రూ.5వేల పింఛను రూ.15వేలకు పెంచారు. కిడ్నీ, తలసేమియా, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేల పింఛను ఇవ్వనున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలను మంత్రివర్గంలో చర్చించారు. వాటిని ఆమోదించారు. విజయవాడలోని హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును పునరుద్దరిస్తూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలు, అవినీతి, వాస్తవ పరిస్థితులను ప్రజలకు చెప్పేందుకు శ్వేత పత్రాలు విడుదల చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం ఏడు అంశాల్లో శ్వేత పత్రాలు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ శ్వేతపత్రాల రూపకల్పనపై మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. మంత్రుల కమిటీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు. ఇందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నెల 28 నుండి జులై18 వరకు ప్రతిరోజు, మూడు రోజులకు ఒక సారి పత్రాలు విడుదల గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు హోంమంత్రి అనిత నేతృత్వంలో మంత్రివర్గ ఉప కమిటీ వేశారు. ఈ కమిటీలో విద్యామంత్రి నారా లోకేష్ కూడా సభ్యుడిగా ఉంటారు. గిరిజన, ఆరోగ్య, రెవెన్యూ శాఖ మంత్రులు కమిటీలో ఉంటారు. మంత్రివర్గ సమావేశానికి ఉప ముఖ్య మంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఆయనకు తొలిసారి శాసనసభకు రావడం, తొలిసారి కేబినెట్ సభా ప్రాంగణంలో అధికారికంగా హాజరు పుస్తకంలో సంతకం చేసి రావడం గమనార్హం. అయిదేళ్ల తరువాత నాలుగవ సారి ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత జరిగిన కేబినెట్‌లో పలు కీలకాంశాలపై చర్చ జరిగింది. గతంలో శాసనమండలిలో సభ్యునిగా మంత్రి వర్గంలో పనిచేసిన నారా లోకేష్ ఈ సమావేశంలో ఎంఎల్ఏగా గెలిచి మినిస్టర్‌గా పాల్గొన్నారు. కేబినెట్ సమావేశంలో ఆయా అంశాలు చర్చకు వచ్చినప్పుడు పలు విషయాలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించారు. గత ప్రభుత్వం అవినీతి అక్రమాలు ప్రజా పరిపాలనా వ్యవస్థను నిర్వీర్యం చేసాయన్నారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టడం కీలకంగా మనం అడుగులు ముందుకు వేయాలన్నారు.



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

# అయోధ్య రామాలయం పనులు వచ్చే యేడాది మార్చి కల్లా పూర్తి

## - కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, జూన్ 24:** అయోధ్య రామమందిరం నిర్మాణ పనులను కమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా ఆదివారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రామమందిరం మొదటి అంతస్తు నిర్మాణం 90 శాతం పూర్తయ్యిందని పేర్కొన్నారు. వచ్చే జూలై నాటికి తొలి అంతస్తు పూర్తిగా సిద్ధమవుతుందన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2025 మార్చి నాటికి ప్రాకారం తోసహా మందిర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ఆ తర్వాత తొలి అంతస్తులో రామ్ దర్బార్ విగ్రహాలను పాలరాతిలో తయారు చేయనున్నట్లు నృపేంద్ర పేర్కొన్నారు. ఇందుకోసం రాజస్థాన్‌కు చెందిన నలుగురు శిల్పులతో చర్చలు జరిపారని.. టెండర్ ప్రక్రియ సైతం జారీ చేసినట్లు పేర్కొన్నారు. నెలాఖరు లోగా టెండర్లు తెరువనున్నట్లు చెప్పారు. విగ్రహ తయారీకి శిల్పిని ఎంపిక చేస్తారన్నారు. ఇదిలా ఉండగా.. గర్భాలయంలో కొలువుదీరిన రామ్ ల్లాను దర్శించుకునేందుకు భక్తులు తరలి వస్తున్నారు. ప్రస్తుతం నిత్యం లక్షమందికిపైగా భక్తులు తరలివస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇప్పటిరకు దాదాపు రెండు కోట్ల మందికిపైగా దర్శనం చేసుకున్నారు.

# తెలుగు పరిమళం

>> క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు. తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్ కలిశెట్టి అప్పల నాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలుగుదేశం ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంట్‌కు వచ్చారు. నేటి తరానికి అప్పుడెప్పుడో మన పుస్తకాల్లో సుందరయ్య తదితర ప్రజా ప్రతినిధులు చక్రాలు సైకిళ్లపై వెళ్లిన గాధలు ఆశ్చర్యం కలిగించేవి. వారి అడుగు జాడల్లో యువ ప్రజాప్రతినిధులు లోక్‌సభ హాజరు కావడం అద్భుత దృశ్యం.

# ప్రభుత్వం అండ

>> ఎస్.రాధాకృష్ణ, దిల్ రాజు, ఎన్వీ ప్రసాద్, భోగవల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సుప్రియ, బన్ని వాసు, నాగవంశీ, వంశీకృష్ణ, రవిశంకర్, నవీన్ యర్నేని తదితరులు ఉన్నారు. పవన్‌తో భేటీ అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ 'డిప్యూటీ సిఎం పవన్‌ను సినీ పరిశ్రమ తరపున అభినందించాం. అందరం కలిసి సరదాగా కాసేపు మాట్లాడుకున్నాం. సిఎం చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని పవన్‌ను కోరాం. అన్ని అసోసియేషన్లు కలసి వచ్చి సిఎం చంద్రబాబును అభినందిస్తామని చెప్పాం. త్వరలోనే అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు. త్వరలో సినీ పరిశ్రమకు సంబంధించి సమస్యలపైర సిఎంతో చర్చిస్తాం, పరిశ్రమకు చాలా సమస్యలున్నాయి. సినిమా టికెట్లు రేట్ల పెంపు అనేది మాకు చాలా చిన్న విషయం. సీఎంను కలిసినపుడు రిప్రజెంటేషన్ రూపంలో మా సమస్యలు తెలియజేస్తాం" అన్నారు.

# మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తాం

## - ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** 18వ లోక్‌సభ తొలి సమావేశాల కోసం మోడీ పార్లమెంటుకు చేరుకుని మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయం తీసుకుంటామని ప్రధాని అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు మోడీ స్వాగతం పలికారు. ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలను, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్తఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి అని మోడీ అన్నారు. ఇక 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతామన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతామన్న ప్రధాని భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను అన్యాయంగా జైల్లలో పెట్టారు. 50 ఏళ్ల కిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# 26 నుంచి పవన్ వారాహి అమ్మవారి దీక్ష

**అమరావతి, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఈనెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజులపాటు ఆయన దీక్ష చేయనున్నారు. ఇందులో భాగంగా పాలు, పండ్లు, ద్రవహారం తీసుకుంటారు. గత ఏడాది జూన్ మాసంలో పవన్ వారాహి విజయయాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 082921
2nd Prize Rs.7000/- 74643
3rd Prize Rs.3500/-
04579 04755 10415 14651 15208
40946 45408 64990 88290 93941
4th Prize Rs.200/-
0244 0461 0533 0539 3278 3694 3809
6339 6974 7964
5th Prize Rs.100/-
2184 3074 3493 3779 3922 5360 6470
7116 9204 9367
6th Prize Rs.50/-
0054 0995 2409 3685 5343 8050 9363
0128 1047 2424 3878 5413 8061 9422
0133 1087 2478 3897 5730 8076 9452
0138 1161 2510 4194 6197 8390 9565
0156 1188 2587 4215 6293 8405 9588
0222 1195 2709 4351 6330 8477 9641
0232 1213 2969 4628 6658 8494 9655
0239 1287 2991 4754 6791 8520 9668
0272 1518 3143 5000 6911 8552 9716
0294 1536 3220 5085 7007 8601 9983
0311 1539 3332 5088 7105 8787
0451 1556 3510 5161 7248 8901
0542 1656 3556 5181 7360 8978
0727 1988 3558 5279 7384 9067
0883 2225 3601 5301 7408 9289

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 324491
2nd Prize Rs.7000/- 32029
3rd Prize Rs.3500/-
01081 06298 19919 28500 28538
44490 57018 81240 91156 92176
4th Prize Rs.200/-
2032 2785 2931 4494 5216 6623 7605
8173 9217 9444
5th Prize Rs.100/-
0558 0844 2287 3080 3680 4176 4637
7084 7834 9835
6th Prize Rs.50/-
0013 1471 3378 4661 6129 7207 8479
0019 1478 3410 4736 6139 7407 8592
0061 1497 3497 4839 6341 7451 8604
0152 1631 3609 4893 6346 7551 8743
0174 1662 3642 4899 6533 7592 8893
0185 1812 3671 4907 6534 7620 8923
0249 2080 3768 5098 6589 7705 9169
0392 2119 3899 5220 6690 8010 9287
0394 2396 3990 5231 6850 8070 9457
0474 2598 4026 5257 6926 8139 9534
0640 2981 4141 5294 6935 8251
0897 3069 4147 5305 6953 8319
0940 3171 4256 5860 7076 8329
1299 3179 4349 5915 7116 8361
1325 3229 4557 6062 7170 8432

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 992948
2nd Prize Rs.7000/- 88803
3rd Prize Rs.3500/-
01725 02869 04981 07232 23162
43712 52911 70609 76151 81088
4th Prize Rs.200/-
0154 1327 3119 3502 5280 5665 5763
7244 8700 9564
5th Prize Rs.100/-
0518 3512 3572 3660 3713 4975 6430
7329 7464 7571
6th Prize Rs.50/-
0024 1359 2786 4595 5941 7275 9141
0174 1522 2898 4609 6185 7277 9167
0220 1553 2903 4693 6261 7384 9360
0235 1586 2995 4710 6289 7408 9485
0304 1626 3087 4780 6329 7494 9506
0362 1636 3138 4792 6375 8013 9672
0399 1676 3228 4837 6404 8054 9763
0441 1813 3841 4910 6493 8181 9769
0555 1891 3959 4939 6545 8202 9908
0681 2081 4124 5023 6571 8203 9970
0930 2128 4191 5381 6606 8391
0953 2338 4272 5637 6663 8734
1157 2419 4474 5688 7051 8899
1203 2655 4563 5893 7230 8975
1210 2766 4568 5918 7246 9020

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131575
2nd Prize Rs.7000/- 03828
3rd Prize Rs.3500/-
17100 20107 37280 39670 45576
75127 82597 83991 92786 95015
4th Prize Rs.200/-
1586 1677 2425 2903 3635 3751 7888
7911 8483 8894
5th Prize Rs.100/-
0133 0910 2249 2771 3313 3379 4749
5082 7503 9037
6th Prize Rs.50/-
0024 1893 2824 4356 6235 7666 9121
0051 1956 3172 4495 6250 7667 9426
0083 2018 3231 4496 6385 7689 9482
0228 2059 3340 4561 6394 7854 9636
0425 2061 3448 4599 6434 8147 9789
0456 2180 3457 4702 6478 8149 9813
0643 2264 3712 4812 6530 8347 9922
0989 2270 3835 4846 6585 8379 9927
1131 2282 3851 4865 6589 8413 9989
1215 2312 3987 4878 6799 8476 9993
1216 2427 4080 4895 6847 8478
1279 2453 4091 5235 7095 8647
1360 2477 4097 5678 7178 8729
1370 2530 4117 5871 7216 8902
1459 2802 4300 5996 7610 8939

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 458284
2nd Prize Rs.7000/- 05690
3rd Prize Rs.3500/-
09545 22995 50610 53867 59875
72160 72896 81682 91608 99655
4th Prize Rs.200/-
0083 0251 0494 0645 1432 2132 3381
3705 4778 5430
5th Prize Rs.100/-
1417 1695 3650 4667 5179 6333 6843
7559 7648 8732
6th Prize Rs.50/-
0021 1818 3247 4406 5666 7503 9306
0193 1878 3290 4456 5681 7752 9416
0364 2035 3404 4494 5774 7768 9425
0655 2068 3411 4613 6284 7884 9538
0811 2076 3414 4882 6290 7950 9541
1004 2237 3541 4991 6305 8075 9603
1015 2295 3567 5225 6552 8271 9784
1098 2354 3772 5226 6592 8655 9799
1176 2470 3913 5244 6623 8663 9967
1211 2603 3957 5258 6716 8694 9983
1254 2654 3958 5267 6718 8734
1345 2661 4076 5289 6789 8778
1367 2671 4165 5296 6825 8916
1504 2706 4214 5495 7426 8933
1751 2888 4260 5610 7431 9005

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 672324
2nd Prize Rs.7000/- 31471
3rd Prize Rs.3500/-
03411 03885 34003 54330 65107
70552 75337 78414 85502 95737
4th Prize Rs.200/-
0284 0652 2954 3275 3529 4600 5261
6673 9109 9305
5th Prize Rs.100/-
1216 2400 2960 4146 4741 6329 8175
9154 9441 9767
6th Prize Rs.50/-
0026 1145 3613 5323 6764 7733 9247
0202 1391 3663 5358 6805 7763 9350
0398 1626 3792 5399 6821 7805 9580
0419 1856 4133 5428 6822 7945 9635
0436 1944 4196 5865 6882 7992 9669
0518 1952 4235 5909 7080 8180 9761
0520 2016 4239 6140 7088 8206 9787
0522 2488 4244 6166 7106 8238 9872
0567 2536 4410 6219 7221 8286 9924
0648 2607 4431 6249 7272 8512 9990
0650 2716 5006 6350 7353 8873
0802 2767 5070 6396 7363 9003
0843 3130 5109 6477 7516 9023
0869 3423 5221 6510 7586 9062
0979 3490 5228 6645 7643 9112

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 967450
2nd Prize Rs.7000/- 59905
3rd Prize Rs.3500/-
06815 11634 14012 14646 20948
23688 69000 76007 95407 98571
4th Prize Rs.200/-
1107 1648 2031 3024 3743 4101 5256
7368 8558 9999
5th Prize Rs.100/-
0041 0346 1930 4598 5063 5340 5922
6519 7874 8585
6th Prize Rs.50/-
0215 1358 2732 4299 5257 6646 8642
0278 1416 2827 4300 5583 6668 8912
0302 1419 2977 4366 5700 7231 8931
0308 1491 3291 4402 5870 7451 8956
0505 1534 3380 4452 5876 7567 9032
0532 1718 3483 4496 5879 7580 9191
0584 1789 3516 4507 5902 7692 9411
0703 2113 3609 4597 5907 7840 9425
0722 2127 3667 4804 6021 7845 9486
0753 2218 3855 4821 6081 8012 9927
0807 2303 3879 4846 6428 8069
0965 2381 3894 4975 6436 8201
1057 2391 3932 4985 6495 8284
1083 2448 4085 5115 6580 8366
1118 2666 4217 5172 6608 8500

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 583638
2nd Prize Rs.7000/- 92518
3rd Prize Rs.3500/-
04145 06611 07998 22033 46399
47121 54234 54930 57029 78475
4th Prize Rs.200/-
0054 0064 2848 3307 4338 5883 6336
7117 7543 9062
5th Prize Rs.100/-
0344 1886 2591 4885 5371 6159 7670
9218 9227 9684
6th Prize Rs.50/-
0031 1322 3060 4140 5952 6921 8585
0034 1373 3182 4538 6027 6992 8601
0075 1385 3187 4598 6157 7262 8821
0147 1488 3203 4751 6353 7555 8851
0156 1953 3357 4830 6392 7713 8878
0223 1964 3575 4879 6449 7732 9185
0577 2110 3596 5165 6529 7955 9743
0587 2433 3677 5407 6634 8005 9819
0671 2549 3806 5601 6701 8114 9861
0833 2691 3822 5709 6724 8129 9884
0855 2722 3845 5746 6733 8160
0940 2730 3922 5819 6760 8266
1034 2859 3927 5875 6767 8374
1107 2936 3961 5903 6814 8387
1261 3055 4123 5913 6868 8393

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 662447
2nd Prize Rs.7000/- 34998
3rd Prize Rs.3500/-
25516 30708 47280 56870 72487
74025 74077 82319 83074 97263
4th Prize Rs.200/-
0549 0995 1561 1579 3985 5277 5343
6403 7791 8908
5th Prize Rs.100/-
0641 1058 1458 1815 2055 4024 6903
7197 7918 8031
6th Prize Rs.50/-
0070 1578 3166 4432 5790 7710 9352
0120 1688 3202 4477 5946 7961 9384
0156 1697 3231 4566 6144 8126 9396
0275 1723 3263 4581 6307 8180 9420
0358 2054 3335 4723 6424 8221 9455
0443 2099 3412 4835 6447 8244 9727
0541 2495 3461 5107 6766 8257 9728
0627 2496 3597 5125 6863 8578 9816
0807 2526 3910 5225 6983 8686 9821
0857 2593 3926 5226 7018 8689 9936
1012 2611 3997 5240 7043 8854
1085 2962 4048 5263 7292 9080
1217 3040 4185 5360 7497 9157
1373 3087 4309 5386 7565 9257
1536 3104 4344 5673 7645 9332

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 237740
2nd Prize Rs.7000/- 56707
3rd Prize Rs.3500/-
09277 39161 41758 41996 49410
53332 63760 71859 83748 96618
4th Prize Rs.200/-
0468 0990 1716 3174 6372 6463 6762
7042 7137 9171
5th Prize Rs.100/-
1681 1945 2053 3586 3636 3865 4457
4786 5478 5561
6th Prize Rs.50/-
0032 1427 3039 5135 6318 7978 8967
0088 1457 3120 5148 6496 8039 9047
0148 1612 3277 5177 6525 8071 9332
0181 1644 3291 5222 6630 8165 9354
0233 1698 3606 5251 6667 8337 9640
0253 1877 3815 5347 6732 8348 9676
0542 2007 3966 5567 6851 8363 9695
0608 2159 4187 5642 6923 8431 9829
1010 2261 4232 5808 7016 8459 9874
1148 2386 4253 5940 7301 8657 9937
1163 2481 4298 5981 7341 8672
1211 2525 4307 6142 7587 8682
1218 2576 4365 6145 7697 8695
1266 2807 4427 6165 7803 8775
1420 2863 4651 6290 7891 8843

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 795513
2nd Prize Rs.7000/- 62426
3rd Prize Rs.3500/-
16483 27360 27951 49815 51855
62138 73547 84554 84845 95818
4th Prize Rs.200/-
3713 4359 4535 4949 4985 5505 5666
6129 6973 9404
5th Prize Rs.100/-
0257 0575 1824 2576 3724 5679 5912
6816 7049 9421
6th Prize Rs.50/-
0093 1617 3071 4127 5613 7150 9354
0123 1638 3215 4435 5665 7211 9518
0319 1644 3243 4619 5669 7552 9589
0392 1789 3311 4689 5761 7606 9627
0514 1821 3324 4714 5895 7944 9749
0664 1943 3478 4781 5919 8012 9750
0684 2194 3546 4926 5993 8051 9759
0935 2311 3571 4988 6006 8127 9784
0942 2439 3648 5198 6070 8244 9864
1175 2445 3771 5268 6144 8452 9940
1181 2493 3790 5338 6151 8642
1224 2563 3879 5345 6263 8653
1339 2624 3901 5375 6707 8754
1347 2805 3951 5399 6716 9138
1515 2926 3959 5524 7082 9237

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 859981
2nd Prize Rs.7000/- 48954
3rd Prize Rs.3500/-
15116 26709 37825 48393 59338
61292 61774 72251 83574 94545
4th Prize Rs.200/-
0577 1375 2227 2560 3152 5239 6487
7079 7086 7721
5th Prize Rs.100/-
3805 4556 4704 4709 4726 5040 6313
6334 6707 7200
6th Prize Rs.50/-
0373 1523 3110 4442 5626 7969 9538
0378 1569 3253 4588 5774 7989 9552
0400 1721 3275 4677 5775 8040 9586
0415 1732 3418 4743 6004 8044 9601
0489 1867 3571 4837 6076 8318 9668
0624 1883 3686 4844 6085 8343 9735
0637 1976 3721 4957 6165 8386 9783
0815 2310 3793 5013 6695 8521 9892
1054 2329 3795 5062 6732 8530 9914
1133 2388 3798 5131 6763 8543 9984
1170 2550 3932 5191 7168 8756
1243 2759 4117 5218 7389 9079
1336 2854 4211 5572 7436 9195
1382 2911 4263 5574 7507 9474
1464 2988 4303 5593 7823 9488

# కొలువుదీరిన కొత్త సభ

>> ప్రమాణ స్వీకారాలకు సీనియర్ సభ్యులు రాధామోహన్‌సింగ్; ఫగ్గన్‌సింగ్ కులస్తేలు సహకరిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్‌ప్రకటించింది. కాగా తొలిరోజు 280 మంది సభ్యులవరకూ ప్రమాణం చేయాల్సి ఉంది. అయితే అందరూ హాజరుకాలేదు. 26వ తేదీ స్పీకర్ ఎన్నికకు నామినేషన్లు వేస్తారు. 27న రాజ్యసభ కూడా ప్రారంభం అవుతుంది. 26నే పూర్తికాలపు స్పీకర్ ఎన్నిక తర్వాత సభా కార్యక్రమాలుయధావిధిగా సాగుతాయి లేదా తదుపరి తేదీకి వాయిదాపడతాయి. కాగా 27వ తేదీనే ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. కాగా సోమవారంనుంచి ప్రారంభం అయిన సమావేశాలు వచ్చే జులై 3వరకూ కొనసాగుతాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధర్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలు వంటివి కొనసాగుతాయి. కాగా లోక్‌సభలో గంటకు 28 మంది ఎంపిలుప్రమాణం చేసేలా షెడ్యూలు ఖరారుచేసారు. తొలిరోజు 280 మంది తర్వాత రోజు మిగిలిన అందరిచేత ప్రమాణం చేయిస్తారు. ఉదయం 11నుంచి సాయంత్రం ఆరువరకూ ప్రమాణస్వీకరాలు జరుగుతాయి. స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతిప్రసంగం తర్వాత సభ వర్షాకాల సమావేశాలనిమ్మిం జులై 22వ తేదీ సమావేశం అవుతుంది. అప్పుడే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**ప్యానెల్ ఛైర్‌పర్సన్లుగా హాజరుకాని విపక్ష సభ్యులు**

కాగా విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్‌సభ్యుడు కోడికున్నిన్ సురేష్‌నుకాదని మెహతాబ్‌ను ప్రొటెమ్‌స్పీకర్‌గా ప్రకటించడాన్ని ప్యానెల్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందువల్లనే విపక్షనేతలు సురేష్, టిఆర్‌బాలు, సుదీప్ బంధోపాధ్యాయ్‌లు నేటిప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్యానెల్ ఛైర్స్‌పర్సన్స్‌గా పాల్గొనలేదు. అంతేకాకుండా పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తుననిరసనకు దిగారు. ఎనిమిదిసార్లు ఎన్నికైన సురేష్‌ను కాదని బిజెపిరాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, ఎన్డీయే అనుసరిస్తునవిధానాలనువ్యతిరేకిస్తామని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని కూటమి సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. విపక్ష ఇండియా కూటమి ఎంపిలు పార్లమెంటు సముదాయంలోని పాతభవనం వద్ద కలుసుకుని అక్కడినుంచి కొత్తభవనం వరకూ ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకూ మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరుప్రతులు చేతపట్టుకుని కొంతసేపు నిరసన ప్రదర్శనచేసారు. అనంతరం ఒకేసారి విపక్ష సభ్యులు లోక్షభలోకి వెళ్లారు. 293 మంది సభ్యులతో ఎన్డీయే పక్షం కొనసాగుతుంటే ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 మంది సభ్యుల బలం ఉంది. వీరిలో కాంగ్రెస్‌బలం 99 మందివరకూ ఉన్నారు. అలాగే బిజెపికిఎ న్డీయే కూటమిలో 240 మందివరకూ మద్దతు ఉంది. దీన్నిబట్టిచూస్తే ప్రతిపక్షాలకు ఉపసభా పతి పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వస్తోంది. లేనిపక్షంలో స్పీకర్ ఎన్నికకు ఏకాభిప్రాయసాధన వీలుపడదని, పోటీకి ఇండియా కూటమి అభ్యర్థిని దించాల్సిందేనని నేతలు నిర్ణయించారు. దీన్నిబట్టిచూస్తే 26వ తేదీ ప్రమాణస్వీకారాలుపూర్తయిన తర్వాత స్పీకర్ ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

>> 2040 సంవత్సరం వరకూ ఈ లైసెన్స్ పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ద్వారా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపకల్పన చేసి, మద్యం లావాదేవీలు, డిస్టిలరీల నుంచి మద్యం పంపిణీ తదితర కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

అక్రమ ఇసుక రవాణాను నియంత్రించి, ప్రజావసరాల కనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అత్యంత కీలకమైన గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు తమకు కేటాయించడం ఒక గురుతర బాధ్యతగా భావిస్తూ, సమర్థవంతంగా పని చేసి, వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం చేకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

తమకు ఇటువంటి కీలకమైన శాఖలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి రాష్ట్ర ప్రజలకు శిరసాభినందనాలు చేస్తున్నట్లు తెలిపారు. నేడు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్రను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గనుల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్ డైరెక్టర్ మైన్స్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాధవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 25-06-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.11.11,
శ్రవణం మ.2.32,
వర్జ్యం సా.6.17-7.47,
దు.ఉ.8.21-9.14, 2) రా.12.09-1.02
శుభసమయం : ఉ.6.20-7.20,
సా.5.30-6.35
రాహుకాలం : సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులు ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. ఆరోగ్య సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన అవరోధాలు కొంత వరకు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-6Pg3exHMNWJQEP.qxd:25-6Pg3exHMNWJQEP.qxd 1/1/02 5:58 AM Page 1



## గుంతకల్లు-కర్నూలు మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

**- కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి**

**గుంతకల్లు రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లుల మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను తక్షణమే పునరుద్దరించాలని ప్రయాణికుల కోరుతున్నారు. గతంలో గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య నెంబర్ 77414/57467 పాసింజర్ రైలు సర్వీసులతోపాటు, గుంతకల్లు-కాచిగూడ- గుంతకల్లుల మధ్య 07671/70 రెండేసి చొప్పున పాసింజర్ రైలు సర్వీసులు తిరిగేవి. కోవిడ్-19 కారణంగా రైల్వే శాఖ ఈ రైళ్లను కూడా రద్దు చేసింది. కాలక్రమేణా గుంతకల్లు-కాచిగూడ-గుంతకల్లు రైళ్లను పునరుద్దరించినప్పటికీ, గుంతకల్లు-కర్నూలు- గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులను పునరుద్దరించలేదు. సరికదా, హైదరాబాద్ డివిజన్ పరిధిలోని గద్వాల- మహబూబ్‌నగర్‌ల మధ్య జరుగుతున్న డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం పనులను సాకుగా చూపి వీటిని కూడా రద్దు చేశారు. దీంతో నిత్యం గుంతకల్లు-ద్రోణాచలం-కర్నూలు-గుంతకల్లు మధ్య రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, దినసరి కూలీలు వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రైల్వే నిర్వహణ విభాగం అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కనీసం గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య పాసింజర్ రైలు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# మంచిరోజులొస్తాయి.. భయపడొద్దు

**- కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం**

**- మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త :** మనకు మంచిరోజులొస్తాయి, ఎవరూ భయపడకూడదని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందామని మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉందని, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. మళ్లీ ప్రజల్లోకి వస్తానని, భవిష్యత్తు మనదేనని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులకు జగన్ ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతోపాటు వైఎస్ఆర్‌సీపీ తోడుగా ఉంటుందని, వైఎస్ జగన్ భరోసాఇచ్చారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్‌బాబు, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గంలోని ముఖ్యనేతలు పాల్గొన్నారు.

**- ఆప్యాయంగా పలకరింపు:** జగన్‌ను కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఆప్యాయంగా పలకిరస్తూ వారి నుంచి వినతులు స్వీకరించారు. పులివెందులకు భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులను ఓపికతో జగన్ పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ధైర్యంగా ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది.

**- ముగిసిన వైఎస్ జగన్ పర్యటన :** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చి మూడు రోజుల పాటు అందుబాటులో ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులతో ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి వినతులు స్వీకరించారు. జగన్‌ను కలిసేందుకు మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి భారీగా అభిమానులు తరలివచ్చారు. సోమవారం మధ్యాహ్నం వరకు ప్రజాదర్బార్ నిర్వహించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిలు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బెంగళూరులోని నివాసానికి చేరుకున్నారు.

**- ముఖ్య నాయకులపై ఆగ్రహం :** వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులపై ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, కానీ కష్టపడిన వారికి కాకుండా వేరే వారికి పనులు కట్టబెట్టడం జరిగిందని పలువురు ఆరోపించడంతో ఈ విషయమై ముఖ్య నేతలను జగన్ మందలించినట్లు తెలుస్తోంది. అలాగే వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉంటే ఎందుకు తమ దృష్టికి తీసుకురాలేదని ఆ నేతలపై జగన్ అసహనం వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు ఆలయంపై ఇఒ అవగాహన

**- భక్తులకు సమయపాలనపై ఆరా**



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అనాదికాలం నుండి కొనసాగుతున్న స్వామివారి నిత్య కైంకర్యాలు, ఆర్జితసేవలు సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు వివరాలను టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు అవగాహన కల్పించుకున్నారు. స్వామివారి ఆలయం, చరిత్ర, విశిష్టత, వాస్తుశిల్పం, సంబంధిత విశేషాలపై సవివరంగా సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం అతిధి గృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమావేశం నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి సేవలు, దర్శన సమయం వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా ఆలయ చరిత్ర, వైఖానస ఆగమం, జీయంగార్ల వ్యవస్థ, వివిధ ఆచార వ్యవహారాలు, నిత్య,వార,మాస ,వార్షిక సేవా కార్యక్రమాలు నిర్వహణపై అవగాహన కల్పించుకున్నారు. ఆలయంలో ఉదయం సేవలు, విఐపి దర్శనం, సర్వదర్శనం, ఆర్జితసేవలు ఇతర దర్శనాలు కల్పించే విషయంగా సమీక్షించారు. అమలవుతున్న దర్శనాల సమయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో తిరుమల ఆల యంలో మరింత ప్రక్షాళన చేసి, సామాన్య భక్తులకు ఆలయంలోనికి చేరువగా వెళ్ళే మార్గాన్ని అన్వేషించి, వీలైనంత త్వరగా సంతోష దర్శనం చేయించనున్నారనేది తెలుస్తోంది.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం

**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. సోమవారం ఉదయం జార్ఖండ్‌కు చెందిన సరళ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం టిటిడి ట్రస్టులకు 20లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల్లో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10లక్షలు, అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు అందించారు. సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి ఇఒ శ్యామలరావుకు డిడిలు అందజేశారు.



## వీలైనంత త్వరగా భక్తులకు స్వామి దర్శనం

**- రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించాలి: టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి కలియుగవైకుంఠమ్ తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు గంటల తరబడి నిరీక్షణ లేకుండా, త్వరగా స్వామి దర్శనమ్ చేయించేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, అదనపు క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షణ, భక్తుల ఇబ్బందులు గమనించిన ఇఒ తాజాగా సోమవారం తిరుమలలోని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు, క్యూలైన్లు, నారాయణ గిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్లను జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నంద కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డితో కలసి తనిఖీ చేశారు. క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎంత సమయం వేచివుంటున్నారు,

ఎన్ని గంటలకు షెడ్లలోకి ప్రవేశించారు అనే వివరాలు ఆరాతీశారు. యాత్రికుల రద్దీని సమర్ధవం తంగా నిర్వహించాలని అధికారులకు నిర్ధేశం చేశారు. అంతేగాక క్యూలైన్లు కొంత ఇబ్బందికరంగా ఉండటాన్ని, భక్తులకు అన్న ప్రసాదాలు ఇచ్చే విధానం, అత్యవసర సమయాల్లో వెలుపలకు వచ్చే విధానాన్ని గమనించిన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్యూలైన్లలో మార్పులు చేయాలని ఇఒ ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## కొండపై వైఎస్సార్సీ నేతల మఠాలను స్వాధీనం చేసుకోవాలి :జనసేన

**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తుల పేరుతో పలు మఠాధిపతులు, స్వామీజీలు నిర్మించిన మఠాలు వైసిపి నేతల చేతుల్లో ఉన్నాయని, వాటిని టిటిడి స్వాధీనం చేసుకోవాలని జనసేననేతలు డిమాండ్ చేశారు. తిరుమలలోని గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖ శారదాపీఠంకు చెందిన స్వరూపానందస్వామి మఠం అక్రమంగా నిర్మించారని, అంతేగాక అదనంగా స్థలం ఆక్రమించుకుని మరింతగా నిర్మాణలు చేశారని జనసేన నేతలు ఆరోపించారు.



తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు,కిషోర్,మంజుతో కలసి విశాఖ శారదాపీఠం మఠం, ఇతర మఠాలను తనిఖీ చేశారు. తిరుమలలో స్వరూపానందస్వామి నిబంధనలను,చట్టాన్ని అతిక్రమించి స్టార్ హోటళ్ళను తలపించేలా కొండపై అక్రమంగా కట్టడాలు నిర్మించారని ఆరోపించారు. వైసిపి నేతలు మఠాల పేరుతో పెద్ద ఎత్తున భక్తులను దోపిడీ చేస్తున్నారని, అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారన్నారు.

వీటన్నిటినీ జనసేన అడ్డుకుని అక్రమ కట్టడాలను తొలగించేలా టిటిడి ఇఒ శ్యామల రావు దృష్టికి తీసుకెళతామన్నారు. మఠాలు నిర్వహిస్తున్న వారు మాత్రం కొండపై భక్తుల వద్ద పెద్దఎత్తున దోపిడీకి పాల్పడు తున్నారని కిరణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలను అడ్డుకుని నియంత్రిస్తుందన్నారు.

## గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన డా. హరి జవహర్‌లాల్

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ కార్యదర్శిగా నియమితులైన ఎల్ఎఫ్‌బి, ఐఎమ్ఎస్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ డా.ఎం.హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో ఆయన సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్ స్థానంలో డా.హరి జవహర్ లాల్ నియమితులయ్యారు. సోమవారం రాజ్‌భవన్‌కు చేరుకున్న డా.హరి జవహర్‌లాల్‌కు గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి పి. నారాయణ స్వామి, గవర్నర్ ఎడిసిలు మేజర్ దీపక్ శర్మ, శ్రీ ఎన్.వి రామాంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు డాక్టరు హరి జవహర్‌లాల్‌కు



గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డా. హరి జవహర్‌లాల్

ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది డాక్టర్ హరి జవహర్‌లాల్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌గా ఆధ్వర్యంలో వారి కార్యదర్శిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేసారు.

## బిజెపిలో చేరాల్సిన కర్మ, అవసరం నాకు లేదు

**- వైఎస్సార్సీ ఎంపి పి.మిథున్‌రెడ్డి**



**విజయ వాడ, జూన్ 24, ప్రభాత వార్త ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరాల్సిన కర్మ, అవసరం తనకు లేవని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు పి.మిథున్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పార్లమెంట్‌లో తాను పనిచేస్తానని తెలిపారు. లోక్‌సభ సభ్యునిగా ప్రమాణం చేసేందుకు పార్లమెంట్ సమావేశాలకు హాజరైన మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజంపేట ప్రజల మద్దతుతో మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యానన్నారు. హ్యాట్రిక్ విజయాలతో పార్లమెంటులో అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. మా పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలన్నారు. జాతీయ,రాష్ట్ర ప్రయోజనాలు ఉండే బిల్లులకు మద్దతిస్తామన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే వ్యతిరేకిస్తామన్నారు. బిజెపిలో నేను చేరతానంటూ కూటమి నేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారన్నారు.గతంలో తాను విపక్షంలో ఉన్నప్పుడు ఇదే రకమైన ప్రచారం చేసారన్నారు.వైఎస్ జగన్ నన్ను సొంత తమ్ముడిలా భావిస్తారన్నారు.తిరిగి తమ పార్టీకి పూర్వవైభవం జగన్ నేతృత్వంలో వస్తుందన్నారు. రాజంపేటలో అత్యధికంగా రహదారులు నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు.మేము ప్రజలకు మంచి చేసామన్నారు.జగన్‌ను ప్రజలు ఇప్పటికి మాట మీద నిలబడే నేతగా అభిమానిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం షరతులు పెట్టలేదన్నారు.

కచ్చితంగా అతి కొద్ది కాలంలోనే ప్రజలు చంద్రబాబు మోసాన్ని గ్రహిస్తారన్నారు. మళ్ళీ, మళ్ళీ తాము రాష్ట్ర ప్రయోజనాలకే కట్టుబడి ఉన్నామని చెబుతున్నా మన్నారు. ఆ దిశలోనే తమ పార్టీ పార్లమెంటులో వ్యవహరిస్తుందన్నారు.

## కసాయి భర్తను కడతేర్చిన భార్య

**శ్రీకాకుళం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** కన్న కొడుకును హతమార్చడన్న కోపం.. గతంలో తననే అనుమానిస్తూ వేధించాడన్న కక్ష కలిసి భర్తనే హత్య చేసేందుకు ఓ భార్యను ప్రేరేపించాయి. ఫలితంగా కొంద్ర కుప్పయ్య (55) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఎచ్చెర్ల మండలం కుప్పిలి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ దారుణానికి సంబంధించి పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం కుప్పిలి గ్రామానికి చెందిన కుప్పయ్య ఆదివారం రాత్రి ఇంటి డాబాపై నిద్రిస్తున్న సమయంలో అతని భార్య హారమ్మ (51) అర్ధరాత్రి సమయంలో కత్తితో అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తర్వాత నిందితురాలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుప్పయ్య, హారమ్మలకు నలుగురు సంతానం. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా కుప్పయ్యకు భార్య ప్రవర్తనపై గతం నుంచి అనుమానం ఉండేది. పలుమార్లు ఆ విషయంలో భార్యను నిలదీసి గొడవలు పెట్టినా సొంత కుటుంబ సభ్యులు, ఊరిపెద్దలు తన భార్య హారమ్మనే సమర్థిస్తూ తనను మందలించడాన్ని తట్టుకోలేకపోయాడు.దాంతో కుటంబం మొత్తాన్ని అంతం చేయాలనుకున్నాడు. ఏడాది క్రితం జూన్ 27న అర్ధరాత్రి ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో కుప్పయ్య సరుగుడు తోటలు నరికే కత్తితో తొలుత పెద్దకుమారుడు తాతారావుపై దాడి చేసి నరికేశాడు. ఈ అలికిడికి మెలకువ వచ్చిన మిగతా కుటుంబ సభ్యులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా ఏ మాత్రం వెనక్కి తగ్గని కుప్పయ్య రెండో కొడుకు కామరాజుపై దాడి చేసి గాయపరిచాడు. దాంతో భయాందోళనతో మిగతావారు కేకలు పెట్టడం, చుట్టుప్రక్కకల వారు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో కుప్పయ్య పారిపోయాడు. రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది రోజుల్లోనే అతన్ని అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. కేసు విచారణలో ఉండగానే కొన్ని నెలల క్రితం బెయిల్‌పై విడుదలయ్యాడు. కానీ స్వగ్రామమైన కుప్పిలికి వెళ్లకుండా కుటుంబాన్ని పట్టించుకోకుండా శ్రీకాకుళం నగరంలోని కూలి పనులు చేసుకుంటూ గడపసాగాడు. ఈ తరుణంలో కుప్పిలిలో జరిగే అసిరితల్లి అమ్మవారి పండుగలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు కుప్పయ్య స్వగ్రామానికి వచ్చి ఇంటిలోనే ఉండడం ప్రారంభించాడు. అయితే పండుగలు పూర్తి అయినా కుప్పయ్య ఇంటి నుంచి కదలకపోవడాన్ని భార్య హారమ్మ ప్రశ్నించింది. తాను శ్రీకాకుళం తిరిగి వెళ్లనని ఇక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటానని కుప్పయ్య స్పష్టం చేశాడు. కానీ భర్త ఇంట్లో తనతో పాటు ఉండడం హారమ్మకు ఏమాత్రం ఇష్టం లేదు. గతంలో అనుమానాలతో తనను వేధించడం, అభ్యంతరం చెప్పిన కుమారుడిని హతమార్చాడన్న కారణంతో భర్త తమతో కలిసి ఉండడం హారమ్మకు ఇష్టం లేదు. దాంతో అర్థరాత్రి నిద్రిస్తున్న కుప్పయ్యపై దాడి చేసి హతమార్చింది. స్వయంగా వచ్చి లొంగిపోయిన హారమ్మ ఇచ్చిన సమాచారం ప్రకారం సీఐ రామచంద్రరావు, పోలీస్ సిబ్బంది కుప్పిలి గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. కేసు నమోదు చేసారు.

# కొండపై హాకర్ల రాజ్యం!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి తమ కష్టాలు చెప్పుకుని మొక్కులు తీర్చుకుందామని వచ్చే భక్తులకు హాకర్ల దోపిడీ ఎక్కువైంది. ఎంతో భక్తిభావంతో... పవిత్రమైన మనసుతో తిరుమలకు చేరుకున్న భక్తులను అక్కడా ఇక్కడా అని గాకుండా కొండపై కాలుమోపగానే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌ల నుండి స్వామివారి దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన తరువాత ఆలయం పరిసరాల్లో హాకర్లు పలురకాలుగా వెంటపడి ఇబ్బందులు పెడుతున్నారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ పరిసరాల్లో అనధికార హాకర్లు తమ ఇష్టారాజ్యంగా తయారై శీతల పానీయాలు, తినుబండరాలు,చివరకు స్వామి వారి పూజకు వినియోగించే వెండి వస్తువులు కూడా భక్తులకు బలవంతంగా అంటగడు తున్నారంటే వారి దోపిడీ ఏ పాటిదో అర్థమ వుతుంది. గత ఐదేళ్ళలో హాకర్లు ఎక్కువై వ్యాపారాల్లో గొడవలకు దిగి హత్యాయత్నాలకు పాల్పడిన ఘటనలు జరిగాయి. ఏకంగా సిఆర్ఒ, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో కూడా

### అనధికార వ్యాపారాలపై కొరడా ఝుళిపిస్తారా?

హాకర్లు ఘర్షణలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది ఏకంగా ఆలయ ఉత్తరమాఢవీధిలో ఇద్దరు హాకర్లు గొడవకు దిగిన ఉదంతం తెలిసిందే. ఇలా హాకర్లను కట్టడిచేయడంలో టిటిడి విజిలెన్స్‌గానీ, పోలీసులు గానీ సాహసం చేయడం లేదంటే రాజకీయ ఒత్తిళ్ళు భయంతోనేననేది వాస్తవం. హాకర్లను, అనధికార హాకర్లను కట్టడిచేయాలని రెండురోజుల క్రిందట తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుమల కమిటీ నాయకులు రాజుయాదవ్, వెంకీ రాయల్ కలసి ఏకంగా టిటిడి ఇఒకు ఫిర్యాదు చేశారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇలా వస్తున్నవారిలో సర్వదర్శనం భక్తులు 40వేలమందివరకు ఉంటున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు 25వేలమంది వరకు ఉంటారు. క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకుంటే సాంప్రదాయ దుస్తులు ధరించకపోతే పంచలు విక్రయాలు అధికార లైసెన్స్‌ఉన్న వ్యాపారులే చేయాలి.

## మృత్యుంజయస్వామికి అభిషేకాలు



**శ్రీకా ళ హాస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం మృత్యుంజయ స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్య కళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషే కాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసారు.

# ఈ షాప్‌లపై విజిలెన్స్ దాడులు!

**- నిషేధిత సిగరెట్లు స్వాధీనం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త :** నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆకస్మిక దాడులు నిర్వహించి నిషేధిత సిగరెట్లను స్వాధీన పర్చుకున్నారు. నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని మూడు షాపులపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, రెవెన్యూశాఖ, లీగల్ మెట్రోలజీ అధికారులు, కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక గొల్లగూడెంలోని రామకృష్ణ వీధిలో గల ఎంఎస్ నిషిక ఎంటర్‌ప్రైజెస్‌ను తనిఖీ చేసి ఏడు బ్రాండ్లకు చెందిన బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్లు సుమారు రూ.14,33,600ల విలువైన వాటిని స్వాధీన పర్చుకున్నారు. తాళ్లరేవుకు చెందిన నున్నా వెంకట బుచ్చిరాజు గుంటూరుకు చెందిన వెంకట్ అనే వ్యక్తి నుంచి సిగరెట్లను సేకరించి, తన అల్లుడు ఎస్వీఆర్ఎన్ఎస్ సోబిత్ ద్వారా నిషిక ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార ప్రాంగణంలో ఉంచి రిటైల్‌గా స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నాడని అధికారులు తెలిపారు.సదరు షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్లపై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించనందుకు



లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్ఎం యాక్ట్ -2009 క్రింద నమోదు చేశారు.

అలాగే యర్రమిల్లి వారి వీధిలో గల మెస్సర్స్ వరలక్ష్మి జనరల్ మర్చంట్స్‌ను తనిఖీ చేసి బ్రాండెడ్ కాని హార్బర్ గోల్డ్, గోల్డ్ ఫిల్టర్, గోల్డ్ విమల్ మొదలగు నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించారు.

25-6p6exHMNWJQE.qxd:25-6p6exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1



# పామిడి పెన్నానది పరీవాహక ప్రాంతంలో యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



.పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుక తవ్వకాలతో గుంతలమయమైన దృశ్యం.

## - పెన్నానది పరివాహక ప్రాంతంలో ట్రిప్పర్ల జాతర
## - అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయటంలో అధికారయంత్రాంగం విఫలం

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా యథేశ్చగా కొనసాగుతోంది. ఫలితంగా పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రిప్పర్లతో జాతరను తలపిస్తోందన్నది పలువురి వాధన. ఇసుక అక్రమరవాణాపై ప్రభుత్వం పటిష్టమైన విధానాన్ని అమలు చేయకపోవటం కారణంగా మామూళ్ళ మత్తులో తూలుతున్న సంబందిత అధికారుల అండదండలతో అక్రమ ఇసుకాసురులు ట్రాక్టర్లతో యథేశ్చగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు బలంగానే వినిపిస్తున్నాయి. మండల కేంద్రమైన పామిడి పెన్నాపరివాహక ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్న ఇసుకాసురులు పదులసంఖ్య ట్రాక్టర్లతో ఇసుకను యథేశ్చగా తరలిస్తున్నప్పటికీ సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహారిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బందికి నెలవారిగా మామూళ్ళను ముట్టజెప్పి పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను యథేశ్చగా కొన సాగించిన ఇసుకాసురులు ప్రస్తుత నేపద్యంలో ఏకంగా ట్రిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రకృతి ప్రసాదించిన ఇసుక కనుమరుగైతే భూగర్బజలాలు అడుగంటిపోయి రాబోవు కాలంలో త్రాగునీటి పథకాలకు ముప్పు వాటిల్లి చుక్కనీటి కోసం అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితులు నెలకొనడం ఖాయమని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇసుక కోసం పెన్నానదిలోనికి ప్రవేశం లేదని గతంలో ప్రకటించిన అధికారులు పర్యవేక్షణను మరిచారాన్నది జగమెరిగిన సత్యం. పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రికి రాత్రి ట్రాక్టర్లతో భారీగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా నియత్రించాల్సిన అధికార యంత్రాంగం మీనవేశాలను లెక్కిస్తుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు చేపట్టి భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నెలకొనకుండా అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని మండల ప్రజలు కోరుతున్నారు. పామిడి పెద్దవడుగూరు పోలీసుల దాడులు.. 16 ట్రిప్పర్ల స్వాదీన పామిడి పెన్నానది పరివాహక ప్రాంతం నుండి గత వారం రోజులుగా రోజుకు వంద ట్రిప్పర్ల ఇసుకను యథేశ్చగా కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్నారని ఇసుక అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలంటూ స్థానిక ప్రజలు వత్తిడి తీసుకురావటంతో పామిడి పెద్దవడుగూరు పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించి ఇసుకను తరలిస్తున్న 16 ట్రిప్పర్లను స్వాదీనం చేసుకుని 9 ట్రిప్పర్లను పామిడి, 7 ట్రిప్పర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

# జులై14న దుర్గమ్మకు బోనాలు

## - ఇఒను కలిసిన మహాంకాళి బోనాల ఉత్సవాల దేవాలయాల కమిటీ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాత'వార్త' :** జూలై 14న అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ను సమర్పిస్తామని శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య, కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావును వారు కలిసి ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని కోరారు. జూలై 14 ఆదివారం ఉదయం బ్రాహ్మణవీధిలో 1000 మందిపైగా బృందంతో అత్యంత వైభవంగా, కన్నులపండువగా బోనాల జాతర ఊరేగింపుగా శ్రీ కనకదుర్గమ్మవారి దేవస్థానం చేరుకుంటామని అక్కడ దుర్గమ్మకు సామూహిక బోనాలు సమర్పిస్తామన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆనవాయితీగా తాము ఈబోనాలను అందిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు పడి పాడిపంటలతో సస్యశ్యామలంగా వర్ధిల్లాలనే ఆకాంక్షతో దుర్గమ్మ పట్టువస్త్రాలు బోనాలు సమర్పిస్తున్నామన్నారు.



హారిజవహార్‌లాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



ఎలక్షన్ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా కు దుర్గమ్మజ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ముఖేష్‌కుమార్ మీనా దంపతులు, రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి ఎం హరి జవహర్‌లాల్ లు దుర్గమ్మను దర్శించుకోటానికి ఆలయానికి రాగావారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా సోమవారం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద సుందరాకాండ పారాయణ వైభవంగా జరిగింది. హనుమాన్‌జంక్షన్‌కు చెందిన ఎం సులోచన నేతృత్వంలో భజన బృందాలు శ్రావ్యయుక్తంగా ముక్తకంఠంతో శ్రావ్యంగా సుందరాకాండ పారాయన చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉచితవిద్యుత్ పథకాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు : మంత్రి గొట్టిపాటి



విద్యుత్ సరఫరా తీరుపై సమీక్షిస్తున్న విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, జూన్ 24, ప్రభాతవార్త :** వ్యవసాయానికి ఇస్తున్న 9గంటల ఉచిత విద్యుత్ పథకాన్ని మెరుగుపరచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శనివారం పదవీబాధ్యతలు తీసుకున్న ఆయన సోమవారం ఉదయం సచివాలయంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పై ఉన్నతస్థాయిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ఇస్తున్న 9గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరుకాలం కష్టించి పండించిన పంటలు ఎండిపోకుండా కాపాడాల్సిన బాద్యత అందరిపై ఉందన్న ఆయన వ్యవసాయవిద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తితే వెంటనే పరష్కరించాలని ఆదేశించారు. రైతులకు మెరుగైన విద్యుత్‌ను అందిస్తే వారి కష్టానికి తగిన ఫలితం దక్కుతుందని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా గృహాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. లోవోల్టేజి సమస్యను పరిష్కరించటంతోపాటు, దెబ్బతిన్న విద్యుత్ స్తంబాలను తక్షణమే మార్చాలని, విద్యుత్ తీగలు కిందకు వేలాడకుండా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఆదేశించారు. వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు లైన్‌మెన్ నుండి ఛైర్మన్ వరకు అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. చాలా వరకు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని కొన్ని చోట్ల విద్యుత్ లైన్‌ల నిర్మాణం ఇబ్బందికరంగా మారటంతో అటువంటి గ్రామాలకు సోలార్ ప్యానల్ ్స ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. తుఫాన్‌ల వల్ల ఇబ్బంది కలుగకుండా విశాఖపట్నంలో భూగర్భ కేబుళ్ళ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకాల గురించి మంత్రికి వివరించారు. ఈకార్యక్రమంలో జెన్‌కో యండి. కెవిఎన్.చక్రధరబాబు, ఏపిఈపిడిసిఎల్ సియండి ఐ.పృధ్వీ, సంతోషరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించిన తెలంగాణ మంత్రులు భట్టి, జూపల్లి



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్24,ప్రభాతవార్త:** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు తెలంగాణా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులు,మరియు మంత్రి జూపల్లి కృష్ణరావు శాసన సభ్యులు వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డిలు శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఈఓ డి.పెద్దిరాజు,ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.అనంతరం విలేఖర్లతో ఉపముఖ్యమంత్రి మాట్లడుతూ రెండు తెలుగు రాష్ట్రల ప్రజలు సుఖశాంతులుతో ఉండాలని సమృద్ధిగా పాడిపంటలు పండాలని ఆ దేవుని ప్రార్ధించడం జరిగిందన్నారు.తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వ్యాక్యనించారు.ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విధ్యుత్ ఉత్పత్తి ్తకి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు.నాటి కాంగ్రేస్ పెద్దల ముందుచూపుతో నిరి ్మంచిన బహుళార్ధక సాదక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యదిక స్థాయిలో విధ్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటునా ్నమన్నారు.తెలంగాణా రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని పేర్కన్నారు.తెలుగు రా ష్ట్రల అభివృద్ధికి అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజలకు పూర్తి భరోసాను ఇచ్చే దిశలో రాష్ట్ర ప్రభుత్వం

## - సమాచార శాఖ మంత్రి కొలను పార్థసారధి

### - ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షను పెంపు ద్వారా ప్రభుత్వంపై రూ.810కోట్లు భారం



**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కులకు అనుగుణంగా అడుగులు ముందుకు వేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుంటుందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలను పార్ధసారధి స్పష్టం చేసారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పేరుతో భయంకరమైన చట్టాన్ని తీసుకునివచ్చిందన్నారు.ఈ యాక్ట్ పేరు చెబితే భూయాజమానులు తమపై పిడుగుపాటు పడ్డట్లు ఫీలయ్యారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి తీవ్ర వైరుధ్యాలున్నట్లు తెలిపారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మంత్రివర్గం సమావేశంలో వివరించారు.ల్యాండ్ టైటింగ్ యాక్టులను కేబినేట్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.జూలై1నుంచి నెలకు రూ.4వేలుకు పెన్షన్‌ను పెంచి ఇవ్వడం వలన ఏడాదికి రూ.33,709కోట్లు ఇస్తామన్నారు.నెలకు 810కోట్లు భారాన్ని ప్రభుత్వ భరి స్తోందన్నారు. పెన్షన్లను గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు అందజేస్తుందన్నారు.జూలై1న బకాయిలతో కలిపి పెన్షన్ దారులకు రూ.7వేలు ఇస్తామన్నారు.ఆగస్టు నుంచి రూ.4వేల పెన్షన్ అందుతుందన్నారు.అన్న క్యాంటీన్‌లను గత ప్రభుత్వ 203ని మూసి వేసిందని, వీటి ద్వారా రూ.5కే పౌష్టికాహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు.దమ్మాలపాటి శ్రీనివాస్‌ను హైకోర్టులో అడ్వోకేట్ జనరల్‌గా తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందన్నారు. ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఏ పథకాలను అయితే అమలు చేస్తామన్నారు.ప్రజల ప్రతి సమస్యపై నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయ వచ్చునన్నారు. వెంటనే వాటిని పరిష్క రిస్తామని స్పష్టం చేసారు.

గత ప్రభుత్వం సంక్షేమం ముసుగులో ప్రజలను మోసగించిం దన్నారు.అన్ని వర్గాలను తెలివిగా పక్కద్రోవ పట్టించాలని సూచించారన్నారు. మద్యం విషయంలో పలు దుర్మార్గాలకు గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృ త్వంలో ప్రజా ప్రభుత్వం మంచి అభివృద్ధిని సాధిస్తోందన్నారు.

# జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో కొత్తగా 11 డయేరియా కేసులు

## చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేట గ్రామాల్లో కొనసాగుతున్న వైద్యశిబిరాలు



ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న జిల్లా వైద్యాదికారిణి డాక్టర్ సుహాసిని

**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నీటి కాలుష్యం, పారిశుద్ధ్య నిర్వహణ లోపాలతో విస్తరించిన డయేరియా కేసులు ప్రభుత్వాసుపత్రికి చేరుతూనే ఉన్నాయి. సోమవారం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగా 11 మంది డయేరియా లక్షణాలతో చేరారని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని తెలిపారు. తాను జగ్గయ్యపేటలోనే ఉండి ఎప్పటికప్పుడు బాధితుల చికిత్స, కేసుల నమోదు అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేట గ్రామాల్లో వైద్యశిబిరాలను కొనసాగిస్తున్నామని, పరిస్థితి అదుపులో ఉందని ఆమె స్పష్టంచేశారు. ఇప్పటికే జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిలో 18 మందికి స్వస్థత చేకూరిందని, వారిని సోమవారం డిశ్చార్జి చేశామని వివరించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ డయేరియా నివారణ చర్యలు చేపట్టామన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ బిసికె నాయక్, డిసిఎంఒ డాక్టర్ నవీన్, ఏపి డిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర, డాక్టర్ బాలాజీ, డాక్టర్ వాసంతి, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ హరీష్, ఆర్ఆర్‌టి బృందం, జిల్లా ఏపిడిమిక్ విభాగ సిబ్బంది ప్రత్యేక విధుల్లో ఉన్నారని తెలిపారు. డయేరియాతో పలు గ్రామా ల ప్రజలు వాంతులు, విరోచ నాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండగా సోమవారం సిపిఎం, సిపిఐ నాయకులు బాధితులను పరా మర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. షేర్ మహ్మద్ పేట గ్రామంలోని మండలపరిషత్ పాఠశాలను, గ్రామ వీధుల్లోని డ్రైనేజీ, మంచినీటి సరఫరాలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది. అలాగే జిల్లా సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్ డయేరియా బాధితులను పరామర్శించారు. డయేరియా మృతుల కుటుం బాలకు రూ.10 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం అందించాలన్నారు.



# సెయింట్ మాథ్యూస్ ఓల్డ్ స్టూడెంట్స్ అధ్యక్షునిగా జగదీష్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త** ఎన్ సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా నల్లూరి వెంకట జగదీశ్ ఎన్నికయ్యారు. విజయవాడలో సోమవారం పాఠశాల ప్రాంగణంలో అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా కురేటి జయనారాయణ, జూనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా అర్జా జైదీప్, సెక్రటరీగా గుర్జిత్ సింగ్ సహని, సీనియర్ సెక్రటరీగా ఏషా, జూనియర్ సెక్రటరీగా సువ్రూత్ దుర్భ, కోశాధికారిగా కోవతా వెంటక సుబ్బారావు ఎన్నికయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ రాయప్పరెడ్డి కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు, ఈ నూతన కార్యవర్గం 2027 సంవత్సరం మార్చి 31వ వరకూ అమల్లో ఉంటుంది. సభ్యుల నమోదు కార్యక్రమాన్ని 31 మార్చి 2025 వరకూ నిర్వహించనున్నారు. దేశ విదేశాలోల్లోని ఓల్డ్ స్టూడెంట్స్‌ను సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించారు. కాగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో పూర్వపు విద్యార్థులతో స్పోర్ట్, కల్చరల్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# సింగరేణి ఉత్తర తెలంగాణ గుండెకాయ

## బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలి.. లేదంటే ఉద్యమిస్తాం
## వైఖరి మార్చుకునేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒప్పించాలి
## టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయ అయిన సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సోమవారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో టీజేఎస్ నేతలు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, బైరి రమేశ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల మాఫియాను నియంత్రించడానికి 1973లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పార్లమెంటు చట్టం ద్వారా జాతీయం చేశారన్నారు. సింగరేణి గనులతో వేలాది మంది జీవితాలు బాగుపడ్డాయనీ, కోల్‌బెల్ట్ ఏరియాలో వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. సింగరేణి బొగ్గు గనుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని ఆర్జించడమే కాకుండా రూ.7000 కోట్లను సెస్సులు, రాయితీల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్నదని చెప్పారు. సింగరేణి చరిత్రను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ప్రతి పాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల తవ్వకాన్ని సింగరేణి సంస్త సమర్ధవంతంగా నిర్వహిస్తోందనీ, అందువల్ల ఆ సంస్థనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. గనుల్ని కచ్చితంగా సుప్రీం కోర్టు చెప్పలేదనీ, సింగరేణిని ఈ చట్టం నుంచి మినహాయించాలని సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేస్తే తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ బిడ్డ అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను విరమించుకునేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సింగరేణి పరిరక్షణ కోసం ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్‌గా శ్రీదేవసేన బదలీ

## పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఇవి నరసింహారెడ్డి నియామకం

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారుల బదలీలు జరిగాయి. భారీగా జరిగిన బద లీల్లో పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీదేవసేనను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న 2008 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌గా బదలీ చేశారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఈవీ నరసింహారెడ్డిని పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు. 2017 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఈవీ నరసింహారెడ్డి పాఠశాల విద్య డైరెక్టర్ బాధ్యతలతో పాటు సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్‌గా, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ బాధ్యతలను కొనసాగిస్తారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న మల్లయ్య భట్టును తన పేరెంట్ శాఖ అయిన బీసీ సంక్షేమ శాఖకు బదలీ చేశారు. పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీపై వచ్చిన ఈవీ నరసింహారెడ్డి ఒకప్పుడు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. 1989లో జడ్పీహెచ్ఎస్ మునిగడప, జగదేవ్‌పూర్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అనంతరం 1997లో గ్రూప్-1 అధికారిగా ఎంపికయ్యారు. వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన 2017లో కన్ఫర్డ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా ఉన్న ఆయనను పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు.

# టూరిజం శాఖ భూములను రియల్‌ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలి

## సిఎం రేవంత్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ లేఖ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని టూరిజం శాఖకి చెందిన భూములను రియల్ ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత అనేకసంవత్సరాల క్రితం హైదరాబాద్ పట్టణంలోని బాబుఘాట్, లంగార్ హౌజ్ వద్ద ఉన్న సర్వే నంబర్ 5/2, 15/2, 13/2లో గల ఒక ఎకరం 8 గుంటల భూమిని టూరిజం అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం టూరిజం శాఖకు కేటాయించారని చాడ తన లేఖలో గుర్తు చేశారు. ఆ భూమిని దేవుని గుడి పేరు చెప్పి కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని.. అట్టి వారిపై టూరిజం అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొ న్నారు.

# శక్తిమంతమైన పార్టీగా బిజెడి

## రాజ్యసభ సభ్యులతో ఒడిశా మాజీ సిఎం



**భువనేశ్వర్,జూన్ 24:** రాజ్యసభలో పటిష్టమైన శక్తివంతమైన పార్టీగా కొనసాగాలని మనం ఎవ్వరికీ మద్దతు ఇవ్వవద్దని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ తన ఎంపిలకు ఉద్బోధించారు. పార్టీనుంచి కొనసాగుతున్న తొమ్మిది మంది రాజ్యసభ ఎంపిలతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మనం శక్తివంతమైన బిజెడి ఎంపిలుగా కొనసాగాలని ఆయన సూచించారు. సమావేశాలు ఈనెల 27వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశంలో పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే అంశాలను ఎక్కువ ప్రస్తావించాలని సూచించారు. సమావేశం తర్వాత ఎంపి సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ బిజెడి ఎంపిలు ఈసారి కేవలం అంశాలపై మాట్లాడటమే కాకుండా అవసరమైతే బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ఒడిశా ప్రయోజనాలు నిర్లక్ష్యంచేస్తే పోరాటంచేస్తామని చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌తోపాటు మొబైల్ కనెక్టివిటీ సామర్థ్యం పెంచడం, బ్యాంకు శాఖలు ఎక్కువగా లేకపోవడం వంటి వాటిని లేవనెత్తాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే బొగ్గుపై ఇచ్చే రాయల్టీని సమీక్షించాలని, గత పదేళ్లుగా ఒకే రాయల్టీ కొనసాగుతోందని, దీనివల్ల రాష్ట్రానికి భారీ నష్టం కలుగుతోందని చట్టపరంగా వచ్చే వాటాను సాధించుకోలేకపోతున్నామని చెప్పారు.

పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటంచేసే శక్తివంతమైన పార్టీగా బిజెడి సభ్యులు కొనసాగాలని నవీన్ పట్నాయక్ సూచించారని సస్మిత్ పాత్రా చెప్పారు. బిజెడి గతంలో కొనసాగించిన వైఖరినే ఇపుడు కూడా కొనసాగిస్తుందని, బిజెపిఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఇకపై ఎలాంటి మద్దతు ఉండదని కేవలం ప్రతిపక్షంగా మాత్రమే కొనసాగుతామని చెప్పారు. ఒడిశా ప్రయోజనాలకోసం ఏస్థాయికయినా వెళతామన్నారు. బిజెపికి మద్దతిచ్చే ప్రశ్నేలేదని బిజెడి అధ్యక్షుడు పటిష్టమైన శక్తివంతమైన ప్రతిపక్షంగా కొనసాగాలనే సూచించారన్నారు. ఒడిశా డిమాండ్లను నిర్లక్ష్యంచేస్తే ఖచ్చితంగా పోరాడతామని చెప్పారు. రాజ్యసభలో బిజెడికి తొమ్మిది మంది ఎంపిలున్నారు. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. 1997లో పార్టీ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి పార్టీ భారీ నష్టం చవిచూసింది.

రాష్ట్రంలో కూడా బిజెడి అధికారం కోల్పోయింది. 24ఏళ్ల బిజెడి పాలనను ఈసారి బిజెపి చేజిక్కించుకుంది. గడచిన కొన్నేళ్లుగా బిజెడి పార్లమెంటులో కొన్ని అంశాలపై బిజెపికి మద్దతివ్వలేదు. అయితే 2019, 2024లో అశ్వినివైష్ణవ్ రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు మాత్రం సహకరించింది. మెజార్టీ మార్కుకు అదనంగా నాలుగు సీట్లు గెలుచుకున్నదని అసెంబ్లీలోప్రభుత్వం ఏర్పాటుచేసిన బిజెపి కేంద్రంలోకూడా సొంతంగా మెజార్టీలేదని అందువల్ల మనం మరింత సమైక్యంగా కష్టపడి పనిచేయాలని పార్టీని మరింతశక్తివంతంచేయాలని కోరారు.



సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంవద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘువల్, మరికొందరు మంత్రులు

# క్షీణిస్తోన్న అతిశీ ఆరోగ్యం!



**న్యూఢిల్లీ, జూన్ 24:** హరియాణా ఢిల్లీకి నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్న ఆప్ నేత అతిశీ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని వైద్యులు పేర్కొన్నారు. ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో హరియాణా ప్రభుత్వం దేశ రాజధానికి నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడి తెస్తూ ఢిల్లీ మంత్రి అతిశీ చేపట్టిన దీక్ష నాలుగోరోజుకు చేరుకుంది. సోమవారం ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు దీక్ష వల్ల ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని కోరారు. అతిశీ మీడియాతో మాట్లాడుతూ 'నా రక్తపోటు, చక్కెరస్థాయిలు పడిపోతున్నాయి. బరువు తగ్గాను. దీని వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అయినా నేను ఢిల్లీ ప్రజల తరఫున పోరాడతాను. హరియాణా నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తాను' అని పేర్కొన్నారు. ఎంత వేడుకున్నా హరియాణా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని కూడా విడుదల చేయట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల దేశ రాజధానిలో 28 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అతిశీ దీక్షను మద్దతుగా క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ పేర్కొంది. హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు.

## 10 రోజులు నీళ్లతో ప్రాణాలు కాపాడుకొని..!

### శాంతాక్రజ్ పర్వతాల్లో నడవడానికి వెళ్లి దారితప్పాడు

**న్యూయార్క్, జూన్ 24:** సరదాగా మూడు గంటలపాటు హైకింగ్‌కు (కొండల్లో నడవటం) వెళదామనుకొని బయల్దేరాడు ఆ వ్యక్తి. కానీ, అతడి టైమ్ బాగోలేదు.. మార్గం తప్పాడు. తిరిగి అతడు ఆ పర్వతాల నుంచి బయటకు రావడానికి 10 రోజులు పట్టింది. రోజుకు కొంత నీరు, అక్కడక్కడా దొరికే వైల్డ్ బెర్రీలతో మాత్రమే ప్రాణాలు నిలుపుకొన్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన లూకాస్ మెక్లిష్ అనే వ్యక్తి ఈ నెల 11న సరదాగా ది శాంటక్రజ్ పర్వతాలపైకి ఓ మూడుగంటలపాటు హైకింగ్‌కు వెళదామనుకొన్నాడు. అతడు కొద్దిసేపు నడిచాక దారి తప్పాడు. ముఖ్యంగా ఆ మార్గంలో ఉండాల్సిన గుర్తులు కార్చిచ్చు కారణంగా ధ్వంసమయ్యాయి. దీంతో అతడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. అతడి కుటుంబసభ్యులు ఈ నెల 16 వరకు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన మెక్లిష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని రోజులపాటు గాలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో గత వారం పలు డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. అతడు పురాతన బిగ్ బేసిన్ రెడ్‌ఉడ్ స్టేట్ పార్క్‌లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. అత్యంత నీరసంగా ఉన్న పరిస్థితుల్లో అతడిని రక్షించారు. అమెరికాలోని ఇలాంటి చిక్కడి అడవుల్లో తప్పిపోతే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం.

## ఫుట్ పాత్ ఆక్రమణలను అధికారులు ఎందుకు పట్టించుకోరు?



**ముంబయి అధికార యంత్రాంగంపై హైకోర్టు చురకలు**

**ముంబయి, జూన్ 24:** ప్రధానమంత్రి ఇతర ప్రముఖులు వచ్చే సమయంలో ఆ ఒక్కరోజు పర్యటనకోసం ఫుట్‌పాత్‌లు, మార్కెట్‌వీధులు అన్నీ ఖాళీచేయించే అధికారులు ప్రతినిత్యం అలా ఎందుకు చేయరని బాంబే హైకోర్టు చురకలువేసింది. స్పష్టంగా నిర్జనంగా ఉన్న ఫుట్‌పాత్‌పై సురక్షితంగా నడిచేవిధంగా చేయడం ప్రజలకున్న ప్రాథమిక హక్కు అని రాష్ట్ర అధికారులు విధిగా ఈ ఏర్పాట్లుచేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్‌జస్టిస్‌లు ఎంఎస్ సోనక్, కమల్‌ఖాతాలు పేర్కొన్నారు. అలాగే అనధికారిక హాకర్లు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారని, నగరంలో ఈ విధానంపై అధికారులు ఎందుకు స్పందించరని న్యాయమూర్తులుప్రశ్నించారు. గత ఏడాది హైకోర్టు సుమోమోటోగా దాఖలయిన పిటిషన్‌ను స్వీకరించింది. అక్రమంగా, అనధికారికంగా ఫుట్‌పాత్‌లను హాకర్లు, వెండార్లు నగరంలో ఆక్రమిస్తుండటంపై పిటిషన్ దాఖలయినసంగతి తెలిసిందే. సోమవారం బెంచ్ పిటిషన్ విచారణలోన్యాయమూర్తులు స్పందిస్తూ ఈ సమస్య తీవ్రమైనదని తెలుసునని, రాష్ట్ర ఇతర ఉన్నతాధికారులు స్థానిక మునిసిపల్ అధికారులు అలా వదిలివేస్తే సమస్య మరింత తీవ్రం అవుతుందని, అందువల్లనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి లేదా మరికొందరు వివిఐపిలు వస్తున్న సమయంలో వీధులు,ఫుట్‌పాత్‌లను వెంటనే ఖాళీచేయిస్తారని, వారున్నంతంసేపు రోడ్లపై ఈగలు కూడా తిరగనీయనంతగా బందోబస్తు ఉంటుందని, అప్పుడు చేయగలిగిన అధికారులు ప్రతినిత్యం ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజలు పన్నులు చెల్లించేవారని వారికి నడిచేందుకు సరైన ఫుట్‌పాత్, నడిచేందుకు రక్షణపూర్వక వాతావరణం ఉండాలని సూచించారు. బృహన్‌ముంబయి మున్సిపసల్‌కార్పొరేషన్ తరపున సీనియర్ కౌన్సెల్‌ఎస్‌యు కాందార్ వాదనలు వినిపించారు.

ఒక నిర్దిష్ట ప్రణాళికప్రకారం చర్యలు తీసుకుంటున్నారరని, వెండార్లు, హాకర్లను ఖాళీచేయించినా మళ్లీ అక్కడికే వస్తున్నారన్నారు. అందుకోసమే ఇపుడు బిఎంసి అండర్‌గ్రౌండ్ మార్కెట్లు ఏర్పాటుకు యోచిస్తోందన్నారు. బెంచ్ ఈవివరణపై స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఈసమస్యను అండర్‌గ్రౌండ్‌లో సమాధి చేస్తున్నదన్నారు. అలాగే వెండార్లు, హాకర్లపై విధిస్తున్న జరిమానా సహేతుకంగా లేదని, రోజువారి వారి విక్రయాలు ఎక్కువే ఉంటాయని, అందుకు తగినట్లుగా జరిమానా వేయాలని సూచించారు.

చిన్న మొత్తాలు వారికిలెక్కలేదని, జరిమానా చెల్లించి మళ్లీ వ్యాపారాలు చేస్తారన్నారు. ఇలాంటి హాకర్లు, వెండార్ల డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఒకసారి ఖాళీచేసిన తర్వాత మళ్లీ ఆప్రాంతానికి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. తదుపరి విచారణను జులై నెల 22వ తేదీ కొనసాగిస్తామని బెంచ్ వాయిదా వేసింది.

# హజ్‌యాత్రలో 1,301 మంది మృతి..

### అధికారికంగా ప్రకటించిన సౌదీ



**కైరో, జూన్ 24:** ముస్లింల పవిత్ర హజ్‌యాత్ర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మృతి చెందారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు వేల సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యాత్రకు వచ్చిన వారిలో 1,301 మంది చనిపోయారని సౌదీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వారిలో 83 శాతం మంది అనధికారికంగా హజ్ చేయడానికి వచ్చారని తెలిపింది. కాగా, అస్వస్థతకు గురైన 95 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు ఉన్నారు. ఈ యేడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టునుంచి మరో 10 లక్షలకు పైగా ముస్లింలు తరలివచ్చారని ప్రభుత్వం తెలిపింది. అయితే అధిక ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారని పేర్కొంది. ఉక్కపోతతో ఊపిరాడక వారంతా చనిపోయారని వెల్లడించింది. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 125 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు చెప్పారు. హజ్ యాత్రలో 98 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు విదేశీ మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ యేడాది 1,75,000 మంది భారతీయులు హజ్ యాత్రకు వెళ్లినట్లు తెలిపింది. అనారోగ్యం, వృద్ధాప్యం వంటి సహజ కారణాల వల్లే వీరంతా మరణించారని వెల్లడించింది. అయితే గతంలో కన్నా ఈ యేడాది మృతుల సంఖ్య తగ్గిందని, గత యేడా 187 మంది మరణించినట్లు పేర్కొంది.

## పన్నారైతుకు దొరికిన రూ.25 లక్షల వజ్రం!

**భోపాల్, జూన్ 24 :** వజ్రాలకు ప్రఖ్యాతి గాంచిన మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఓ రైతుకు తాను లీజు తీసుకున్న గనిలో విలువైన వజ్రం దొరికింది. రాత్రికి రాత్రి రూ.25 లక్షలు కలిసిరావడంతో ఆ రైతు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పట్టి బజారియా గ్రామానికి చెందిన దేశ్‌రాజ్ అనే రైతుకు లీజుకు తీసుకున్న గనిలో 6.65 క్యారెట్ల ఈ డైమండ్ దొరికింది. వెంటనే ఆ వజ్రాన్ని పన్నా డైమండ్ ఆఫీసులో దేశ్‌రాజ్ డిపాజిట్ చేశాడు. త్వరలో జరగనున్న వజ్రాల వేలంలో దీనిని ఉంచుతామని పన్నా డైమండ్ ఆఫీసుల అధికారులు తెలిపారు. వేలంలో ఈ వజ్రం సుమారు రూ.25 లక్షల వరకు పలుకుతుందని అంచనా వేశారు.

# బెండ రూ.650, కాకర రూ.1000

## బ్రిటన్‌లో కూరగాయల ధరలు




**లండన్, జూన్ 24:** కాకరకాయలు కేజీ రూ.1000, బెండకాయలు కేజీ రూ.650, ఆరు ఆల్ఫోన్సో మామిడికాయలు రూ.2,400.. ఈ ధరలు వింటుంటే గుండె హడలిపోతుందా? రేట్లు ఇలా మండిపోతుంటే తినేది ఎలా అని భయమేస్తుంది కదా? ప్రస్తుతం భారత్‌లోనూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా ఈ పరిస్థితి ఉన్నది మాత్రం బ్రిటన్‌లోని భారతీయ స్టోర్స్‌లో. ఢిల్లీకి చెందిన చావి అగర్వాల్ ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నారు. ఇండియన్ స్టోర్స్‌లో ఉన్న ధరలు చూసి, ఆమె ఆశ్చర్యపోయారు. ఒక స్టోర్‌లో సరుకుల రేట్లు చూపిస్తూ ఇన్‌స్టాగ్రాంలో ఒక వీడియో పోస్టు చేశారు. లేస్ మాజిక్ మసాలా ప్యాక్ భారత్‌లో రూ.20 ఉంటుందని, కానీ లండన్‌లో మాత్రం దాని ఖరీదు రూ.95గా ఉందని చెప్పారు. పన్నీర్ రూ.700 ఉందన్న ఆమె కూరగాయల ధరలను వెల్లడించారు.

ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ ధరలకు నెటిజన్ల మైండ్ బ్లాంక్ అయింది. అక్కడి కరెన్సీని మన రూపాయల్లో పోల్చి చూస్తే ధరలు ఎక్కువగానే ఉంటాయని, అయితే రేట్లు మాత్రం కాస్త ఎక్కువేననే అభిప్రాయం వ్యక్తమైంది. బ్రిటన్ ప్రజలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమే కానీ, ఈ వీడియో కాస్త అతిగా ఉందని ఓ నెటిజన్ స్పందించారు. అక్కడ వ్యాపారం ప్రారంభిస్తే బెటరేమో అని మరికొందరు ఫన్నీగా బదులిచ్చారు.

వచ్చే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జీవన వ్యయ సంక్షోభం అక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతోంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామన్న హామీతో గద్దెనెక్కిన రిషి సునాక్‌కు మాంద్యం పరిస్థితులు ఎన్నికల వేళ తలనొప్పిగా మారాయి.


# బిజెపిరాజ్యసభా పక్షనేతగా జెపి నడ్డా




**న్యూఢిల్లీ,జూన్ 24:** రాజ్యసభలో అధికారపక్ష నాయకుడిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా నియమితులయ్యారు. అలాగే వైద్యఆరోగ్య శాఖతోపాటు జెపినడ్డా కేంద్ర కేబినెట్‌లోని రసాయనాలు ఎరువుల శాఖను కూడా చేపట్టారు. పియూష్‌గోయల్ స్థానాన్ని ఇపుడు జెపినడ్డాతో కేంద్రం భర్తీచేసింది. ప్రధాని మోడీ రెండో హయాంలో గోయల్ రాజ్యసభ పక్ష నేతగా కొనసాగిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన వెంటనే జెపినడ్డా బిజెపి జాతీయ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటారని జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుత హోంమంత్రి అమిత్‌షానుంచి 2020లో ఆయన జాతీయ అధ్యక్షపదవిని చేపట్టారు. అయితేప్రస్తుతానికి నడ్డా బిజెపి అధ్యక్షపదవిలో కొనసాగుతారని చెపుతున్నారు. సంస్థాగత ఎన్నికలు 50శాతానికిపైగా అన్ని రాష్ట్రాల్లోను పూర్తయిన తర్వాత మాత్రమే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఈ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మరో ఆరునెలల్లో పూర్తవుతుందని అంచనా. కొత్త అధ్యక్షుడి ఎన్నిక వచ్చే డిసెంబరు జనవరి నెలల్లో ఉండవచ్చని అంచనా. నడ్డా న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు కూడా. ఆయన రాజ్యసభకు 2012లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు 2014లో ఎన్నికయ్యారు. అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనే ఆయన బిజెపి పార్లమెంటరీబోర్డు సభ్యునిగా ఎంపికయ్యారు. అంతకుముందు నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో ఎమ్మెల్యేగాకూడా కొనసాగారు. బిలాస్‌పూర్ స్థానంనుంచి మూడుసార్లు అంటే 1993, 1998,2007 ఎన్నికల్లో గెలిచారు. 1998 నుంచి 2003 మధ్యకాలంలో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగాకూడా పనిచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన గుజరాత్‌నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎన్నికయ్యారు.

# ప్రశ్నపత్రం ప్రెస్ నుంచే లీక్

## యుపిలో మరో ఘటనలో విస్తుగొలిపే వాస్తవాలు



**న్యూఢిల్లీ, జూన్ 24:** కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిరాశే మిగులుతోంది. వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై, పరీక్షలు రద్దవుతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఓ వైపు నీట్ యుజి 2024 ప్రవేశపరీక్షపై గందరగోళం నెలకొన్న వేళ ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్న పత్రం లీకేజీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లు లీక్ చేసినట్లు విచారణలో తేలింది. పేపర్ లీకవ్వలేదని తొలుత అధికారులు చెప్పినప్పటికీ టాస్క్‌ఫోర్స్ ముమ్మర దర్యాప్తులో నాలుగు నెలల తర్వాత అసలు నిజాలు బయటపడ్డాయి. మొత్తం రెండు చోట్ల పేపర్ లీకైనట్లు విచారణలో తేలింది. ప్రయాగ్‌రాజ్‌లోని బిషప్ జాన్సన్ గర్ల్స్ హైస్కూల్ కేంద్రంలో పరీక్ష ప్రారంభానికి 4 గంటల ముందే ప్రశ్నపత్రం బయటికొచ్చినట్లు అధికారులు తేల్చారు. అర్పిత్ వినీత్, యశ్వంత్ అనే ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసి కొందరు అభ్యర్థులకు చేరవేసినట్లు విచారణలో రుజువైంది. దీంతో అర్పిత్‌తోపాటు మరో అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టిన అధికారులు విస్తుపోయే నిజాలను వెల్లడించారు.

ప్రశ్నపత్రం ప్రింటింగ్ కేంద్రంలోనే లీకేజీ జరిగినట్లు గుర్తించారు. దీనికి నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు రాజీవ్ నారాయణ్ మిశ్రా, సునీల్ రఘువంశీ, విశాల్ దుబే, సుభాష్ ప్రకాశ్‌లను కారకులుగా తేల్చారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 950కి.మీలదూరంలోని ఓ ప్రింటింగ్ కేంద్రంలో ప్రశ్నపత్రాలను ముద్రిస్తున్నట్లు ప్రధాని నిందితుడు రాజీవ్ నారాయణ్‌కు సమాచారం అందింది. ఎలాగైనా లీక్ చేయాలనుకున్నాడు. దీని కోసం తన స్నేహితుడు విశాల్ దుబే సాయం తీసుకున్నాడు. అదే ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న సునీల్ రఘువంశీ, విశాల్ స్నేహితులు కావడం రాజీవ్‌కు కలిసొచ్చింది. ఇద్దరూ కలిసి సునీల్‌ను ప్రలోభపెట్టారు. గతంలో విశాల్ దుబే, సునీల్ ఒకే కాలేజీలో చదువుకోవడం వల్ల అతడిని ఒప్పించడం చాలా సులువైంది. వృత్తిరీత్యా ఓ కన్సల్టేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న విశాల్, సుభాష్ ప్రకాశ్‌తో కలిసి వివిధ ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులను చేరుస్తుండేవారు. ఈ నలుగురు పేపర్ లీక్ చేసేందుకు పన్నాగం పన్నారు.

ఆర్‌వో, ఏఆర్‌వో ప్రశ్నాపత్రం ప్రింటింగ్‌కు రాగానే సునీల్ మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. కాపీలు కావాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. క్వశ్చన్ పేపర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వాటి ఫొటోలు తీసుకోరాదని షరతు విధించాడు. ప్రింటింగ్ మధ్యలో ఏదైనా సమస్య వస్తే ఆ పేపర్‌ను చించేస్తారు. పక్కా ప్రణాళిక ప్రకారం మెషీన్‌లో సునీల్ సమస్య సృష్టించి పేపర్‌ను చించేసినట్లు నటించి అధికారుల కళ్లుగప్పి రహస్యంగా ఇంటికి తీసుకొచ్చేశాడు. మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. ఈ లోగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వివేక్ ఉపాధ్యాయ, బీహార్‌కు చెందిన అమర్జీత్ అనే ఇద్దరు ఏజెంట్లు అభ్యర్థులను గుర్తించి వారి ఉద్యోగ హామీ ఇచ్చి ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలుచేశారు. ఫిబ్రవరి 8న ఓ హోటల్‌కు వారిని పిలిపించి కొంత సమయం తరువాత కీ తయారుచేయించాడు. కీ ఫొటోలను మాత్రమే అభ్యర్థులకు ఇచ్చి వారందరినీ హోటల్‌లో ఉండమన్నాడు. పరీక్ష రాసిన వారిలో సుభాష్ ప్రకాశ్ కూడా ఉన్నాడు. రాజీవ్ నారాయణ్ మిశ్రా.. ప్రశ్నపత్రం ఫొటోలను రవి అత్రి మరో వ్యక్తికి ఫార్వర్డ్ చేశాడు. అతడు మరికొందరికి పంపడంతో సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశామని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని యుపి పోలీసులు తెలిపారు.

యుపి పోలీస్ కానిస్టేబుల్ ప్రశ్నపత్రాన్ని కూడా రాజవ్ నారాయణ్‌మిశ్రా, రవి అత్రిలే లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీక్షకు 10 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 60 వేల యుపి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం 47లక్షలమంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్లు రుజువు కావడంతో ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్లుగా చదివిన విద్యార్థుల భవితవ్యం ఆగమ్యగోచరంగా మారింది.

# కేరళ పేరును మార్చేందుకు అసెంబ్లీ తీర్మానం



**తిరువనంతపురం, జూన్ 24:** కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీలో సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇకపై కేరళను కేరళంగా మార్చాలని ఏడాదికాలంగా కేరళ ప్రభుత్వం కృషిచేస్తోంది. స్వల్ప దిద్దుబాట్లతో కేరళ అసెంబ్లీ మళ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకుముందు చేసిన తీర్మానాన్ని కేంద్రం వెనక్కి తిప్పి పంపించింది. కొన్ని సవరణలు తప్పులు ఉన్నాయంటూ కేంద్రం కేరళకు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని 3వఅధికరణం ప్రకారం కేరళ పేరును అధికారికంగా కేరళంగా మార్చాలని, రాజ్యాంగంలోని మొదటి అధికరణలో చేర్చాలని కోరుతూ తీర్మానం సభలో చదివారు. ఐయుఎంఎల్ ఎమ్మెల్యే ఎన్ షంషుద్దీన్ మాట్లాడుతూ మరింత స్పష్టత ఇచ్చేందుకు కేరళంలోని పదాలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అయితే సభ ఆయన ప్రతిపాదనలను తిరస్కరించింది. తొలుత గత ఏడాది ఆగస్టులో ప్రవేశపెట్టిన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తప్పులు లోపాలను చూపిస్తూ సరిచేసి మళ్లీ పంపించాలని తిప్పి పంపించింది. తాజాగా మళ్లీ సవరణలుచేసిన కేరళ ప్రభుత్వం మరోసారి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. మళయాళంలో కేరళ పదాన్ని కేరళం అని పిలుస్తారని అందువల్లనే కేరళ సామాజిక స్వభావాలకు అనుగుణంగా కేరళం అని మార్చాలని ప్రతిపాదించినట్లు సీఎం పినరయి విజయన్ తెలిపారు.

## పూర్ణకుంభంతో జియాలజీ శాఖ ఛాంబర్‌లోకి అడుగుపెట్టిన కొల్లు రవీంద్ర



పీఎం పాలెం, జూన్ 24, ప్రభాతవార్త
ఎక్సైజ్, భూగర్భ గనుల, జియాలజీ శాఖ కార్యాలయంలోకి కొల్లు రవీంద్ర సతీ సమేతంగా బంధు మిత్రులతో, బీసీ నాయకులతో కలసి, పూర్ణకుంభతో ఛాంబర్‌లోకి అడుగు పెట్టి, పూజా కార్యక్రమాలు చేసి, ఫైల్స్‌పై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నమ్మకంతో అప్పజెప్పిన ఎక్సైజ్ శాఖ, భూగర్భ గనుల శాఖ, జియాలజీ శాఖలను అత్యంత నైపుణ్యంతో, సమర్ధతతో పని చేయిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలను సాధించాలని కోటుకుంటున్నానన్నారు.

## అచ్యుతాపురం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలి

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



యలమంచిలి, జూన్24, ప్రభాతవార్త
నియోజకవర్గంలోనే అచ్యుతాపురం మహానగరంగా తీర్చిదిద్దడానికి మీరందరూ సహకరించాలని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అన్నారు అచ్యుతాపురం ఎస్ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో వ్యాపారస్తులకి లాడ్జ్ ఓనర్స్‌కి అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అశ్చాపురంలోని వ్యాపారస్తులు లార్జ్ ఓనర్స్ వేద్దాలను రోడ్డుమీద వేయకుండా డస్ట్ బిన్లను వాడాలని అన్నారు ఎమ్మెల్యేగా నేను ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉంటానని నన్ను ఉపయోగించుకుని అచ్యుతాపురం అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎంపీడీవో ఎస్సై పాల్గొన్నారు.

## నేటి యువతే రేపటి భవిత..

### హైస్కూల్లో తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్

యలమంచిలి, జూన్24 ప్రభాతవార్త



అచ్చుతాపురంలో హైస్కూల్‌లో సోమ వారం తరగతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ను సాధనంగా ఆహ్వానించిన ఉపాధ్యాయులు విద్యార్థులు 10 ఇంటర్ విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పిల్లల చదువుకుంటే ఆ ఇల్లు చాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. యలమంచిలి నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి చదువుకునే వెసులుబాటు మా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి శ్రీను బాబ్జి రాందాస్ డ్రీమ్స్ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బురదగడ్డ రోడ్డు మరమ్మతు చేయాలి...



డుంబ్రిగుడ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త
మండలంలోని అరకు సొంత బయలు సమీపంలోని అరకులోయ మండల సరిహద్దులో గల బురద గడ్డ వంతెన వద్ద మరమ్మతుకురైన రోడ్డును వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి పి.చిన్నస్వామి డిమాండ్ చేశారు. బురద గడ్డ వంతెనకు ఆనుకొని రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా ఉన్న రోడ్డును ఆ పార్టీ నాయకులు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బురద గడ్డ వంతెనకు అనుకొని ఉన్న రోడ్డు శిధిలావస్థలో చేరి పెద్ద రంధ్రం ఏర్పడటంతో ప్రమాదకరంగా మారిందన్నారు. సుమారు మూడు నెలల నుంచి రోడ్డు ప్రమాదకరంగా ఉన్న మరమ్మత్తు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వాహన దారులు ఆదమరిచి వాహనాలు నడిపితే ప్రాణాలు కోల్పోయే ప్రమా దం పొంచి ఉందని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బురదగడ్డ రోడ్డు మరమ్మతు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జి.సోమేశ్వరరావు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.పోతురాజు, మండల మాజీ ప్రధాన కార్యదర్శి టి.భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని ఫిర్యాదు



మాధవధార, జూన్24, ప్రభాతవార్త
మాధవధారలో సమాజంకి సంబంధించిన సొసైటీ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా 50వ వార్డు కార్పొరేటర్, వైసీపీ అనుచరులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నా రని, సమాజం అధ్యక్షుడు సనపల బంగారు రాజు, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మకు సోమవారం ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. తక్షణమే అక్రమ నిర్మాణాని నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్.సత్యనారాయణ, ఎం.రాము, బి.చంటి, ఎస్.మాధవ రావు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.


## కస్తూర్బా గాంధీ, మిని గురుకుల పాఠశాలల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

వి.ఆర్.పురం,జూన్ 24,ప్రభాతవార్త




మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, మిని గురుకుల పాఠశాల బాలికలకు, సోమవారం స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని చేతుల మీదుగా బట్టలు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజిని మాట్లాడుతూ, సంబం ధిత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రద్ధతో చదువుకొని, ఉన్నత చదువులను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. కస్తూర్బా, మిని గురుకుల పాఠశాలల్లో చదవుకోవాలనుకునే విద్యార్థుల ప్రవేశం విషయంలో కండీషన్లను సడలించాలన్నారు. సడలింపులు లేని కారణంగా ప్రాథమిక విద్య నుండి, ఉన్నత చదువులు చదివించ కోవటానికి పేదింటి తల్లిదండ్రులు, పాఠశాల కట్టు కాళ్ళు అరి గేలా తిరుగుతున్నారన్నారు. పాఠశాలల ప్రవేశాల విషయంలో సడలింపులు పెట్టకుంటే, చాలా మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరలేక డ్రాప్ అవుట్ లుగా మారే ప్రమాదం ఉందని సరోజిని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ ఎస్.ఓ. పి.వెంకమ్మ, మిని గురుకుల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, కస్తూర్బా గాంధీ, మిని గురుకుల సిబ్బంది, సచివాలయం ఇంజనీరింగ్ తరుణ్, సిబ్బంది బుచ్చిరాజు, మహిళా పోలీస్ సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో భేటీ అయిన హోం మంత్రి అనిత..



నక్కపల్లి, జూన్ 24, ప్రభాతవార్త
మండలంలోని ప్రతిష్టాత్మకమైన ఉద్దండపురం పైలెట్ ప్రాజెక్టు నిధుల విషయమై పంచాయితీరాజ్ శాఖ మాత్యులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మర్యాద పూర్వకంగా సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో కలసి విన్నవించుకున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని పవన్ కళ్యాణ్ అనితమ్మకు హామీ ఇచ్చారు.

## 20 కేజీల గంజాయితో ముగ్గురు అరెస్ట్.. ఒక కారు, రెండు బైకులు సీజ్



పాడేరు,జూన్24,ప్రభాతవార్త
సోమవారం ఉదయం 11గం.ల సమయంలో పాడేరు మండలం కందమామిడి జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసు కొని వారి వద్ద 20 కేజీల గంజాయి సీజ్ చేసినట్లు పాడేరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ.లక్ష్మణరావు తెలిపారు. గంజాయితో పాటు గంజాయి రవాణా చేయటానికి వాడుచున్న ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లను సీజ్ చేశామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న జి.మాడుగుల మండలం బురుగు గ్రామానికి చెందిన పాంగి కృష్ణారావు(30), జి.మాడుగుల మండలం గెద్దరాయి గ్రామానికి చెందిన గొల్లోరి నారాయణరావు(24), విశాఖపట్నం అరిలోవ డైరీ ఫారం చెందిన అజబాని పోలిరాజు (25) అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిల్లో సంజయ్‌కు భవితరత్న అవార్డు



డుంబ్రిగుడ, జూన్ 24, ప్రభాతవార్త
భవిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవితరత్న అవార్డు 2024ను డుంబ్రిగూడ మండలం అరమ పంచాయితీ పరిధిలో గల బడిమేల గ్రామం నుంచి కిల్లో జలంధర్ కుమారుడు కిల్లో సంజయ్ కుమార్ అందుకున్నారు. సంజయ్ కుమార్ ఏపిఆర్డీసి కామన్ ఎంట్రన్స్ పరీక్ష రాసి 93 ర్యాంక్ సాధించి నాగార్జున సాగర్ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ డేటా సైన్స్ కోర్స్‌లో సీటు దక్కించుకున్నాడు. అతని ప్రతిభను గుర్తించి మన సంఘం తరుపున భవితరత్నా అవార్డు-2024ను ప్రధానం చేయడం జరిగింది. భవిష్యత్తులో ఉన్నత గుణాత్మక మైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.

## అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త
నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహి స్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్"లో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారు లను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటు వంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధి లో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిం చారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న తొలి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్య క్రమానికి తమ సమస్యలను విన్నవించుకునేందుకు అర్జీదారులు హాజరైయ్యారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల సమస్య లను సావధానంగా వింటూ, వారి అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారా నికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖలలో పెండింగ్ అర్జీలపై ఆరా తీసిన కలెక్టర్ ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు.

## పోలీస్ విభాగానికి రాంకో కంపెనీ చేయూత

అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసులకు రాంకో సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా సుమారు రూ.9 లక్షలు విలు వైన 125 స్టాపర్ బోర్డులను కంపెనీ ప్రతిని ధులు జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లా డుతూ జిల్లాలో నేషనల్ హైవే, స్టేట్ హైవేలలో రోడ్డు ప్రమాదాలు తరచూ సంభవించే (బ్లాక్ స్పాట్స్) వద్ద స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేయ డం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని, అలాగే ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయవచ్చని, కం పెనీ యాజమాన్యం ట్రాఫిక్ భద్రతను దృష్టిలో పెట్టుకుని జిల్లా పోలీసులకు అందజేయడం అభినం దనీయ మని అన్నారు. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, రాంకో సిమెంట్స్ కంపెనీ ప్లాంట్ యూనిట్ హెడ్ పీ.వీర పాండ్యన్, అడ్మిన్ హెడ్ ఎం.కళాధర్ రావు, హెచ్.ఆర్ ఎం.యువరాజు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పైడపు నాయుడు, అనకాపల్లి రూరల్ సీఐ ధనుంజయ రావు, కసింకోట ఇన్స్‌పెక్టర్ వినోద్‌బాబు, అనకాపల్లి రూరల్ ఎస్సై తేజేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు ఘన సత్కారాలు



అరకులోయ, జూన్ 24, ప్రభాతవార్త
అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగంకు ఘన సత్కారాలు కొనసాగు తున్నాయి. సోమవారం అరకు నియో జకవర్గం, హుకుంపేట మండల కార్యా లయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మత్స్య లింగంను మండల పరిధిలో గల గ్రామ, వార్డు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్తక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘన సత్కారం చేసి, తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. అనంతరం హుకుంపేట మండలం కేంద్రం లోని వర్తక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించి, ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారాలు నిర్వహించాలని కోరారు. కాగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యను అడిగి తెలుసుకొని ప్రభుత్వం అధికారులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారాల కోసం కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు బత్తిరి రవిప్రసాద్, వైఎస్ఆర్సీపీ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఎమ్మెల్యే కొణతాల సుడిగాలి పర్యటన



అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త
స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అనకా పల్లి పట్టణంలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా అనకాపల్లి పురపాలక సంఘంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. తక్షణం యాడ్‌ను ఇక్కడ నుండి షిఫ్ట్ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అసంపూర్తిగా ఉండిపోయినటు వంటి పెరుగుల బజార్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. తక్షణం రోడ్డును నిర్మించాలని దానికి కావాల్సిన నిధులను సమకూరుస్తామని తెలిపారు. బిల్డింగులు పోయిన బాధితులకు తక్షణం టిడిఆర్స్ ఇవ్వాలని దానికి కావలసినటువంటి ఏర్పాట్లు చూడమని కమిషనర్‌ను ఆదేశించారు. అక్కడ నుండే విశాఖపట్నం జీవీఎంసీ కమిషనర్ తో ఫోన్లో సంప్రదించి పైన తెలిపిన వర్కులపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. 2004లో తాను మంత్రిగా ఉండగా నిర్మాణం చేసినటువంటి కాలువల లైనింగ్ పనులను పరిశీలించి వాటిని సిల్టు తీయించి శుభ్రంగా ఉంచాలని అలాగే రైతులకు నీరు పారడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో ఉన్న మురికి కాలువ అన్ని ట్లోనూ వర్షాకాలం నేపథ్యంలో ముందుగానే కాలువలో పేరుకుపోయిన సిల్ట్, వ్యర్థ పదార్థాలను తొలగించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే విజయనగరం రోడ్డులో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అక్కడున్న రైల్వే బ్రిడ్జి రిపేర్లు చేయించి దాన్ని పరిశుభ్రపరిచి ఆ మట్టి చెత్త చెదారం అంతా తొలగించాలని ఆదేశించారు, అలాగే పట్టణంలో కావలసినటువంటి పలు మౌలిక వసతులు, రోడ్ల నిర్మాణాలు, మంచినీటి ఇబ్బందులు, శానిటేషన్‌పై పలు సూచనలు చేశారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి కావలసిన ఏర్పాట్లు చూడాలని దానికి కావాల్సిన నిధులు సమకూరుస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. రూరల్ ప్రాంతంలో కూడా తనదైన శైలిలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

## అమలకంటి అబద్ధమును సత్కరించిన పార్టీ నాయకులు...



నక్కపల్లి, జూన్ 24, ప్రభాతవార్త
జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాయక రావుపేట నియోజకవర్గంలో టిడిపి విజయం సాధించడం పట్ల ప్రధానంగా అనితమ్మ విజయం విషయంలో ఎస్. రాయవరం మండలంలో కీలక భూమికి పోషించిన పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధమును ఆ మండల పార్టీ నాయ కులు ఘనంగా సత్కరించారు. అబద్ధం పార్టీ కోసం కష్టపడినందుకు మండలాని కి మంచి పేరు వచ్చిందని రాష్ట్ర టిడిపి నాయకులు వినోద్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు గుర్రం రామకృష్ణ, చిన్న, రామారావు తదితరులు ఉన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ..



నక్కపల్లి, జూన్ 24, ప్రభాతవార్త
ఖరీఫ్‌లో భాగంగా సోమవారం మండలం లోని కాగిత రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు, సర్పంచులు రెడ్డి వరహాలు, పోతంశెట్టి రాజేష్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపు శివ ఉన్నారు.

## విశాఖ ఉమ్మడి జిల్లాకు పెద్ద పీట

### అత్యున్నతమైన స్థానాలు ఈ జిల్లాకు.. ఖుషీ ఖుషీగా పార్టీ శ్రేణులు

అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త
కొలువు తీరిన కొత్త ప్రభుత్వంలో ఉమ్మడి విశాఖ జిల్లాకు పెద్ద పీట వేయడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వంపై యోధుల్లా పోరాటం చేసింది ఈ జిల్లాలో నాయకులే. ముఖ్యంగా ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కేసులకు బెదరకుండా సాగించిన పోరాటం రాష్ట్రంలో టీడీపీ శ్రేణులకు మంచి ఉత్తేజాన్ని కలిగించిందనే చెప్పాలి. కేసుల్లో ఇరికించి మిగిలిన నాయకులను భయపించినట్లే అయ్యన్నపై 23 కేసులను బనాయించారు. ఇందులో పది కేసులు సీఐడీ విభాగం పెట్టినవే. అయ్యన్న కుటుంబ సభ్యులను కూడా టార్గెట్ చేశారు. ఏ దశలోనూ వెనకడుగు వేయకుండా సాగించిన పోరాటం చంద్రబాబును ఆకట్టుకుంది. అందుకే అనూహ్యంగా స్పీకర్ పదవిని కట్టబెట్టారు. ఇక హెూం మంత్రి వంగలపూడి అనిత విషయానికి వస్తే తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షు రాలిగా పార్టీకి అందించిన సేవలు ప్రసంశనీయం. ఏ పార్టీలో అయిన అనుబంధ విభాగాలు పేరుకు మాత్రమే పనిచేస్తాయి. కానీ టీడీపీలో మహిళా విభాగం నుంచి అనిత చేసిన పోరాటం చాలామందిలో స్ఫూర్తి నింపిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నాయకులే భయపడి నోరు విప్పలేని భయానక వాతా వరణంలో అనిత వైసీపీ ప్రభుత్వంపై మాటల తూటాలతో విరుచుకు పడింది. కేసులకు భయపడకుండా పోరాటం చేస్తూ పార్టీలో ఇతర మహిళలకు మార్గదర్శకం చేసింది. ఈమె అందించిన సేవలను కూడా అధిష్టానం పరిగణలోకి తీసుకొని ప్రధానమైన హెూం శాఖను కట్టబెట్టింది. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మరో కీలకమైన పదవి కట్టబెట్టారు. రాష్ట్ర పార్టీ పగ్గాలు బీసీ నాయకునికి అప్ప గించడంతో పార్టీ శ్రేణుల ఆనందానికి అవధులు లేకున్నాయి. విశాఖ ఉమ్మడి జిల్లాలో బీసీ, ఎస్సీలకు కీలకమైన బాధ్యతలు అప్పగించడం ద్వారా తెలుగు దేశం పార్టీ ఆయా వర్గాలకు శాతం న్యాయం చేసిం దనే చెప్పాలి. తెలుగు దేశం ఆవిర్భావం సమయంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో మళ్లీ ఇన్నాళ్లకు ఆ దిశగా అడుగు పడిందని పార్టీకి పూర్వ వైభవం కనిపిస్తుందని కేడర్ సంబర పడుతుంది. కాగా టీడీపీలో మరో సీనియర్ నాయకుడు బండారు సత్యనారాయణమూర్తికి పెందుర్తిలో పోటీ చేసే అవకాశం లేకపోవడంతో మాడుగుల సీటును కట్టబెట్టి గౌరవం ఇచ్చింది. ఆయన అల్లుడు కింజరాపు రామ్మోహన్‌కు కేంద్రంలో కేబినెట్ హెూదా దక్కడంతో బండారుకు ఇక్కడ అవకాశాలు మూ సుకుపోయాయి. ఉమ్మడి జిల్లాలో మరో సీనియర్ నాయకులు వెలగపూడి రామకృష్ణ బాబుకు కీలకమైన వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని కట్టబెట్టనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. అలాగే మరో సీనియర్ నేత పెతకంశెట్టి గణబాబుకు కూడా కీలక బాధ్యతలు త్వరలో అప్పగించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తూట్లు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)
గత ప్రభుత్వం చేపట్టిన స్పందన కార్యక్రమం పేరు మార్చి కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'గా సోమవారం నుండి స్పందన కార్య క్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని శాఖలలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను వారంలో మొదటి సోమవారంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రతి సోమవారం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 1గం.వరకు వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రారంభిం చారు. అయితే దీనికి తూట్లు పొడుస్తూ విశాఖలోని డైరీ ఫారం వద్ద గల రూరల్ ఎమ్మార్వో ఆఫీసు అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఒక గంటన్నర సేపు తూతూ మంత్రంగా నిర్వహించి తమ శాఖ సిబ్బందితో మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం అక్కడివారిని ఆశ్చర్యానికి గురి చేసింది. లోపల మీటింగ్ జరుగుతుంటే బయట అర్జీదారులు వేచి ఉన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత సిబ్బందితో మీటింగ్ పెట్టుకొంటే సరిపోతుంది. కానీ దానికి విరుద్ధంగా అర్జీదారులను బయట ఉంచి సిబ్బందితో మీటింగ్ పెట్టుకోవడంపై ఫిర్యాదుదారులు మండిపడుతున్నారు. ఇలా అయితే తమ సమస్యలను పరిష్కరించేది ఎవరని వారంతా బోరుమంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి రూరల్ ఎమ్మార్వో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను సక్రమంగా నిర్వహించేలా చూడాలని వారంతా కోరుతున్నారు.

## బీచ్‌లో యువతిని కాపాడిన లైఫ్ గార్డులు



(విశాఖపట్నం - ప్రభాతవార్త)
విశాఖపట్నం నోవోటల్ సమీపాన ఆర్కే బీచ్‌లో మునిగిపోతున్న యువతిని జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ కమి షనర్ సీఎం సాయికాంత్ వర్మ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన 22సం.లు గల వడ్లపూడి ప్రవళిక, ఆమె భర్త వి.అప్పారావు ఆర్కే బీచ్ నోవోటల్ వద్ద ఆటవిడుపుగా స్నానానికి దిగి అలల తాకిడికి లోపలికి వెళ్ళిపోతున్న ఆమెను జీవీఎంసీ లైఫ్ గార్డులు కళ్యాణ్, ధనరాజు, వెంకటేష్‌లు రక్షించారని తెలిపారు. విశాఖ నగరానికి సందర్శకులు, విహార యాత్రికులు, నగర ప్రజలు విశాఖ తీర అందాలను తిలకించేందుకు నిత్యం సముద్రతీరానికి వస్తూ ఉంటారని, సముద్రంలో ప్రమాదాలకు గురికాకూడదని జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్ప టికీ సందర్శకులు బీచ్‌లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్‌లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఆత్మహత్యకు ప్రేరేపించిన ప్రియుడు.. ప్రాణం తీసిన అక్రమ సంబంధం



నర్సీపట్నం, జూన్ 24, ప్రభాతవార్త
నర్సీపట్నంలో ఒక ప్రైవేటు లాడ్జిలో సోమవారం ఉదయం రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామానికి చెందిన చింతకాయల భాగ్యలక్ష్మి అనే వివాహిత మహిళ ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకుంది. భాగ్య లక్ష్మి నర్సీపట్నం మున్సిపాలిటీకి చెందిన ఆకుల అజయ్ కుమార్ అనే వ్యక్తితో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నది. భాగ్యలక్ష్మి రాంబిల్లి మండలంలోని బ్రాండ్స్‌క్స్ కంపెనీలో పని చేస్తున్నది. అజయ్ కుమార్ కూడా కొంతకాలం అదే కంపెనీలో పని చేశాడు. అదే అజయ్ కుమార్‌కి కూడా వివాహం అయింది. అజయ్ కుమార్ ప్రస్తుతం పెద బొడ్డేపల్లిలోనే ఉంటున్నాడు. తన ప్రియుడిని కలవడానికి తరచుగా భాగ్యలక్ష్మి నర్సీపట్నం వచ్చి ప్రియుడుతో గడిపేది. ఎప్పటిలాగే ఇద్దరు ఆదివారం రాత్రి పట్నంలోని ఒక లాడ్జిలో గడిపారు. ఈ సమయంలో నగదు, బంగారం కావాలని ప్రియుడు డిమాండ్ చేశాడు. ఇదే విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అడిగినంత డబ్బు, బంగారం ఇవ్వలే నప్పుడు, నువ్వు నాకు అవసరం లేదని చనిపోవాలని ప్రియురాలని చావుకు ప్రేరేపించాడు. ప్రియుడు అజయ్ చేసిన ద్రోహాన్ని భరించలేని భాగ్యలక్ష్మి ఆత్మహత్య చేసుకుని మరణించింది. మృతురాలుకి భర్త ఉన్నాడు. ఇతనికి షుగర్ వ్యాధి కారణంగా కొన్నాళ్ల క్రితం ఒక కాలు తీసివేశారు. ఈయన వ్యాపారం చేస్తున్నాడు. నిందితుడు అజయ్‌కుమార్‌ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. సంఘటన తీరు గురిం చి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసుకున్నారు. సుధాకర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిల్లల సమగ్ర వికాసానికి అంగన్వాడీలు దోహదం



మాధవధార, జూన్ 24, ప్రభాతవార్త
పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించి సమగ్ర వికాసానికి అంగన్‌వాడీలు దోహదం చేస్తాయని ఐసీడీఎస్ సీడీపీఓ రమణ కుమారి తెలిపారు. అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని జీవీఎంసీ 47వ వార్డు పరిధి జై ప్రకాష్ నగర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద సోమవారం నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవ త్సరాల చదువును పూర్తి చేసి ఒకటో తరగతికి అర్హత పొందిన పిల్లలకు ధృవపత్రాలను అందజేశారు ఈ సందర్భంగా సిడిపిఓ రమణకుమారి మాట్లాడుతూ ప్రతి చిన్నారికి బాల్యం నుంచే విద్యపై మక్కువ పెంచుకునేలా అంగన్‌వాడీల ప్రణాళికలు ఉండాలని వివరించారు. పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యా లను అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తుందని పిల్లలను కేంద్రాలకు విధిగా పంపాలని సూచిం చారు. అంగన్ వాడీ కేంద్రాలకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ప్రోత్సహకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జెఎన్‌టి జ్యోతి, ప్రథమ టీం సభ్యురాలు హఫిజా, అంగన్వాడీ టీచర్లు పెద్దఎత్తున చిన్నారులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష

### గ్రామాలలో శానిటైజేషన్ తప్పనిసరి : పిఓపిఆర్డి పాపారావు



గూడెంకొత్తవీధి, జూన్ 24, ప్రభాతవార్త
గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గ్రామంలో శానిటైజేషన్ తప్పనిసరిగా చేయాలని ఈవోపీఆర్డి పాపారావు అన్నారు. సోమవారం మండలంలో అన్ని పంచాయితీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. వాటర్ ట్యాంకులు డ్రైనేజీలు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉండేలాగా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని క్లాత్ మిత్రుల జీతభత్యాలు ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు విడుదల చేయాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ మలేరియా డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా కాచి చల్లార్చిన నీరు త్రాగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.నీటి ఎద్దడి లేకుండా పైప్ లైన్‌లను ఎప్పటికప్పుడు మరమ్మతులను చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి కలెక్టర్‌గా జెసి మయూర్ అశోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న కలెక్టర్ మల్లిఖార్జున బదిలీ అయిన సంగతి తెలిసిందే.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



నూట నలభై కోట్ల మంది భారతీయుల ప్రతిరూపంగా వారి ఆశలు, ఆకాంక్షలను నెమరువేసుకుంటూ పద్దెనిమిదో లోక్‌సభ కొలువుదీరింది. తొలి సమావేశాలు సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. విశాఖ పార్లమెంట్ సభ్యులుగా మతుకుపల్లి శ్రీభరత్ ప్రమాణస్వీకారం చేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## క్లాక్ టవర్ పనులు పూర్తిచేయండి

- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ





8లో

## ఉమ్మడి జిల్లాకు పెద్దపీట

- అత్యున్నతమైన స్థానాలు విశాఖకు .. ఖుషీలో పార్టీ శ్రేణులు



6లో

## మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు నోటీసులు

8లో

## జివిఎంసి గ్రీవెన్స్‌కు 72 ఫిర్యాదులు

హాజరైన కమిషనర్ సాయికాంత్ వర్మ, మేయర్ హరివెంకటకుమారి



8లో





వార్త 8లో

అమరావతిలోని సచివాలయంలో ఐటి, మానవ వనరుల శాఖ మంత్రిగా నారా లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీరించారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, తదితరులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

శారదాపీఠం 15 ఎకరాల భూమిని ..

## ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- విదసం కన్వీనర్ బూసి వెంకటరావు డిమాండ్



8లో

## పలు కార్యక్రమాల్లో వంశీకృష్ణ బిజీబిజీ



8లో

## ఆ వదంతులు నమ్మొద్దు



- పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజు ఆత్మహత్యాయత్నం వార్తపై కుటుంబసభ్యుల వివరణ
- గ్యాస్ట్రిక్ సమస్యతో మెడికవర్‌లో చేరినట్టు సమాచారం

8లో

## కలెక్టర్ విశాఖను విడిచిపెట్టారు



- చార్జి అప్పగించకుండానే వెళ్లిపోయిన మల్లిఖార్జున
- జిఏడికి అటాచ్ చేసిన ప్రభుత్వం
- జెసికి ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగింత

8లో

## 26న పివి చలపతిరావు జయంతి



- ఏయూ వైఏస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహణ
- వెల్లడించిన పివిసి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, తనయుడు, మాజీఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్
- హాజరుకానున్న ప్రముఖులు

8లో

### విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ వార్త 8లో

సముద్ర ఉత్పత్తుల రవాణాలో..

## విశాఖ పోర్టుకు ప్రథమస్థానం

- మీడియాకు వివరాలను వెల్లడించిన పోర్టు కార్యదర్శి వేణుగోపాల్



6లో

## ప్రజా స్పందన కార్యక్రమం ప్రారంభం

- పెద్దసంఖ్యలో ప్రజలు వచ్చి వినతుల సమర్పణ 8లో

రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో..

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తూట్లు



- సిబ్బందితో మీటింగ్‌కే ప్రాధాన్యత
- కార్యాలయం బయట పడిగాపులు పడిన అర్జీదారులు..!

6లో

## వాల్టా చట్టం ఉల్లంఘన

- కాపులుప్పాడ , తిమ్మాపురం ప్రాంతాల్లో విచ్చలవిడిగా బోర్లు - రోజుకు వందలాది ట్యాంకర్లతో నీటి దందా - అన్నీ తెలిసినా మౌనం ప్రదర్శిస్తున్న అధికారులు - అడుగంటుతున్న భూగర్భజలాలు
- పలు ప్రాంతాల్లో పొంచి ఉన్న ప్రమాదం



8లో

## ఇంకా మంచి చేసే సత్తువ ఉంది

- మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



8లో

# సచివాలయంలో మంత్రి లోకేష్ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర మానవ వనరులు ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయంలో సోమవారం నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ సచివాలయంలోకి అడుగుపెట్టిన లోకేష్ 4వ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నంబర్ 208 చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. మెగా డీఎస్సీ విధివిధానాలకు సంబంధించిన ఫైలుపై లోకేష్ తొలిసంతకం చేసి కేబినెట్‌కు పంపారు. పలువురు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి అభినందనలతో ముంచెత్తారు. బాధ్యతలు స్వీకరణ సందర్భంగా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి , ఎస్. సవిత , టీజీ భరత్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్, బొండా ఉమామహేశ్వరరావు, భాష్యం ప్రవీణ, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్‌బాబు, వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి , టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ వేమూరి రవికుమార్ , తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ప్రధాన కార్యదర్శి రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండల్ల బ్రహ్మం మాజీ ఎమ్మెల్సీలు వైవీబీరాంజేంద్రప్రసాద్, ఏఎస్ రామకృష్ణ ,బుద్దా నాగజగదీష్, అంగర రామ్మోహన్‌రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీర, తదితరులు లోకేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

# శారదా పీఠానికి కేటాయించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

విశాఖ జిల్లా భీమిలి మండలం కొత్తవలసలో శారదాపీఠంకు కేటాయించిన ఐదెకరాల భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని పీఠం కార్యకలాపాలపై విచారణ జరపాలని విదసం రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేసారు. సోమవారం గ్రీవెన్స్‌డేను పురస్కరించుకుని విదసం నేతలు ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూవిశాఖ జిల్లా భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామసర్వేనెంబర్ 1202, 103లలో 15 ఎకరాల స్థలాన్ని శారదాపీఠం స్వరూపానందకు గత ప్రభుత్వం కేటాయించిందనీ, ఈ కేటాయింపులో సహేతుకత లేదన్నారు. భోగాపురం సిక్సులైన్ రోడ్డువల ఆరులైన్ల హైవే వస్తున్న కార ణంగా ఈ భూమి విలువ రూ. 15 కోట్లుగా వివరించారు.15 ఎకరాలు కేవలం రూ.15 లక్షలకే జగన్ ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ఈతలపాక సుజాత మాట్లాడుతూ శారదాపీఠం అధినేత స్వరూపానందపై బ్రాహ్మణ సంఘం లేవనెత్తిన ఆరోపణలు, ఆర్థిక, ఆధ్యాత్మిక కార్యకలాపాలపై సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, వేదపండితులతో విచారణ జరపాలని కోరారు. ఈ పీఠం హిందూ ధర్మరక్షణ పీఠంగా కాకుండా ఒక రాజకీయ పీఠంగా మారిపోయింది ఆవేదన వ్యక్తం చేసారు. ఇక్కడ ఆధ్యాత్మికం అసలే లేదు.కాషాయం ధరించిన సర్వసంఘ పరిత్యాగికి ఎకరాలకు ఎకరాలు భూమి అవసరమా ? అని ప్రశ్నించారు. డా.ఈతలపాక సుజాత, సోడదాసి సుధాకర్, జాజిఓంకార్, బొడపాటి శామ్యూల్ కుమార్, కస్తూరి వెంకటరావు, కె.రవిశేఖర్,అఖిల్, బండారు రవి, తదితరులు పాల్గొన్నారు.

# 26న పివి చలపతిరావు జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ మొదటి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ పివి చలపతిరావు జయంతి వేడుకలను పివిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ బుధవారం సాయంత్రం 5గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ డా. వి వి యస్ మూర్తి ఆడోటోరియంలో నిర్వహిస్తున్నట్లు పివిసి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా 2024ప్రజాతీర్పు సందేశం అనే అంశం పై స్మారక్ ఉపాన్యాసం ఉంటుందని దీనికి ముఖ్య అతిధి , ముఖ్యవక్తగా మహారాష్ట్రమాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ విశిష్ట అతిధిగా జాగృతి పత్రిక సంపాదకులు ఏకలవ్య, సంస్థ చైర్మన్ పి వేణుగోపాల్‌రెడ్డి, హాజరవుతున్నారన్నారని మాదవ్ తెలియజేశారు. కావున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పివి చలపతిరావు అభిమానులు స్నేహితులు శ్రేయభిలాషులు హాజరై ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాధవ్ ఆ ప్రకటనలో కోరారు.

# అదీప్‌రాజ్ ఆత్మహత్య వదంతులు నమ్మొద్దు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

విశాఖ జిల్లా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నెపురెడ్డి అదీప్‌రాజ్ ఆత్మహత్య వదంతులు నమ్మద్దు అని, అదీప్ రాజ్ వీడియో విడుదలతో తప్పుడు ప్రచారానికి చెక్ పడినట్లు అయ్యింది. మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆత్మహత్య ఘనటనపై మాజీ ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్ కుటుంబ సభ్యులు వివరణ ఇచ్చారు. గ్యాస్ట్రిక్ సమస్యతో మెడికవర్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయినట్లు వివరణ ఇచ్చారు. కావాలనే మా పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సోషల్ మీడిఆ లో వస్తున్న అసత్య ప్రచారం ఎవరు నమ్మొద్దని వివరించారు.

# క్లాక్ టవర్ పనులను త్వరితగతిన పూర్తిచేయండి

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

నగర సుందరీకరణలో భాగంగా జగదాంబ జంక్షన్లో ఏర్పాటు చేసిన క్లాక్‌టవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫోకస్ లైటింగ్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలని జివిఎంసికమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నాలుగవ జోన్ పరిధిలోని జగదాంబ జంక్షన్, ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జివిఎంసి అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కె.ఎస్.విశ్వనాధన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతో పేరున్న జగదాంబ కూడలి అభివృద్ధి చేయ డం జరుగుతుందని, అందులో భాగంగా జగదాంబ జంక్షన వద్ద సుందరమైన ఆకృతులతో క్లాక్ టవర్‌ను ఏర్పాటు చేసి ప్రతి గంట సమయానికి క్లాక్ నుంచి గంటల శబ్దం వచ్చేటట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రాంగణంలో అందమైన మొక్కలతో, పచ్చదనంతో, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివైడర్ సెంటర్ మీడియన్‌లో అందమైన మొక్కలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ చర్యలు చేపట్టాలని, అలాగే జగదాంబ జంక్షన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే విధంగా చూడాలని పర్యవేక్షక ఇంజనీరు వినయ్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం అంతటా పరిశీలించి గ్యాలరీ పెయింటింగ్ అద్భుతంగా ఉందని కొనియాడారు. స్టేడియం గ్రౌండ్లో గుంతలు లేకుండా గ్రౌండ్ సమాంతరంగా ఉండేలా గ్రౌండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రాంగణంలో టెన్నిస్, బ్యాట్మింటన్, బాక్సింగ్, కరాటే,జిమ్ మొదలైన కోర్టులను త్వరితగతిన పూర్తిచేయాలని స్టేడియం బయట గ్రీనరీ పెంపొం దించడంతోపాటు నీడనిచ్చే గ్రాస్ ఏర్పాటుచేయాలని పర్యవేక్షక ఇంజనీరు పివివి సత్యనారా యణరాజును కమిషనర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్ ప్రసాదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు సుబ్బారావు, సంతోషి,ఎసిపి ఝాన్సీ,టిపిఒ వినయ్‌ప్రసాద్,హార్టికల్చరల్ అధికారి అర్చన, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవార్ని దర్శించుకున్నదక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సమేతముగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీఅమ్మవారికి దర్శనానికి విచ్చేసిన వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ అమ్మవారికి విశేష పూజలునిర్వహించారు. తదుపరి వేద ఆశీర్వచనం చేసిన పిదప ఆలయ ఉపకమిషనర్ కార్యనిర్వాహణాధికారి పి శ్రీనివాసులు రెడ్డి ప్రసాదం అందజేయుట జరిగింది. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ సిహెచ్‌వి రమణ, సహాయ కార్యనిర్వాహణాధికా రుల వి.రాంబాబు కె.తిరుమలేశ్వరరావు సహాయ ఇంజనీరు కె ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బురుజుపేట సచివాలయంలో జోనల్ కమిషనర్‌తో కలిసి సందర్శించారు. తమ వద్దకు వచ్చిన ప్రజలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని అలసత్వం వహించారాదని ప్రజా సేవ చేయడం కోసం రాజకీయ ం చేస్తానని ఎలాంటి లాభాపేక్ష నేను ఆశించనని దక్షిణ నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు. తదనంతరం శ్రీజగన్నాధస్వామి వారి రథ మహోత్సవ వేడుకకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ను ఆలయ సిబ్బంది ఈఓ , కూటమి శ్రేణులతో పాల్గొన్నారు. ఈనేపథ్యంలో 42వ వార్డులో గల సుబ్బలక్ష్మి కళ్యాణమండపం సమీపంలో గల సచివాలయంను జోనల్ కమిషనర్‌తో కలిసి సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.రంగరీజు వీధిలో కార్యకర్తలకు అండగా నేను ఉన్నానంటూ ఎమ్మెల్యే వంశీకృష్ణ సాయిబ్రదర్స్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎన్నికల సమయంలో తప్పుడు కేసులు పెట్టి అనేక ఇబ్బందులు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ నేను అండగా ధైర్యంగా వుండాలని నేను అండగా వుంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మల్లికార్జున విశాఖను విడిచిపెట్టారు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

కలెక్టర్ మల్లికార్జున విశాఖను విడిచి పెట్టారు. మల్లికార్జునను ప్రభుత్వం జీఏడీకి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు బాధ్యతలు అప్పగించాల్సి వుంది కానీ మల్లికార్జున మాత్రం శనివారం సాయంత్రమే విశాఖ నుంచి వెడలిపోయారని సిబ్బంది చెబుతున్నారు. శనివారం రాత్రి విశాఖ నుంచి మరో ప్రాంతానికి ఆయన వెళ్లిపోయారని సమాచారం ఆదివారం తిరిగొస్తారని కలెక్టరేట్ సిబ్బంది భావించినా రాలేదు. సోమవారం ఉదయం జేసీ మయూర్‌కు బాధ్యతలప్పగిస్తారని అంతా అనుకున్నారు. కానీ మయూర్ తన ఛాంబర్‌తో చార్జి తీసుకుని అనంతరం ఇతర అధికారులతో కలిసి గ్రీవెన్స్‌కు హాజరయ్యారు. అదే సమయంలో కలెక్టర్ మల్లికార్జున జాడ కనబడలేదు అని తెలుస్తుంది.

# మాజీమంత్రి అమర్‌నాథ్‌కు నోటీసులు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త



మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ అదికారులు నోటీసులు ఇచ్చారు. గాజువాక చట్టివానిపాలెంలోని సర్వే నెంబర్ 79/9ఏ లో నాలుగు అంతస్తుల భవనం నిర్మించడంపై వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. వారంలో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమర్నాథ్ జివిఎంసీ నోటీసులు జారీ చేసింది.

# కూటమి విజయానికి సహకరించిన ప్రజలకు జనసేన కృతజ్ఞతలు

## జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య



పాడేరు, జూన్ 24,ప్రభాతవార్త

రావణ కాష్టం నుండి విముక్తి ఆంధ్రప్రదేశ్‌కి కాపాడిన ప్రతి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి జనసేన పార్టీ పాడేరు, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య ధన్యవాదములు తెలిపారు. పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.గంగులయ్య మాట్లాడుతూ ముందుగా కూటమి ప్రభుత్వంనీ ఆశీర్వదించి, రావణ కాష్టం నుండి విముక్తి ఆంధ్రప్రదేశ్ కి కాపాడిన ప్రతి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్రం అంత ఒకవైపు ఉంటే గిరిజన ప్రాంతం ఒక వైపు ఉండడం ఆచర్యానికి గురి చేసిందని అరకు, పాడేరు, నియోజకవర్గ ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాలి అని, మేము మాటిస్తున్నం కచ్చితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాలు అన్ని సక్రమంగా అమలు జరిగే విధంగా మేము ముందుకు వెళ్తాం అని తెలిపారు. అలాగే మా ప్రియతమ నేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు సామాన్య ప్రజలకు న్యాయం జరగాలని, ఆ రోజు ఆయన ఏజెన్సీ గిరిజన నియోజకవర్గం పర్యటనలో, గిరిజనులు అనేక సమస్యల కోసంఅవేదన చెందుతున్నారని అనేక సార్లు నా దగ్గర చర్చించడం జరిగింది అని ఎవరు వేరే ఆలోచన పెట్టుకోకండి అని తప్పకుండా కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలిపారు. గిరిజన హక్కులు చట్టాలు కాపాడే విధంగా జివో నం.3 మీద గిరిజనులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి తెలియజేస్తాం అని వివరణ ఇచ్చారు. అలాగే అధికారులకు నిజాయితీగా పని చెయ్యాలనీ, మీకు ఎప్పటికీ కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాడేరు, అరకుపార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య, పాడేరు మండల అధ్యక్షులు నందోళి మురలీకృష్ణ, ఉపాధ్యక్షులు సీసాలి భూపాల్, ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, మండల నాయకులు ముదిలి సుబ్బారావు, కాకినాడ రూరల్ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, కార్యనిర్వహణ సభ్యులు వంపూరు సురేష్ పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్, మండలనాయకులు కుంచే దేవేంద్రప్రసాద్, సుర్ల సుమన్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మాసాడ భీమన్న, కార్యనిర్వహణ సభ్యులు. తాంగుల రమేష్, గౌరవ అధ్యక్షులు టీ.వి.రమణ, ప్రధాన కార్యదర్శి గొంది మురళీ, తల్లె త్రిమూర్తులు, కోటి, మండలనాయకులు, బీ.ప్రసాద్, సురేష్, పి.కొండబాబు, జి.మాడుగుల మండల యూత్ ప్రెసిడెంట్, మస్తాన్, వి.పవన్ కళ్యాణ్ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండ గురుకుల కళాశాలలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

గొలుగొండ, జూన్ 24, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా గొలుగొండ మండలం గొలుగొండ గురుకుల కళాశాలలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. గురుకుల పాఠశాలలో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి తదుపరి సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఆరవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు సంఖ్య ఎస్సీ23, ఎస్టీ,2, బీసీ1, ఓసి1 క్యాటగిరి వారిగా ఉన్నాయన్నారు. ఏడవ తరగతిలో ఎస్సీ14, ఎనిమిదవ తరగతిలో ఎస్సీ12, బీసీక్, ఓసి1, 9వ తరగతిలో ఎస్సీ 11 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పై క్యాటగిరిలో విద్యార్థులు ఈనెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు కళాశాలలో అందజేయాలన్నారు. అలాగే ఈనెల 28వ తేదీ ఉదయం 10గం.కు కళాశాలలోనే ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధిస్తే సీట్లు కేటాయింపు జరుగుతుందని విద్యార్థులు గమనించాలని అన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జతపరచాలని ప్రిన్సిపల్ రొట్టెల రామకృష్ణ తెలిపారు.

# అరకు ఎంపీగా హిందీలో ప్రమాణ స్వీకారం చేసిన డా.తనూజరాణి



అరకులోయ, జూన్ 24, ప్రభాతవార్త

భారత పార్లమెంట్ నందు సోమవారం అరకు పార్లమెంట్ సభ్యురాలిగా డా.గుమ్మ తనుజరాణి అనర్గళంగా రాష్ట్రీయ (హిందీ) మాధ్యమంలో సగౌరవంగా ఆదివాసి గిరిజన జాతి గర్వపడేలా ప్రమాణ స్వీకారం చేశా రు. ఇటీవల జరిగిన ఎన్నికలలో అరకు ఎంపీగా వైసిపి పార్టీ నుండి పోటీ చేసిన డా.గుమ్మ తనుజరాణి గెలుపొందని సంగతి విధితమే. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంటులో డా.తనూజ రాణి ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె ఫోన్‌లో విలేకరులతో మాట్లాడుతూ అరకు ఎంపీగా గెలిపించిన 7 నియోజకవర్గాల ప్రజలకు ఆమె తన కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ డా.తనూజరాణి తెలిపారు. ప్రజా సేవకై అంకితమైన తన మామ, అరకు మాజీ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ కోడలుగా, వైసిపి పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ సతీమణిగా, ఆదివాసి ముద్దుబిడ్డగా, మీ ఇంటి ఆడపడుచుగా మెరుగైన సేవలు అందిస్తానని ప్రజల హామీ ఇచ్చారు.

# పతకాలు సాధించిన నృత్య విద్యార్థులకు అభినందనలు

## విద్యార్థులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి : సౌత్ ఏసీపీ టి.త్రినాధ్



గాజువాక, జూన్ 24, ప్రభాతవార్త

విద్యార్థులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని, విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని విశాఖ సౌత్ ఏసీపీ టి.త్రినాధ్ అన్నారు. ఇటీవల నెల్లూరులో జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కాంపిటేషన్ నృత్య పోటీల్లో నృత్యనికేతన్ విద్యార్థులు 35మంది పాల్గొని కూచి పూడి నృత్యం చేశారు. ఈ పోటీల్లో మొత్తం 35మంది విన్నర్గా నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం టౌన్షిప్లో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఏసీపీ మాట్లాడుతూ చదువుతో పాటు ఇతర రంగాలపై విద్యార్థులు మక్కువ పెంచుకునే విధంగా తల్లిదండ్రులు ప్రొత్సాహించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. ప్రతిభ గల వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో డ్యాన్స్ టీచర్ కె.హైమావతి, ప్రతినిధులు అరుణా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో తిరుగుతూ మంచి చేయడానికి నాలో ఇంకా సత్తువ ఉంది : అవంతి

భీమునిపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి వైసిపి పార్టీ కార్యాలయంలో భీమిలి వైసిపి పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ 5ఏళ్ళు ప్రజలకు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూ పని సంక్షేమ పథకాలు అమలు చేశాం ప్రతీ రోజు ఏదో ఒక పథకాలు అమలుతో కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో ఉన్నాము. ప్రతీ పథకం ప్రజలకు ఎలాంటి లంచాలు లేకుండా నేరుగా అందించాం. వైసిపి ప్రభుత్వ పాలనలో బటన్ నొక్కి డబ్బులు అందించాం అన్నారే గాని డబ్బులు తిన్నారు ఎవరూ అనలేదు. ఏ రంగంలో నైనా గెలుపు ఓటములు సహజం ఓటమికి కుంగిపోకుండా ఎలాంటి నిరుత్సాహం చెంద కుండా మీరంతా కృషి పట్టుదలతో పార్టీ తొలినాళ్ళలో ఏవిధంగా పని చేసారో అదే విధంగా పార్టీని మరల అధికారంలోకి తీసుకు రావటానాకి పని చేయాలని, అలాగే భీమిలి నియోజకవర్గంలో ప్రతీ నాయకుడుకి కార్య కర్తకి ఏ విషయంలో నైనా అండగా ఉంటానని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేత కార్యాచరణ ఉంటుందని, గత ఎన్నికలలో మీరంతా మీవంతుగా కష్టపడి చేశారని భీమిలి నియోజక వర్గం నుంచి ప్రజలకు చేరువుగా ఉంటానని నాయకులు కార్యకర్తలు అభిమానులు ధైర్యంగా సమిష్టిగా ఉండాలని మన అందరి సమిష్టి లక్ష్యం వైసిపి పార్టీ బలోపేతం గెలుపే అని మాట్లాడారు. ఈ సమావేశంలో మూడు మండలాల జీవిఎంసి వార్డుల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 72 వినతులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 72 వినతులు వచ్చాయని జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మతో పాటుగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, హాజరై ప్రజల నుండి అర్జీలను, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 72 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా రెండవ జోన్‌కు 06, 3వ జోన్‌కు 18, నాలుగవ జోన్‌కు 05, 5వ జోన్‌కు 12, ఆరవ జోనుకు 16, ఏడవ జోన్‌కు 01, 8వ జోన్‌కు 06, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 08 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 05, రెవెన్యూ విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 36, ఇంజనీరింగు విభాగమునకు 22, యుసిడి విభాగానికి 02 కలిపి మొత్తంగా 72 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (డెవలప్ మెంట్) కె.ఎస్.విశ్వనాధన్, డా.వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసి రావు, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానరు సురేష్‌కుమార్, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, ఎఫ్.ఎ అండ్ ఎ.ఓ మల్లికాంబ, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, సెక్రటరీ పి.నల్లన్నయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావు, యుసిడి పి.ఒ డి.లక్ష్మి, డిపిఓ చంద్రిక, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు, సివిఒ డా.ఎన్.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, కార్యనిర్వాహక ఇంజనీర్లు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తగరపువలసలో పబ్లిక్‌కు ట్రాఫిక్‌పై అవగాహన : ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్. చిరంజీవి రావు



భీమునిపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు భీమునిపట్నం మండలం తగరపువలసలో ట్రాఫిక్ పోలీస్ వారిచే ప్రత్యేకంగా సుప్రో క్యారేజ్ వ్యాన్ ఎల్ఈడి స్క్రీన్‌పై ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన నిమిత్తం గతంలో విశాఖపట్నం సిటీ పరిదిలో జరిగిన రోడ్డు ప్రమాదాలను స్క్రీన్‌పై చూపించి తదుపరి అటువంటి ప్రమాదాలు మరలా జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగించడం మైనది.

# అధికారులు, ప్రజల కోలాహలం నడుమ సందడిగా ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక : పి.జి.ఆర్.ఎస్

విశాఖపట్నం, జూన్24, ప్రభాతవార్త

నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహిస్తున్న తొలి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు నడుచుకోవాలని ప్రజా ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రజా వినతుల కార్యక్రమానికి విచ్చేసిన కె.మయూర్ అశోక్‌కు ఆత్మీయ స్వాగతం పలికి కరతాళ ధ్వనులతో అభినందనలు జిల్లా అధికారులు తెలిపారు. ప్రజల నుంచి ఇన్‌చార్జి కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, జీవీఎంసీ ఏడిసి వర్మ, ఆర్.డి.ఓ. హుస్సేన్ సాహెబ్, పోలీస్ అధికారులు వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 66 ఫిర్యాదులు




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 66 ఫిర్యా దులు వచ్చాయని పేర్కొన్నారు. సోమవారం పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆధ్వర్యంలోని జాయింట్ కమీషనర్ కే.ఫక్కీరప్ప, డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) బి.లక్ష్మీ నారాయణ, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకట రత్నం, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) ఎం.సత్తిబాబు, ఏ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కే.రాజు, నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 66 ఫిర్యాదులు వచ్చాయి. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం : కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించి విశాఖ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు, కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని జివిఎంసి కమీషనర్ సిఎం.సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. సోమ వారం ఆయన క్యాంపు కార్యా లయం నుండి జివిఎంసికి సైకిల్ పై చేరుకొని అందరికీ స్ఫూర్తినిచ్చారు. కమీషనర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా, కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణ యం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా నగరంలో పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనపరమైన చర్యలు నిత్యం చేపడు తుందన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల యాజమాన్యం, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రిం చవచ్చునని, ఆ దిశగా నగర అభివృద్ధికి అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# క్లాక్ టవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

నగర సుందరీకరణలో భాగంగా జగదాంబ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన క్లాక్ టవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫోకస్ లైటింగ్ ఏర్పాటు చేసి అందంగా తిర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నాలుగవ జోన్ పరిధిలోని జగదాంబ జంక్షన్ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్ మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతో పేరున్న జగదాంబ జంక్షన్ కూడలి అభివృద్ధి చేయడం జరుగుతుందని అందులో భాగంగా జగదాంబ జంక్షన్ వద్ద సుందరమైన ఆకృతులతో క్లాక్ టవర్‌ను ఏర్పాటు చేసి, ప్రతి గంట సమయానికి క్లాక్ నుండి గంటల శబ్దం వచ్చేటట్లు ఏర్పాటు చేయడమైనదన్నారు. రాత్రి వేళలలో కూడా అందంగా ఉండేటట్లుగా క్లాక్ టవర్ పై కాంతి పడే విధంగా అన్ని వైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఆ ప్రాగణంలో అందమైన మొక్కలతో, పచ్చదనంతో, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివైడర్ సెంటర్ మీడియన్‌లో అందమైన మొక్కలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణా చర్యలు చేపట్టాలని, అలాగే జగదాంబ జంక్షన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని పర్యవేక్షక ఇంజనీరు వినయ్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం అంతటా పరిశీలించి గ్యాలరీ పెయింటింగ్ అద్భుతంగా ఉందని కొనియాడారు. స్టేడియం గ్రౌండ్లో గుంతలు లేకుండా గ్రౌండ్ సమాంతరంగా ఉండేలా గ్రౌండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రాంగణంలో టెన్నిస్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, కరాటే, జిమ్ మొదలైన కోర్టులను త్వరతగతిన పూర్తి చేయాలని స్టేడియం బయట గ్రీనరీ పెంపొందించడంతోపాటు నీడనిచ్చే గ్రాస్ ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజును కమీషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ ప్రసాదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు సుబ్బారావు, సంతోషి, ఏసీపి ఝాన్సీ, టిపిఓ వినయ్ ప్రసాద్, హార్టికల్చరల్ అధికారి అర్చన తదితరులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టం ఉల్లంఘన

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు జరపడంతో భవిష్యత్తు ప్రమాదాన్ని సూచిస్తున్నప్పటికీ పలువురు నిర్ల క్ష్యం వహిస్తున్నారు. వాల్టా చట్టాన్ని పక్కాగా అమలు చేస్తున్నామంటూ పాలకులు, అధికారులు ప్రచారం చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. విశాఖ జిల్లాలో పలువురు ఇష్టారీతిగా బోర్ల తవ్వకాలు జరిపి దర్జాగా నీటిని తోడి అమ్ముకుంటున్నారు. ఫలితంగా వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతోంది. విశాఖ జిల్లా, భీమిలి నియోజకవర్గం, కాపులుప్పాడ రెవెన్యూ పరిధిలో వాటర్ మాఫియా విచ్చలవిడిగా నీటిని హేచరీస్ ఇతర వ్యాపార సంస్థలకు విక్రయిస్తున్నారు.

## నిబంధనలు గాలికి...

పక్కాగా రూపొందించిన వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతోంది. నిబంధనల ప్రకారం ఒక బోరు తవ్వాలంటే ముందుగా సంబంధిత మండల తహశీల్దార్ వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, భూగర్భ జల శాఖ అధికారులను సంప్ర దించి అనుమతులు తీసుకున్న తర్వాత బోరు తవ్వాల్సి ఉంటున్నప్పటికీ అమలుకావడం లేదు. ఎడా పెడా బోర్లు వేయడం వల్ల వాల్టా ఉల్లం ఘనకు గురవుతోంది. విశాఖ జిల్లాలోని, జీవీఎంసీ జోన్-1, కాపులుప్పాడ రెవెన్యూ పరిధిలోని తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఎక్కడిపడితే అక్కడ బోర్లను వేసి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా అమ్మడుకొంటున్న వాళ్ళు చాల మందే ఉన్నారు. అయినప్పటికీ సంభందిత రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. వాటర్ మాఫియా అనధికారికంగా బోర్లను వేసి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా తరలించి రోజుకి లక్షల్లోనే వ్యాపారం జరుపుతున్నారు. అధికారులు సైతం అక్ర మార్కులకు సహకరిస్తుండడంతో నీటి వ్యాపారులు చట్టాలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా నీటిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో జరుగుతున్న నీటి దందా కోసం సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ మౌనం వహించడం వలన వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతుంది.

## వాల్టా చట్టాన్ని అమలు చేసేదెవరూ...

నీరు, భూమి, వృక్షాల సంరక్షణకు రూపొందించిన ప్రత్యేక చట్టాన్ని పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత సంభందిత అధికారులపై ఉంది. కానీ వాటర్ ల్యాండ్ ట్రీస్ ఆక్ట్ (వాల్టా)గా రూపొందించిన చట్టాన్ని పట్టించుకోవడం లేదు. ఈ చట్టం బోరు బావులకు సంబంధించిన అనేక నిబంధనలను తయారు చేసింది. ఎవరైనా సరే బోరు బావి తవ్వుకోవాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. సర్వే నంబరు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది బోరు వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తారు. తదుపరి ఆ అప్లికేషన్‌ను భూగర్భ జల వనరుల శాఖకు పంపుతారు. అక్కడి టెక్నికల్ అధికారి సర్వే చేసి ఆ ప్రాంతంలో నీరు పడుతాయని ధృవీకరిస్తే అప్పుడు బోరు వేసుకోవడానికి అనుమతినిస్తారు. ఒక వేళ బావిలో నీరు పడకపోతే ఆ బావిని పూర్తిగా పూడ్చివేయాలి. ఇంత పకడ్బందీగా వాల్టా చట్టం రూపొందించినప్పటికీ పలువురు పట్టించుకోవడం లేదు. దీంతో ఎక్కడపడితే అక్కడ అనధికారికంగా బోర్లను తవ్వి నీటి అమ్ముకొనే మాఫియాలు ఎక్కువయ్యారు.

# జగన్నాథ స్వామి రథోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త



మెయిన్ రోడ్లోని శ్రీజగన్నాధ స్వామి వారి దేవస్థానంలో వచ్చే ఎల 6వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగు జగన్నాధస్వామి వారి రధోత్సవాల గోడపత్రికను విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆవిష్కరించారు సోమవారం ఉదయం ఆయన దేవస్ధానం ను సందర్శించి శ్రీజగన్నాధస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య ఎమ్మెల్యేకు అంతకు ముందు ఘణంగా స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. ఈసందర్భంగా ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించాక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీజగన్నాధస్వామి రధోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని ఈవో రాజగోపాల్ రెడ్డిని సూచించారు. అన్నివర్గాల సహకారంతో రథయాత్రను శోభాయమానంగా నిర్వహించాలని తెలిపారు అన్ని సదుపాయాలు భక్తులకు కల్పించాలని ఎటువంటి అసౌకర్యం కలగ కుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి రాజు గోపాల్‌రెడ్డి ఆలయ అర్చకులు జగన్నాధాచార్యులు యేడిద సురేష్, 36వ వార్డు జనసేన అధ్యక్షులు శ్రీనివాస్ కేదారి లక్ష్మీ మజ్జిత్రినాధ్ గొడి నరసింహాచారి కొనాడ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత సందేశాలపై అప్రమత్తత

**-హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ హెచ్చరిక**

అల్లిపురం, జూన్ 24, ప్రభాతవార్త

తమ సంస్థ ను అధికారులను అనుకరిస్తూ మభ్యపెట్టే నకిలీ వాట్సాప్ గ్రూప్‌లు మోసాలకు పాల్పడుతున్న ఉదంతాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కస్టమర్లకు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సూచిస్తోంది ఇలాంటి విషయాల్లో అత్యంత జాగ్రత్త వహించాలని సంస్థ పేర్కొంది. అలాగే ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ స్టాక్ మార్కెట్లో సూచనాత్మకంగా కచ్చితమైన రాబడులు ఇప్పిస్తామంటూ ఆఫర్ చేసే స్కీములు లేదా ప్రోడక్టులను సబ్‌స్క్రైబ్ చేయొద్దని ఇలాంటివన్నీ చట్ట విరుద్ధమని పేర్కొంది. అనుబంధ కంపెనీగాను దిగ్గజబ్రోకింగ్ కంపెనీగాను హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ లిమిటెడ్ కార్యకలాపాలు సాగిస్తోంది. తాఆము ఎన్నడూ చూజర్ ఐడీ పాస్‌వర్డ్ వంటి ట్రేడింగ్ క్రెడెన్షియల్స్ కోసం అడగమని కస్టమర్లుకు తెలియజేస్తోంది ఇన్వెస్టర్లు మోసపూరిత లావాదేవీల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించడం చాలా ముఖ్యం పూర్తి అధ్యయనం చేసి , విశ్వసనీయ సమాచారం ఆధారంగానే పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవాలి హెచ్‌డిఎఫ్‌సీ సెక్యూరిటీస్ నుంచి వచ్చినట్లుగా కనిపించే కమ్యూనికేషన్ ప్రామాణికతను ఎల్లప్పుడు ధృవీకరించుకోవాలి మా అధికారిక మాధ్యమాల ద్వారా మాత్రమే లావాదేవీలు జరిపేలా జాగ్రత్తలు తీసుకోవాలి అని సీడీవో సీవోవో సందీప్ భరద్వాజ్ తెలిపారు.

# దేశంలోనే అగ్రగామిగా విశాఖ పోర్టు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

విశాఖ పోర్ట్ సముద్ర ఉత్పత్తుల రవాణాలో భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2024ఆర్ధిక సంవత్సరం లో 17,983.99 కోట్ల విలువచేసే 3,14,199 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణాలో విశాఖ పోర్ట్ దేశంలోనే నంబర్ 1పోర్ట్ గా నిలిచింది విశాఖపోర్టు తరువాత జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ఆధారిటీ 6,395.70 కోట్ల విలువైన 2,40,253 టన్నుల సముద్ర ఆహారాన్ని రవాణా చేసి రెండవ స్దానంలో నిలిచింది కొచ్చిన పోర్టు 6,120కోట్ల విలువచేసే 1,81,400టన్నులు సముద్ర ఆహారాన్ని రవాణా చేసి మూడవ స్థానంలో నిలిచింది. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 60,523.89కోట్ల విలువచేసే 17,81,602 టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసి సరికొత్త రికార్డు ను సృష్టించింది. ప్రధాన ఎగుమతి గమ్యస్దానంల్లో విదేశీ డిమాండ్ లో సవాళ్లు ఎదురైనా మన దేశం ఆ సవాళ్లను అధిగమించి నూతన రికార్డులను నెలకొల్పింది 132దేశాలకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసింది ఇందులో అమెరికా చైనా ప్రధాన కారణం ఒడిషా నుంచి సముద్ర ఉత్పత్తులను విశాఖ పోర్టు నుంచి ఎగుమతి చేయడం కూడా పోర్టు మొదటి స్దానంలో నిలబడానికి మరో ముఖ్య కారణం. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో దేశంలోనే విశాఖ పోర్ట్ ప్రధామ స్థానంలో నిలబడం పోర్టు యొక్క పనితీరుకు అద్ద పట్టడంతో పాటు పోర్ట్ ప్రాధాన్యతను తెలియజేస్తుంది దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సముద్ర ఉత్పత్తుల్ల పరిశ్రమ ప్రాధాన్యత ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

# విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

అనందపురం, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని గంభీరం ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. గంభీరం పంచాయితీ కార్యదర్శి కె.చలపతిరావు తన సొంత డబ్బులతో సమకూర్చిన నోట్ పుస్తకాలను 55మంది విద్యార్థులకు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థులు పాఠశాలో సౌకర్యాలు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధిం చాలని కోరారు. హెచ్ఎంయు వివిప్రసాద్ ఉపాధ్యయులు రామకృష్ణ వరలక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్క్‌ప్లేస్‌లో ఒకటిగా కీర్తిలాల్

ఆరిలోవ, జూన్‌క్ష 24, ప్రభాతవార్త



టీమ్ మార్క్స్ మెన్ వారు ఎంప్లాయి సెంట్రిసిటి, సంస్థాగత ప్రయోజనాలు, ంట్రాప్రెనీ రియల్ పర్యావరణ వ్యవస్థ, పనిపట్ల సమ్రత, వైవిధ్యత సమానత్వం, రివార్డులు, సామాజిక సమస్వ యము వంటి అంశాలు ప్రామా ణిక తగా నిర్వహించిన సమగ్ర పరిశోధన ప్రేరణతో 2024-25 ఏడాదికు అత్యంత ప్రాధాన్య తమైన వర్క్‌ప్లేస్ లలో ఒకటిగా కీర్తిలాల్ కాళిదాస్ జ్యువలర్స్‌కు అవార్డుకు ఎంపిక చేశారని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇటీవల డిల్లీలో జరిగిన కార్యక్రమంలో సంస్థ సహ-వ్యవస్థాపకులు సీఈఓ రాజేష్ ఖుబ్ చాందిని సహా-వ్యస్తాపకులు శరద్ గుప్తాతో కలిసి జయప్రద, మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిలాల్స్ రిటైల్ సేల్స్ అండ్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ ముత్తుకుమార్ ఈ పురస్కారను ప్రదానం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఆనందపురం, జూన్ 24, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రజా సమ స్యల పరిష్కార వేదికకు వచ్చే అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆనందపురం తహ సీల్దార్ హేమంత్ కుమార్ చెప్పారు. ఆయన సోమ వారం తన కార్యాల యంలో ప్రజల నుంచి వివిధ సమ స్యలపై వినతి పత్రాలను స్వీకరిం చారు. ఈసందర్భంగా ఆయనమా ట్లాడుతూ గిడిజాల నుంచి కాలనీకి పట్టా మంజూరు చేయాలని కోరాడ శంకర్ అనే వ్యక్తి వినతిని ఇచ్చారని చెప్పారు అలాగే జీవస్ అగ్ర హారం నుంచి చంద్రయ్య అనేరైతు ఇప్ప టికే ఉన్న తన పాస్ బుక్ లో తన మిగతా భూమిని నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేవారన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ హేమంత్ కుమార్ ఈసందర్భంగా తెలిపారు.

# రద్దుచేసిన రైళ్లలో కొన్ని పునరుద్ధరణ

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

విజయవాడ డివిజన్‌లో ఆధునికీకరణ పనుల కారణంగా రద్దుచేసిన రైళ్ళలో కొన్నింటిని దక్షిణ మధ్య రైల్వే పునరుద్దరించింది. జన్మభూమి, విజయవాడ-కాకినాడ పోర్టు రైళ్ళను ప్రయాణీకులకు మళ్ళీ అందుబాటులోకి తీసుకొచ్చింది. నిడదవోలు-కడియం మధ్య ఆధునికీకరణ పనుల కారణంగా ఈనెల 23 నుంచి ఆగస్టు 11 వరకు పలు రైళ్ళను ఇటీవల రద్దుచేసిన సంగతి తెలిసిందే. కుల నుంచి ఆందోళన వ్యక్తమయ్యింది. దీంతో జన్మభూమిని యధావిధిగా నడపనున్నట్టు రైల్వే ప్రకటించింది.

పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు

# వైసిపి శ్రేణుల ఘన స్వాగతం

**-పాడేరులో విజయోత్సవ ర్యాలీ- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**



పాడేరు,జూన్24,ప్రభాతవార్త:

రాష్ట్ర అసెంబ్లీ లో పాడేరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా పాడేరు నియోజకవర్గం కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు వైసిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు,పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పాడేరు తొలిసారిగా వస్తుండటంతో అమ్మవారి పాదాల నుంచి పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ముందుగా అమ్మవారి పాదాల వద్ద పార్టీ శ్రేణులు పూలదండలతో పూల బొకెలను ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు అందజేసి ఘంగా స్వాగతంపలికారు.పాదాలను ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు తన భార్య శివరత్నంతో కలిసి దర్శించుకున్నారు.అక్కడ నుంచి పాదాల నుంచి పాడేరు వరకూ ఓపెన్ టాప్ వాహనంపై భారీ ర్యాలీగా వచ్చారు.ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు పూలదండలు వేసి పూలబొకెలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అక్కడ నుంచి ద్విచక్రవాహనాలతో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు నక్కలపుట్టు జంక్షన్ వద్ద జరుగుతున్న శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాల్లో భాగంగా సతకంపట్టు వద్ద కొలువుదీరి ఉన్న అమ్మవారి నిదర్శించుకుకోవడానికి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు వెళ్లగా తిలకందిద్ది మారతులు పట్టి ఘనంగా అక్కడ మహిళలు ఘనంగ ఖస్వాగతం పలికారు.అమ్మవారి దర్శినం అనంతరం భారీ వాహనాలతో విజయొత్సవ ర్యాలీ నిర్వహిస్తూ పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.దీంతో ఆలయ ప్రధాన అర్యకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు శివరత్నం దంపతులను గర్బగుడిలోకి తీసుకువెళ్లి వారి పేరిట ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేసారు. అనంతరం ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించి తొలిసారి అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,యాదగిరి శ్రీనవాస్,ఉప్పల వెంకటరత్నం,శివరాత్రి శ్రీనివాస్,ఇందల శ్రీను తదితరులు ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి ఆలయం నుంచి విజయోత్సవ ర్యాలీ ని ప్రారంభించి అంబేద్కర్ జంక్షన్‌కు చేరుకుని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి,అలాగే స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విజయోత్సవ ర్యాలీ సినాయాహాలు మీదుగా ఆర్టీసి కాంపెక్లక్సు వరకూ నిర్వహించి అక్కడ నుంచి ఈ ర్యాలీని విఆర్ ఫంక్షన్ హాలు వరకూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్నదొర,కూడా సురేష్‌కుమార్,సత్యనారాయణ,కూడా సుబ్రమణ్యం,టౌన్ ప్రెసిడెంట్ రాంబాబు,కూడి చిట్టిబాబు,తమర్బ ప్రసాదనాయుడరు,మినుములుకన్నా పాత్రుడు,బసవన్నదొర,గిడ్డి విజయలక్ష్మి,పాంగి సత్తిబాబు,సర్పంచ్ వంతాల రాంబాబు,పాంగి సత్తిబాబు,పాంగి నాగరాజు,బూరా మహేష్,ధశమూర్తి, లింగమూర్తి, సూరి బాబు, ఎంపిటిసిలు, సర్పంచులు ఎంపిటిసిలు,చింతపల్లి ఎంపిపి అనూదేవి,వివిద మండలాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉల్లి మంట... టమాటాతో తంట..

**- పెరిగిన ధరలతో అల్లాడుతున్న నగర వాసులు ...**

**- టమాటా రూ. 80 , ఉల్లి రూ. 60కి చేరిక**

**- దిగుమతులు తగ్గడమే కారణం : హార్టికల్చర్ ఏడి కె.ఎస్. రెడ్డి**

జ్ఞానాపురం , జూన్ 24 , ప్రభాతవార్త



ఉల్లి కంటతడిపెడుతోంది. రుచిక రంగా తినాలంటే ఉండే టమాటా కొనలేకున్నాం. నగరంలో టమాటా రూ. 80 రూపా యలకు చేరింది. ఉల్లి రూ. 40 నుంచి 60 దర పలుకు తుంది. టమాటా గత మూడు రోజులుగా రూ. 60 నుంచి పరుగులు పెడుతూ వందకు చేరువయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌కు మహా రాష్ట్ర, బెంగు ళూర్‌ల నుంచి ఉల్లి, టమోటాలు దిగు మతి తగ్గడంతో నగ రంలో వీటి కొరత పెరిగింది. నగరంలో అన్ని తిను బండారాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. హోటళ్లు, రోడ్డు బయట విక్రయాలన్నీ కూడా దరలు పెంపు చేసేశారు. రుచికరంగా తినాలంటే ఉల్లి, టమాటా లేకుండా వండలేని పరిస్థితి. దీంతో ఎంత రేటున్నా కొంటున్నామని మహిళలు చెబుతున్నారు. హోల్‌సేల్ మార్కెట్ దరల కంటే బయట మార్కెట్ దరలు మరింతగా పెరిగాయి. జిల్లా యంత్రాంగం పెరుగుతున్న ధరలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఉల్లి, టమాటా పంటలు లేకపోవడంతో స్థానిక దిగుమతి లేకుండా పోయింది. ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న సరకు నగర అవసరాలు తీర్చలేని పరిస్థితి. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో కూడా పంటలు దిగుమతి అనుకున్నంత లేకపోవడంతో అక్కడి అవసరాలు మినహా మనకు వస్తున్నట్టు హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులు చెబుతున్నారు. లారీల నుంచి వచ్చే టమాటా సగం తగ్గడం, వస్తున్న టమాటా దరలు కూడా ఎక్కువగా ఉండటంతో జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్‌లో కూడా ధరలు ఆకాశానికి అంటేలా పరిస్తితి మారిందని వర్తకులు చెబుతున్నారు. హోల్‌సేల్‌లోనే ధరలు ఇంతలా ఉంటే రైతు బజార్‌లలో కూడా ఇవే ధరలు కొనసాగు తున్నాయి. బయట మార్కెట్‌లో టమాటా వంద రూపాలయే విక్రయాలు సాగిస్తున్నారు. నాసిరకం ఉల్లి రూ. 40కు పైగానే అమ్ముడవుతోంది.

# అప్పన్న స్వామివారి గిరి ప్రదక్షిణ విజయవంతం చేద్దాం

సింహాచలం జూన్24 ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహాలక్ష్మినృసింహాస్వామివారి దేవస్థానం లో జూలై 20న జరిగే గిరి ప్రదక్షిణ విజయవంతం చేయాలని ఈవో శ్రీనివాస్‌మూర్తి పిలుపునిచ్చారు.స్వామివారి సింహగిరి ప్రదక్షిణకులక్షలాది మంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఈ నేపథ్యంలోనే భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలకు సంబందించి సోమవారము అర్చకస్వాములు ఆలయం అధికారులతో ఈఓ కార్యాలయంలో వివిధ విభాగాలు ఉన్నతాధికారులతో ఈఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సింహగిరి ప్రదక్షిణ 32 కిలోమీటర్లు పొడవునా కాలినడకన నగరమంతా జరగనున్నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యాం లేకుండా సంబందిత జివిఎంసి ,పోలీస్ ,వైద్య విభాగంతో పాటు దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ప్రతి ఒక్కరు తమ వంతు చేయూతను అందుచే విధముగా చర్యలు తీసుకోవాలని అధికారలు తెలియజేశారు. 20 తేదిన మధ్యాహ్నం 4.00 గంటలకు కోండ దిగువన దేవస్థానం తోలిపావంచావద్ద స్వామి పుష్పరధం ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో స్ధానాచార్యులు ప్రధాన పురోహితులు అర్చకస్వాములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆలయ సహయ కార్యనిర్వహణధికారులు పర్యవేక్షణ అధికారులు డిఈలు ,ఏఈలు పాల్గొన్నారు. ఏర్పాట్లు పై పూర్తిస్థాయిలో శాసనసభ్యులు కలెక్టర్ వివిధ విభాగాలు అధికారులతో సమన్వయ సమావేశంలో చర్చిస్తామన్నారు. అనంతరం ట్రాఫిక్ విభాగం పోలీసులు ,అధికారలు తో సమన్వయ సమావేశంలో చర్చిస్తామన్నారు. అనంతరం ట్రాఫిక్ విభాగం పోలీసులు ,అధికారలు కలిసి 32 కిలోమీటర్లు రహదారిని పరిశీలిస్తామన్నారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా జూలై 20 తేదిన సింహగిరి కి వచ్చే భక్తులకు రాత్రి 10 గంటలకు వరకు దర్శనము ఇస్తామని అన్నారు. 21న సాయంత్రం 4 గంటలు వరకు దర్శనాలు లభిస్తాయన్నారు. కోండ దిగువన తోలి పావంచ నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షణ ఉత్సవం పాతఅడవివరం ,ముడసర్లోవ ,హనుమంతువాక ,జోడుగ్ల పాలెం ప్రాంతాల మీదుగా సింహాచలం చేరుకుంటుందని తెలియజేశారు. గిరి ప్రదక్షణ ఏర్పాట్లుకు సంబంధించిన వివరాలను పోలీస్ విభాగానికి చెందిన క్రైమ్ ,ట్రాఫిక్ ఎసిపి లె కంచరపాలెం గోపాలపట్నం ,సిఐలు ఇతర ఉన్నతాధికారలు ,ఇతర విభాగాల అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని తెలిపారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు ,రాంబాబు, సహయ కార్యనిర్వహన అధికారలు రమణమూర్తి ,ఆనంద్ కుమార్ ,రాజేంద్రకుమార్ ,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ద్వేషపూరిత ప్రసంగాలు జాతి సమైఖ్యతకు విఘాతం


జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త

ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది ఈనెల 18వ తేదీన అంతర్జాతీయ ద్వేషపూరిత రపసంగాల వ్యతి రేకదినంగా పాటిస్తూ సభ్యదేశాలు సమావేశాలు నిర్వ హించి ప్రజలను జాగృతం చేయడం జరుగు తుంది. దీనిలో భాగంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ ,ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిఈజియస్ ఫ్రీడమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారండాక్టర్ బుల్ల య్యకళాశాల ప్రాంగణంలో గల గాంధీసెంటర్‌హాల్లో ప్రత్యేక సమావేశంను సంస్థచైర్మన్ నరవప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా సర్వమత ప్రార్థన నిర్వహించారు. నరవప్రకాశరావు సంస్థ ఆశయాలను వివరించారు. ప్రతిఒక్కరు శాంతిని కోరుకుం టారుకాని, కొంత మంది మతపెద్దలు రాజకీయ నాయకులు, సతమ స్వార్థంకోసం ప్రజలలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నంగా ప్రసంగాలు చేస్తారని వీరిపట్ల అప్ర మత్తంగా ఉండాలని ముఖ్యంగా యువతను జాగృతం చేయడం మనందరి భాధ్యతన్నారు. ఈ సమా వేశంలో ముఖ్యవక్తలు ఎయు మాజీ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు,ఎయు మాజీ ఆచార్య లు కె.రవి,జి.పద్దయ్య, డాక్టర్ డి.వి.సూర్యారావు, బ్రమ్మ కుమారి, రమా మాట్లాడుతూ ఇటీవల ద్వేషప్రసంగాలు పెరుగుతున్నాయని, ఆవిధంగా శాంతికి భంగం కలిగి జాతి సమాఖ్యతకు భంగం కలుగుతున్నదని,ఈ స్థితిని విద్యాధికులు ఖండించాలన్నారు.ఈ సమావేశంలో అబ్దుత్ మున్నార్, హుస్సేన్, చాట్ల బాబురావురెడ్డి, డాక్టర్ కె.సత్యమూర్తి,డాక్టర్ గౌరీ శంకర్, డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు

# క్యాబినెట్ నిర్ణయాలివే...

**- ఐదు ఫైళ్లకు ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రివర్గం**



1)రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీ

2) ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు

3) వృద్ధాప్య, వితంతు పెన్షన్లు రూ.4 వేలకు పెంపు

4)యువత నైపుణ్య గణన

5) అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.

# కృత్రిమ మేధస్సుపై ఉపాధి అవకాశాల కోసం 'ఎఐ సాఫ్ట్' ప్రారంభం

జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త



నగరానికి చెందిన ప్రముఖ సంస్థ డిజిటల్ వీడియోస్ వారి నిర్వహణలో డా.మణిభూషణ్ సారథ్యంఒ యువ పారిశ్రామిక వేత్త ఆదిత్య భూషణ్ సమర్ప ణలో ఈ రోజు స్థానిక అంబికాస్ గ్రాండ్ హోటల్‌లో కోర్ టీం మీట్ అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వాస్తు బ్రహ్మ జ్యోతిష్యరత్న భూషణ్ డాక్టర్ నారాయణమూర్తి పటా న్నయక్ మరియు ప్రజాపిత బ్రహ్మకుమారి రామేశ్వరి అక్కయ్యగార్ల చేతుల మీదుగా ప్రముఖుల సమక్షంలో సాఫ్ట్వేర్ కంపెనీలోగోను ఆవిష్కరించారు. కృత్రిమ మేధస్సు పై ఉపాధి అవకాశాలు కోసం 'ఎఐ సాఫ్ట్' బ్రాండ్‌ను ప్రారం భించారు. ఫ్యూచర్ బ్రైన్స్ అనే నినాదంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలను ప్రతి ఒక్కరికి ఈ 'ఎఐ సాఫ్ట్ ' ద్వారా అందుబాటులోకి తెస్తున్నామని సంస్థ అధినేత ఫౌండర్ డా.మనిభూషణ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో క్రత్రిమ మేధస్సు అన్ని రంగాల్లో విస్తరిస్తుందన్నారుఎన్నో ఉపాధి అవకాశాలు ఎఐ ద్వారా పొందవచ్చుఅన్నారు. ఎవరైనా ఉపాధి అవకావాల అనుకుంటే సెల్:9848418582 ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చని విశాఖ నుండి యావత్ భారతదేశం అంతాఈ సేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

# ఎవాస్ 'ఘర్ ధడక్నేగో' కాంపెయిన్ ప్రారంభం

జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ నిర్మాణ సామగ్రి కంపెనీ ఇన్‌ఫ్రా మార్కెట్, తన డెరక్ట్-టు-కన్స్యూమర్‌ఖ (డి 2 సి) బ్రాండ్ 'ఘర్ ధ డకె న్దో' కాంపెయిన్ ప్రారంభించిందని ఇన్‌ఫ్రామార్కెట్ సహ వ్యవస్థాపకులు ఆదిత్య షర్మ తెలిపారు. ఇల్లు అనేది కేవలం భౌతికమైన స్థలం మాత్రమే కాదని, అది మన గుర్తింపుని ప్రతిఫలిస్తుందన్న ఆలోచనని నమ్ముతామన్నారు. మనుషులు ఇళ్ళతో పెంచుకునే సంబంధాన్ని మా కాంపెయిన్ వేడుక చేస్తుందన్నారు.

కలల నివాసాన్ని నిర్మించుకోవడానికి ఎవాస్ శ్వాసనీయ భాగస్వా మిగా నిలుస్తుందని తెలిపారు. గృహిణులు, గృహాల మధ్య వేళ్ళూనుకున్న బలమైన సంబంధాన్ని గుర్తిం స్తుందన్నారు. మనలాగే మన ఇల్లు కూడా శ్వాసిస్తాయి,జీవిస్తాయి అన్న వాస్తవాన్ని ఈ కాంపెయిన్ వేడుక చేస్తుందన్నారు. మనకెంతో ఇష్టమైన కుటుంబ సభ్యులపట్ల చూపించే సంరక్షణ, ఇంటిని కూడా చూసుకోవాలన్న ఆలోచన లక్ష్యంగానే ఇది సాగుతుందని తెలిపారు.


వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, SAGA MALLIKHARJUNA RAO** S/O SAGA BASAVESWARA RAO, R/O 36-76-7, REDDY KANCHARAPALEM, VIZAG, changing my name from SAGA MALLIKHARJUNA RAO to SAGA MALLIKARJUNA RAO S/O SAGA BASAVESWARA RAO henceforth being called as **SAGA MALLIKARJUNA RAO** for all purposes. **(Ro.No.12368)**

★ **I, BUXA MARIYA SAIFY** W/O BUXA SAIFEE KURBAN HUSSAIN R/O FNO.201, SAI KAILASH APTS., MUBARAK COLONY, YENDADA, VIZAG, changing my name from BUXA MARIYA SAIFY to MARIYA SAIFEE W/O BUXA SAIFEE KURBAN HUSSAIN henceforth being called as **MARIYA SAIFEE** for all purposes. **(Ro.No.12371)**

★ **I, TABHA ALAFIYA ALIASGAR** W/O ALIASGAR ABBAS TABHA, R/O 3-77/10, MUBARAK COLONY, YENDADA, VIZAG, changing my name from TABHA ALAFIYA ALIASGAR to ALAFIYA MUSTAFA MARFATIA W/O ALIASGAR ABBAS TABHA henceforth being called as **ALAFIYA MUSTAFA MARFATIA** for all purposes. **(Ro.No.12454)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA/1338/2023**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993**

**SBI (SARB BRANCH), Visakhapatnam, Represent by it's Chief Manager**

**VS**

**Yalamanchili Laxman Rao**

To

**D1: Yalamanchili Laxman Rao,** S/o. Kumar, Flat No.522, M.K. Grand Apartments, Sheelanagar, Visakhapatnam - 530012. **Also at:** D.No.12-88/1, Balaji Nagar, Old Dairy Farm, Visakhapatnam - 530040. **Also at:** # Flat No.403, 4th Floor, Block-6, Plot No.134, "Nature View Towers", Chodapalem Village, Atchutapuram Mandal, Visakhapatnam. **Also at: Yalamanchili Laxman Rao,** S/o. Kumar, Star Zen Hospital & Diagnostics, Lucky Star Enterprises, Yelamanchili Road, Beside Syndicat Bank.

**SUMMONS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA/1338/2023** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **12/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.28,83,230.12/-** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **12-07-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 20th June, 2024**

**Sd/- Signature of the Officer Authorized to issue summons**

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా ఇండుపూరి




సాలూరు, జూన్ 24, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఉన్న లయన్స్‌క్లబ్ నూతన అధ్యఓఉడుగా ఇండుపూరి నారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికై పదవి ప్రమాణస్వీకారం చేశారు. గత ఆదివారం రాత్రి శివాలయం రోడ్డులో సీతారామ ధర్మశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణరావుతో పాటుగా నూతన కమిటీ క్లబ్ కౌన్సిల్ చైర్‌పర్సన్లు డివిఎస్ రాజు, డివిఎస్ వి.వర్మ, కార్యదర్శి ఎం.జగన్మోహనరావు, కోశాధికారి ఏ.వి రామారావు ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞులు తెలియజేస్తున్నానని అలాగే క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తామని ఇండిపూరి స్పష్టం చేశారు. సామాజిక సేవతో పాటు లయన్స్‌క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యులు అన్నారు. గౌరవాధ్యక్షుడు కర్రి వెంకటరావు, ఉపాధ్యక్షుడు జరజాపు సూరిబాబు, ఎం.సాంబశివరావు, డాక్టర్ గణేష్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బేబినాయన పుట్టిన రోజు వేడుకలు

బాడంగి, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని హెడ్‌క్వార్టర్స్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షు మ్మనాయుడు నివాసం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తెంటు రవి, ప్రదాన కార్యదర్శి ఎల .సత్యం, మండల ఉపాధ్య క్షుడు సింగిరెడ్డి బాస్కర రావు, మండలంలో పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తలు అభిమానులంతా పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు : ఎస్ఐ




గుర్ల, జూన్ 24, ప్రభాతవార్త

యువత మాదక ద్రవ్యాలకు బానిస అయితే జీవితం నాశనం అవుతుందని అటువంటి మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిసకావోవద్దని ఎస్ఐ కామేశ్వరరావు విజ్ఞప్త చేశారు. సోమవారం గుర్ల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచలో డ్రగ్స్‌వాడే వారి సంఖ్య పెరిగిపోవడం ముఖ్యంగా యువత డ్రగ్స్‌కే బానిస కావడం వల్ల వారి జీవితాలు నాశనం అయిపోతున్నాయని గుర్తు చేసి పలు సంఘటనలు వివరించారు. అనేక మంది డ్రగ్స్‌కి అలవాటు పడిన వారు విచోక్షన కోల్పోయి అసాంఘిక శక్తుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిపోయి అనేక అరాచకాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్‌పి.ఒ ప్రసాద్, పోలీస్ సిబ్బంది కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



బాడంగి, జూన్ 24, ప్రభాతవార్త

జ్యేష్ట మాసంలో జ్యేష్టపౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ముగడ, బీమవరం గ్రామాల్లో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక బొద్దం కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో భగవద్దీత ప్రచారం జరిగింది. శ్రీశ్రీశ్రీ అచార్య ప్రబోధానంద యోగీశ్వరుడు రచించిన ఆద్యాత్మిక త్రైతసిద్దాంత గ్రంధాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్య్కమంలో త్రైత సిద్దాంత ప్రబోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దం కమిటీ అధ్యక్షుడు రామినాయుడు, కుప్పిలి గణేష్, రామ్‌నాయుడు, సూరపనాయుడు,పాల్గొన్నారు.

## విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం

భోగాపురం, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని ముంజేరు గ్రామంలో రైతుభరోసా కేంద్రంలో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొని ప్రసంగించారు. ప్రతి రైతు తప్పనిసరిగా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలన్నారు. నాణ్యమైన పంటలను పండించాలన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడటం తగ్గించాలన్నారు. సాధ్యమైనంతవరకు సంవత్సరం పొడువునా ఏదో ఒక పంటను పండించి, అలాగే కొబ్బరిలో అంతర పంటలుగా కూరగాయలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అద్యక్షుడు సత్యనారాయణ, బిజెపి అధ్యక్షుడు బూర్లె శ్రీధర్, మండల జనసేన అధ్యఓఉడు వి.రమణ, వ్యవసాయ సహయ సంచాలకులు నాగభూషణరావు, ఉద్యానశాఖ అధికారి జోత్స్న మండల నాయకులు, గ్రామ నాయకులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం



గరుగుబిల్లి, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులను ఏడు సామాజిక తనిఖీ బృందాలతో తనిఖీలు నిర్వహించనున్నారు. మండలంలో 756 పనులకు గాను 20 కోట్ల 96 లక్షల 91,361 రూపాయలు ఖర్చు చేశారని మండల ఎఆర్పీ భూక దాసు తెలిపారు.18వ విడత సామాజిక పనులు పంచాయతీరాజ్‌శాఖ, ఐటిడిఎ, ఎన్సిసి శేఖరు పనులు నిర్వహణ చేశారు. నిర్వహణ చేసిన పనులను సామాజిక తినిఖీ ఏడు బృందాలతో పరిశీలన పనులు తనిఖీలు నిర్వహిస్తారని ఎస్ఆర్పీ బి.దాసు తెలిపారు.

## సారా కేసులో సీజ్ అయిన వాహనాలు బహిరంగ వేలం



సాలూరు జూన్ 24, ప్రభాతవార్త

డిప్యూటీ కమిషనర్ స్పెషల్ ఇన్ఫోర్మెంట్ బ్యూరో (విశాఖ) ఆదేశాల మేరకు అలాగే ఎఐఎస్ఎస్ఇబి జిల్లా అధికారుల సమక్షంలో పలు నాటుసారా కేసులలో సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. సాలూరు స్పెషల్ ఇన్ఫోర్మేంట్ బ్యూరో సిఐ వెంకటరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. సోమవారం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం టౌన ఎస్ఇబి స్టేషన్ వద్ద ఈ నెల 27వ తేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. ద్విచక్రవాహనాలు 17, ఒక కారు వేలం వేయడం జరుగుతుందన్నారు. వేలం పాటలో వాహనం దక్కించుకున్న వారు అదార్ కార్డు ఈఎండి అమౌంట్ అలాగే జిఎస్టీ కట్టాల్సి ఉంటుందని ఎస్ఇబి సిఐ తెలిపారు.

## వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూన్ 24, ప్రభాతవార్త



సింహచలం శ్రీవరహలక్ష్మి నరసింహస్వామిని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సోమవారం తన కుటుంబం సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి కోళ్ళ దంపతులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్పందించిన రెవెన్యూ అధికారులు

వార్త ప్రభావం



మెంటాడ, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని జగన్నాధపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామ పొలిమేరలో ఎర్నమ్మ గుడి కబ్జా పై ఇటీవల "హతవిధి ఏమిటి దుస్థితి" అనే కథనాన్ని రెవెన్యూ సిబ్బంది స్పందించారు. ఈ మేరకు సర్వే నెంబర్ 100/4, 100/5లో సెంటున్నర భూమిని గుడి కట్టేందుకు విఆర్ఒ రాంబాబు, సర్వేయర్ చంద్ర గ్రామ పెద్దలు అయిన ప్రసాద్, తిరుపతి, కిరణ్‌కుమార్, నాయుడు సమక్షంలో గుడి కట్టినప్పుడు పదివేల రూపాయలతో సెంటున్నర భూమి ఇవ్వడానికి అంగీకరించారు.

## ఘనంగా ఎమ్మెల్యే బేబీనాయన పుట్టిన రోజు వేడుకలు



బొబ్బిలి, జూన్ 24, ప్రభాతవార్త

బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబినాయన) పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ధర్బార్ మహల్లో ఎమ్మెల్యే అభిమానులు మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మింనాయుడు , పువ్వల శ్రీనివాసరావు ,గెంబలి శ్రీనివాసరావు, సుంకరిసాయి రమేష్, పెద్దింటి మనోజ్‌కుమార్,గిరడ అప్పలస్వామి,జనసేన నాయకులు బాబు పాలూరి భారీ కేక్ కట్‌చేసి బేబినాయనకు పుట్టిన రోజువేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణపార్టీ అద్యక్షులు రాంబర్కి శరత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ప్రముఖ వైద్యులు గుల్ల రామనరేష్ రక్తదానం చేసి పలు వురు యువతకు ఆదర్శంగా నిలి చారు. జనసేన అధ్వర్యంలో జన సేన ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి ఆద్వర్యంలో పేదలకు వంద దుప్పట్లు పంపిణీ చేశారు.



ఇందిరమ్మ కాలనీలో మదర్‌థెరిసా ట్రస్టు అద్వర్యంలో కేకును కట్‌చేసి పేదలకు రొట్టె,పాలు అందజేశారు. పాతబొబ్బిలి లో స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, సీ వ్లట్లు సిరిపురపు వేణు,ధనలక్ష్మితదితరులు ఆద్వర్యంలో నిర్వహించారు. బేబినాయన పుట్టిన రోజు వేడుకలో లేక పోయినా పలు కార్యక్రమాలు జరిపి బేబినాయనకు శుకాం క్షలు తెలియజేశారు. నాయన తిరుపతి వెంకన్న సన్నిధిలో మొక్కులు తీర్చుకుంటున్నారు.

## 24-25 ఆర్థిక సం. మట్టి నమూనా సేకరణ



బొబ్బిలి, జూన్ 24, ప్రభాతవార్త

2024-25 సంవత్సరం కు గాను మట్టి నమూనాలు 1980 వ్యవసాయాధికార్లు టారి గ్ట్ ఇవ్వడం జరిగింది. ప్రతీ రైతు భరోసా కేంద్రంలో50 మట్టి నమూనాలు గ్రామ వ్యవసాయ సహాయకులు ఆద్వర్వంలో నిర్వహించాలని బొబ్బిలి సబ్‌డివిజనల్ వ్యవసాయాది కారి ఎం శ్యామ్ సుందర్ ఆదేశాంచారు.జిల్లా మట్టి పరీక్షల కేంద్రాలకు పంపి వాటిని విశ్లేషన చేసి ఆ ఫలితాలను రైతులుకు అందజేయడం జరుగుతుందని అన్నారు.రైతులు వీటి ఆధారంగా విత్తనాలు ,ఎరు వులు వాడకం ఎలా ఎంత మోతాదులో చేయవలసి ఉంటుందని అవగాహన కల్పించాబడతాదని అన్నారు.

## ప్రజలు సమస్యలను పరిష్కారం చేస్తాం : ఎంపిడిఓ

దత్తిరాజేరు, జూన్ 24, ప్రభాతవార్త




ప్రజలు సమస్యల కోసం ప్రజా వేదికలో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యకు పరిష్కారం చూపుతామని ఎంపిడిఒ చంద్రకుమారి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖాధికారులతో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. 35 గ్రామ పంచాయతీలో సమస్యలు లేవని రాలేదో లేక ప్రజలకు తెలియక రాలేదో ఒక్క దరఖాస్తు అయినా రాలేదన్నారు. వచ్చే సోమవారం కైనా గ్రామాల్లో దండోరా వేసి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అదికారి వాణిశ్రీ జూనియర్ సహయకులు సత్యనారాయణ వివిధ శాఖాధికారులు పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రతి సమస్య పరిష్కారం కావాలి : కలెక్టర్



పార్వతీపురం, జూన్ 24, ప్రభాతవార్త

ప్రతీ సమస్య పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సమస్య పరిష్కారం దిశగా యోచిస్తుందన్నారు. సుపరిపాలన, సమర్థత అవినీతి రహిత వ్యవస్థ లక్ష్యంగా పని చేస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్న అన్నీ మున్సిపాలిటీలో మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని, శుభ్రపరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. తాఉగనీరు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి పైపులు ఎక్కడైనా లీకులు ఉనానయా లేదో తనిఖీ చేసి, లీకులు ఉంటే పైపులు మార్చాలని నాలుగు మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీ ప్రదేశంలో మంచినీటి పైపులు లీకులు ఉంటే మంచి నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని ఈ నీరు తాగి ప్రజలు ఆరోగ్యం పాడైతే మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై తీవ్ర చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలు 124 అందాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక, ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంబందించిన అన్ని శాఖాధికారులు హాజరయ్యారు.

## నారా లోకేష్‌ను కలిసిన మంత్రి కొండపల్లి



గజపతినగరం, జూన్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యా,ఐటిశాఖ మంత్రిగా సోమ వారం బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ను సోమవారం స్థానిక మంత్రి కొండపల్లి శ్రీనివాసర్ ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు అందజేశారు. దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి వితరణ



చీపురుపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి చీపురుపల్లికి చెందిన అంధవరపు తవిటిరాజు, సత్యవతి దంపతులు 51 వేలు విరళాంగా సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. అంధవరపు దంపతులు, వారి కుటుంబ సభ్యులు 51 వేలు రూపాయలు నగదు ఆ ఆలయ ట్రస్టుబోర్డు మెంబర్స్ అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి. శ్రీనివాసరావు, దాసరి రవి, ఒమ్మి రమేష్, గురుస్వామి, గుడ్ల శ్రీనివాసరావులకు అందజేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె విరమణ



చీపురుపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

చీపురుపల్లి పంచాయతీ పరిధిలో జీతాలు అందక సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె సోమ వారం నాడు విరమణ చేశారు. కార్మి కులు జీతభత్యాలపై సర్పంచ్ సమ క్షంలో ముగిసిన చర్చలు అనంతరం వారు సమ్మె విరమణ చెందినట్లు ప్రకటించారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గత పది రోజులుగా తమ జీతభత్యాల కోసం చేస్తున్న సమ్మెను చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి తెలుగుదేశం పార్టీ నాయకులు గవిడి నాగరాజు, ఇజ్జురోతు రాంబాబు తదితరులు సమ్మె చేస్తున్నట్లు పారిశుద్ధ్య కార్మికులతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేశారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి వార్డు మెంబర్లు సమక్షంలో వీరి జీతభత్యాలు సమస్యను పరిష్కరించి పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరైనట్లు చర్యలు చేపట్టారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## అంగన్వాడీ కేంద్రం పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలి

పాచిపెంట, జూన్ 24, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలతో పాటు కేంద్రంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, ఎంపిడిఒ లక్ష్మికాంత్ అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో గల పణుకువలస అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవరణలో మార్పులు వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అంగన్వాడీ కేంద్రం కార్యకర్తలకు సూచించారు. కేంద్రంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గఅల పిల్లలకు భుజించే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఐసిడిఎస్ పిఒ అనంతలక్ష్మి, వివిధ అంగన్వాడీ కేంద్రంలో పనిచేసిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించండి

### టీడీపీ, జనసేన నాయకుల డిమాండ్

నెల్లిమర్ల, జూన్ 24, ప్రభాతవార్త



అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగరపంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,పలువురు కౌన్సిలర్లు అన్నారు. స్థానిక నగర పంచాయితీ చైర్‌పర్సన్ చాంబర్‌లో అధికారులతో చైర్‌పర్సన్ సరోజిని, కౌన్సిలర్లు సమావేశమైన అనంతరం టిడిపి , జనసేన పార్టీలకు చెందిన కౌన్సిలర్లు , నాయకులు విలేకర్లతో మాట్లాడారు. స్తానిక మొయిద జంక్షన్‌లోని సినిమాహాలు ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మించిన వ్యక్తి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నగర పంచాయితీ అధికారులు పన్ను వేశారని, అనుమతులు లేని భవనానికి పన్ను ఎలా వేస్తారని వారు ప్రశ్నించారు. చట్టపరంగా నగర పంచాయితీలో భవన నిర్మాణానికి అనుమతులు పొందిన తర్వాత మాత్రమే పన్ను వేయాలని, అలా చేయకుండా నేరుగా పన్ను వేసేయడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. 14వ వార్డు పరిధిలోని గాంధీనగర్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.వార్డు సచివాలయ పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలు, పన్ను వసూళ్ల తదితర పనులన్నీ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సంబంధం లేకుండ కేవలం సచివాలయ సిబ్బంది మాత్రమే చేయాలని వారు డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ సబ్బందిని కొన్ని పనులకు దూరంగా ఉంచాలని చైర్‌పర్సన్ సరోజిని, ఆనంద్‌కుమార్ సూచిఒంచారు. చంద్రబాబునగర్ కాలనీలో ప్రభుత్వ స్థలం అయిన కోనేరు గట్టుపై ఇటీవల వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి ఇటు నగర పంచాయితీ అధికారులకు, తహసీల్దార్ ధర్మరాజుకు కూడా సోమవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేశారు. ఇవిఎం గోడౌన్ సమీపంలో ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ, నగర పంచాయితీ అధికారులపై ఉందని సరోజిని, ఆనంద్ కుమార్ అన్నారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు,అవనాపు సత్యనారాయణ, ఆల్తి శ్రీనివాసరావు, ముడిమంచి లక్ష్మణరావు, మజ్జి ఆదినారాయణ,కళావతి, కె.సత్యనారాయణ, రవ్వా నాని,పాంద్రంకి సత్యనారాయణ,కాళ్ల రాజశేఖంచ బయిరెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎంపీడీఓ రామారావు

నెల్లిమర్ల, జూన్ 24, ప్రభాతవార్త



వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శులపై ఉందని ఎంపీడీఓ జి.రామారావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో రామారావు మాట్లాడారు. గ్రామాల్లో ప్రధానంగా పారిశుద్యం మెరుగుపై దృష్టి సారించాలని అన్నారు. తాగునీటి సరఫరా విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. తాగు నీరు సరఫరాలో పైప్ లైన్ లీక్‌లు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి కె.సింహాద్రి, మండల పంచాయితీ రాజ్ ఇంజినీర్ అశోక్,గ్రామీణ నీటి సరఫరా విభాగం జెఇ పాషా ,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు

## సెంచూరియన్ బోధనేతర సిబ్బందికి కంప్యూటర్ శిక్షణ



నెల్లిమర్ల, జూన్ 24, ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బోధనేతర సబ్బందికి కంప్యూటర్‌లో శిక్షణ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ సిబ్బంది తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్‌లు ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ సన్నిడియోల్,ప్రొఫెసర్ మురళీ ,డాక్టర్ సుబ్రత్‌కుమార్ ఫరిడా, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ పలువురు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బేబీనాయన జన్మదిన వేడుకలు

రామభద్రపురం, జూన్ 24, ప్రభాతవార్త



బొబ్బిలి శాసనసభ్యులు బేబినాయన జన్మదిన వేడుకలు రామభద్రపురం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బైపాస్ రోడ్డులో పార్టీ కార్యాలయం దగ్గర పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, ఎంపిటిసి వసంతల తిరుపతిరావు, సోంపురం సర్పంచ్ చొక్కాపు అప్పలనాయుడు, టీడీపీ నాయకుడు గొర్లె రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

లక్కవరపుకోట, జూన్ 24, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని రైతుల అభివృద్ధి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత నా ఎమ్మెల్యే నిధులలో ఇస్తానని రైతు బాగుంటే దేశం బాగుంటుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి అన్నారు. సోమవారం ఎల్.కోటలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు విత్తనాల కొరత లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అవసరం అనుకుంటే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడూతానన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఎన్నో రోజులు కాలేదని ఇంకా బడ్జెట్ ఇతర వ్యవస్థ పని మొదలు కావాల్సి ఉందని ఏదైనా ఇబ్బంది వస్తే ప్రజలు అధికారులు కొన్నాళ్ళు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, టీడీపీ మండల పార్టీ అధ్యఓఉడు ముల్లు నాయుడు, మల్ల రామకృష్ణ, సర్పంచ్‌లు రూపాల్‌నాయుడు, గుమ్మడి ప్రసాద్ ఐదు మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో మోసం



రాజాం, జూన్ 24, ప్రభాతవార్త

రాజాం మండలం కంచరాం గ్రామంలో ఉపాధి పనుల్లో మోసం జరిగిందంటూ గ్రామస్తులు సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదు సమస్య వేదికలో స్థానిక ఎంపీడీఓకు పత్రం అందజేశారు. ఉపాధి పనులకు వెళ్లకుండా, వెళ్లినట్లు హాజరు చూసి కూలీల డబ్బులు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో గ్రామ సర్పంచ్ ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధే తన ధ్యేయం : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూన్ 24, ప్రభాతవార్త



నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆదివారం రాత్రి రోడ్‌షో నిర్వహించి అనంతరం కృష్ణాపురం జంక్షన్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా పరిష్కరిస్తానని అన్నారు. ఎన్నడూ లేని విధంగా తనను ఇంత మెజార్టీ ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. గత వైకాపా పాలనలో అభివృద్ధి, సంక్షేమం కుంటు పడిందని అన్నారు. గత ప్రభుత్వంలో హత్యలు, దౌర్జన్యాలు, కూల్చివేతలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉండేటప్పుడు త్రాగునీరు కోసం 356 కోట్లు వెచ్చిస్తే ఆ పనులను నిలిపి వేసి చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం వైకాపా అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్యాలెస్‌లో కూర్చుని పరిపాలన చేస్తే పోయిన తర్వాత సొంత నియోజకవర్గం పులివెందుల వెళితే అక్కడ ఉన్న ప్రజలు నీవు ఇక మాకు అవసరం లేదని తిరస్కరించారని మండిపడ్డారు. ఇక్కడున్న వైకాపా నాయకులు పాత పద్ధతిలో రెచ్చగొట్టే విమర్శలు చేస్తే నేను కూడా పద్ధతి తప్పుతానని హెచ్చరించారు. తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చిన ప్రజలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు తనకు సహాయ సహకారాలు అందించిన కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. ఇక నుంచి నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, తమ్మినేని శ్రీనివాసరావు, సనపల ఢిల్లీశ్వరరావు, కిల్లి సిద్దార్ధ, కిల్లి శేషు, మాజీ ఎమ్మెల్సీలు పి.విశ్వప్రసాద్, ఆనెపు రామకృష్ణ, కూన అమ్మాజీ, బుడుమూరు సీతారాం, బెండి రాము, హనుమంతు బాలకృష్ణ, తాండ్ర హరి, ఎన్ని శ్రీదేవి, ఎండ అప్పలనాయుడు, బొడ్డేపల్లి విజయ్ కుమార్, గొండు రమణ, విప్పల సూర్యనారాయణ, కె.వి.రాజ్యలక్ష్మి, కూన బానోజీరావు, కూన రాము, చిగురుపల్లి రామ్మోహన్, నియోజకవర్గం టీడీపీ కార్యకర్తలు, కూన అభిమానులు, భారీ ఎత్తున పాల్గొన్నారు. అలాగే జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు, బిజెపి ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు పాల్గొన్నారు.

## చిన్నారులను పనిలో పెడితే కఠిన శిక్షలు

కోటబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త



18 సంవత్సరాలు లోపు పిల్లలను పనుల్లో పెట్టరాదని అలా పెట్టిన వారిపై కఠిన శిక్షలు వేయడం జరుగుతుందని టెక్కలి సహాయ కార్మిక అధికారి ఆర్.రాధాకుమారి, జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి.సీతారాములు, మండల విద్యాశాఖాధికారి ఎస్.అప్పలరాజులు అన్నారు. సోమవారం చైల్డ్ ఆర్ఎంటీలు పార్ట్ టైం ఇన్‌స్పెక్టర్లు సంయుక్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. అలాగే దుకాణాలు, హోటల్స్‌కు వెళ్లి అక్కడ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టరాదని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడికి వెళ్లి చదువు అభ్యసించి, వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాలు వేసుకోవాలని, పిల్లల తల్లిదండ్రులు పేదరికం లేదా ఇతర కారణాల వల్ల పిల్లలను పనిలో పెట్టరాదని, బడిఈడు పిల్లలను పాఠశాలకు మాత్రమే పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ ప్రతినిధి నాయుడు, స్థానిక హెచ్‌సికె గణేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనను కలిసిన గురుగుబెల్లి



ఆముదాలవలస, జూన్ 24, ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను కొత్తరోడ్‌లో ఉన్న శాంతి కన్వెన్షన్ మేనేజింగ్ పార్టనర్ గురుగుబెల్లి నాగరాజు రవికుమార్‌కు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నన్ను కలిసిన ప్రజలందరికీ అవసరాన్ని బట్టి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజాభీష్టం మేరకే పాలన కొనసాగుతుందని వివరించారు. ఆయన వెంట అక్కివరం, కొత్తరోడ్డులో ఉన్న ప్రజలు పాల్గొన్నారు.

## విద్యాకానుక కిట్లు పంపిణీ



కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త

కంచిలి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం విద్యార్థులకు విద్యా కానుక కిట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలక్షమ్మ, గుమ్మడి రాందాస్, సురేష్, సింహాచలం, పైల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## బీమా మిత్రలను కొనసాగించండి..

ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త



గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రన్న బీమా పథకం అమలు చేసేందుకు నియమించిన బీమా మిత్రలను కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అదే పథకం అమలు చేస్తుండడంతో బీమా మిత్రలుగా కొనసాగించాలని పూర్వపు బీమామిత్రలు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బెందాళం అశోక్, జనసేన నాయకులు దాసరి రాజుకు వినతిపత్రం అందజేశారు. చౌదరి సునీతపట్నాయక్, ఎల్.గీత, డి.కుమారి, బి.వి.కుసుమ, వి.శ్రీదేవి, తదితరులు కోరారు. రాష్ట్రంలో 1800 మంది గతంలో పని చేశారని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి కూడా సమస్యను తీసుకు వెళ్లామని చెప్పారు.

## సొంత ఖర్చుతో గుంతలు పూడ్చివేత



ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ కాలనీ వద్ద గుంతలను స్థానికులు సొంత ఖర్చులతో పూడ్చివేశారు. మొదటి లైన్ ముఖద్వారం వద్ద గుంతలు ఏర్పడడంతో మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు, వాహన చోదకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్, వ్యాపారవేత్త ముప్పన గవరయ్య, అయ్యప్ప, చిన్ని, దిలీప్‌లు సొంత ఖర్చులతో గుంతలు పూడ్చారు.

## డీజీపురం విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి

సంతబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం డీజీపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎస్ఈఎంఎస్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి జోనల్‌స్థాయి ర్యాంకులు పొందారు. ఈ మేరకు పురస్కారం అందుకున్న విద్యార్థులు ఎ.కీర్తన, ఐ.దీపిక, బి.కామేశ్వరరావు, బి.ఆకాంక్ష, ఎస్.కీర్తన, డి.నవమనోజ్ఞలను జిల్లా విద్యాధికారి కె.వెంకటేశ్వరరావు సోమవారం సత్కరించి అభినందించారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైతన్య ఉపాధ్యాయుల సమక్షంలో పై విద్యార్థులను అభినందించారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే పోటీ తత్వం కలిగి ఉండాలని పోటీ పరీక్షలలో పాల్గొనడం వల్ల భవిష్యత్తులో బాగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, మార్కండేయులు, వీరభద్రరావు, విజయలక్ష్మి, లక్ష్మీకాంతం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇష్టపడి చదువుకోవాలి

### ఆరోగ్యం బాగుంటేనే విద్యలో రాణించవచ్చు -వసతి గృహ విద్యార్థులతో రోటరీ పీడీజీ విశ్వనాథ్

కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త



విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే విద్య లో రాణించగలరని అరకొర వసతులతో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల సమస్యలను తెలుసుకుని సోంపేట రోటరీక్లబ్ చేపట్టిన ప్రయత్నం చాలా గొప్పతనమని రోటరీ పీడీజి జి.విశ్వనాధం వసతి గృహ విద్యార్థులకు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం కంచిలి మండలం ఏజెన్సీ ప్రాంతమైన నువాగడ పంచాయతీ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వసతి ఇబ్బందులు గమనించిన సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు రోటరీ సభ్యులతో చర్చించి పాఠశాలకు వంద పరుపులతో పాటు పది ఫ్యాన్లను ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ పాడికి అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పి జి డి జి.విశ్వనాధం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విశాలవంతమైన వాతావరణం మధ్య ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలో చదువుకోవడం గొప్ప విషయమని వసతి సౌకర్యం విషయంలో కొన్ని ఇబ్బందులు గమనించిన సోంపేట రోటరీ వసతి ఏర్పాట్లు చేయడం గొప్ప విషయమని రోటరీ సేవలపై కొనియాడారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవచ్చని ఇప్పుడు ప్రతి విద్యార్థి చక్కగా ఐకమత్యంతో చదువుకుంటే రాబోయే కాలంలో ఉన్నతమైన స్థానంలో ఉంటూ సమాజసేవలో భాగస్వామ్యం కావచ్చని పిలుపునిచ్చారు. సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ సోంపేట రోటరీ క్లబ్ తరపున ప్రతి నెల విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ ఈ.లక్ష్మీనారాయణతో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు ప్రకటిస్తూ ప్రతి విద్యార్థికి రోటరీ తరపున గుర్తింపు కార్డులను అందజేయడమే కాకుండా విద్యపరంగా సోంపేట రోటరీ క్లబ్ ఎప్పుడూ బాసటగా ఉంటుందని రోటరీ అంటే సేవ అని తెలియజేశారు. కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి మాట్లాడుతూ సోంపేట రోటరీక్లబ్ ద్వారా ఉద్దాన ప్రాంతంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు పట్ల కొనియాడుతూ కంచిలిలో స్వర్గధామం అభివృద్ధిలో రోటరీసేవను గుర్తు చేస్తూ తన వంతుగా ఐదు లక్షల రూపాయలు గ్రాంట్‌ను మంజూరు చేయడం జరిగిందని ప్రభుత్వపరంగా తన వంతుగా రోటరీ సేవల్లో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పిడిజి విశ్వనాధంకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో పచ్చని మొక్కలు నాటారు. అనంతరం సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు 30వేల రూపాయలతో కంప్యూటర్‌తో పాటు ప్రింటర్‌ను అందజేశారు.

## పారిశుధ్యం పనులపై దృష్టి సారించాలి..

సంతబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, తాగునీరుపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని టెక్కలి డిఎల్‌పిఓ ఐ.వి.రమణ అన్నారు. సోమవారం సంతబొమ్మాళి మండలంలోని నౌపడ పంపు హౌస్‌ను పరిశీలించి క్లోరినేషన్ చేయించారు. అనంతరం ఇజ్జువరం పంచాయతీలో కాలువలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ముక్కి రవికుమార్, ఉప్పాడ ఉమాపతి, ఇంజనీరింగ్ అధికారులు అనంత్, ఖాన్ బిల్ కలెక్టర్ రంజిత్, వాటర్ బాయ్ శేఖర్ పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

రేగిడి, జూన్ 24, ప్రభాతవార్త



మండలం ఉంగరాడమెట్ట వద్ద గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్‌కు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడకుండా యువత వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అలాగే తల్లిదండ్రులకు, పాఠశ్యాలకు, మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సూచించారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, స్థానిక పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం..



బూర్జ, జూన్ 24, ప్రభాతవార్త

బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నెపు రామకృష్ణనాయుడు అన్నారు. సోమవారం కొల్లివలస కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బెల్టు, షూలు, బ్యాగులు వంటి విలువైన కిట్లును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలోనే బూర్జ మండలానికి కస్తూరిబా గాంధీ విద్యాలయం గురుకుల



పాఠశాల జూనియర్ కళాశాల వంటి విద్యాలయాలు మంజూరు చేసి అధునాతన భవనాలతో విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో విద్యకు పెద్దపీట వేసి మరింత ప్రగతి సాధించేందుకు ముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి ఆలోచన చేస్తున్నారని వారు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏ విద్యార్థి కూడా విద్య కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి పలితాలను సాధించి ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. గురుకులం, కేజీబీవీ పాఠశాలలో కూడా సమర్ధవంతులైన, అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారని వారిని సద్వినియోగం చేసుకుని ఉన్నతులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ విక్రం, కమిటీ సభ్యులు హనుమంతు గోపి, ప్రిన్సిపల్ గాయత్రి, దేవేందర్, విద్యాకమిటీ చైర్మన్లఉ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గరిష్ట మార్కులు సాధించిన సెయింట్ క్లారిటీ విద్యార్థులకు ప్రోత్సాహం

నరసన్నపేట, జూన్ 24, ప్రభాతవార్త



స్థానిక సెయింట్ క్లారిట్ 2023-24 పదవ తరగతిలో అత్యధికమార్కులు వచ్చిన విద్యార్థులకు డిటిసి చంద్రశేఖర్‌రెడ్డి నగదు పారితోషకం అందజేశారు. అత్యధిక మార్కులు వచ్చిన వారిలో యోగి శరణ్య విద్యార్థులు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు బహుమతి ప్రధానం చేశారు. టెక్కలి ఎంవిఐ సంజీవరావు పాల్గొన్నారు. డిటిసి మాట్లాడుతూ డిసైనరీ స్కూల్‌లో ఇంగ్లీష్ మీడియం నిర్వహించడం క్రమశిక్షణ బాగుంటాయని చెప్పారు. సెంట్ క్లారిట్ ప్రిన్సిపాల్ బాలకుమార్, ఫాదర్ జెమ్స్, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశవరావును పరామర్శించిన ఎమ్మెల్యే

కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త



కంచిలి పంచాయతీ గొల్లకంచిలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ మద్దిల కేశవరావును ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంకు గురైన మద్దిల కేశవరావును పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## వైఎస్సార్ పార్టీ ఆగడాలతో నష్టపోయిన రైతులు : ఎమ్మెల్యే అశోక్‌బాబు



కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో పరిపాలించిన వైఎస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అధికారంలో జరిగిన ఆగడాలతో ఆంధ్ర రాష్ట్రం రైతులంతా తీవ్ర నష్టాల బారిన పడ్డారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. సోమవారం కంచిలి మండలం జలంత్రకోట, గోకర్ణపురం గ్రామాల్లో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే అశోక్ బాబుకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి రాజుకు గోకర్ణపురం జె.నారా యణపురం శాసనాం, జలంత్రకోట పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళహారతులు పూలమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ నాయకులు ఎమ్మెఏల్యగా గెలిచిన తర్వాత మొదటిసారిగా వచ్చిన అశోక్‌బాబుకు పూలమాల దుస్తులతో ఘనంగా సన్మానించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అడ్డా అని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు చేస్తూ పరిపాలించారని అనారు. ఇచ్ఛాపురం నియో జకవర్గం గత రెండు సంవత్సరాలుగా వర్షాలు లేక రైతులు అప్పుల పాలయ్యారని అయినా జగన్మోహన్‌రెడ్డి రైతులు ప్రభుత్వం అంటూ కనీసం కరువు మండలంగా ప్రకటించలేదని ముఖ్యమంత్రిగా పేరు సంపాదిం చుకు న్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అందిస్తారని చెప్పారు. సాడి ఆనంద్, బంగారు కురయ్య, మాదిన రామారావు, తమరాల శోభన్‌బాబు, జగదీష్ పట్నాయక్ మద్దిల ఆనం ద్, పిలక చిన్నబాబు, పైల పురుషోత్తంరెడ్డి, మద్దిల భాస్కరరావు, డీజేపురం పూర్ణ, కొర్రాయి కురయ్య, బొడ్డ హరిబాబు, వాసాల రమేష్‌రెడ్డి, సిద్దూ, గుమ్మడి వెంకటరావు, దుబ్బ రామయ్య పాల్గొన్నారు.

## జీఓ నెం.117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

### ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడాలి




జలుమూరి, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని చల్లవానిపేట జెడ్పీహెచ్ ఎస్‌లో యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం ఎం.హర్షవర్ధన అధ్యక్షతన సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసిన జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలని, హైస్కూల్‌లో విలీనమైన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలో పంపించి, ఒకటి నుంచి ఐదు తరగతులు పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్మకు వందనం పేరుతో తల్లుల అకౌంట్‌లోకి డబ్బులు పంపించే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వాని యుటిఎఫ్ మండల కమిటీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్.పురుషోత్తమరావు, గౌరవ అధ్యక్షులు జి.రాము, ట్రెజరర్ మూల రమణ, సహాయ అధ్యక్షులు కె.రాజారావు, ఎల్.విజయలక్ష్మి, యుటిఎఫ్ సభ్యులు వెంకట్రాజు, రామచంద్రరావు, రాజు, సంతోష్ కుమార్, షన్ముఖరావు, పైల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నా విజయాన్ని ఓర్వలేకే...

### ఆ పత్రికలో నాపై తప్పుడు రాతలు

### -యుబి పరిశ్రమ అభివృద్ధే నా ఆకాంక్ష : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూన్ 24, ప్రభాతవార్త



నా విజయాన్ని ఓర్వలేకే ఆపత్రికలో నాపై తప్పుడు రాతలు రాస్తున్నారని ఆరాతల్లో ఎలాంటి వాస్తవం లేదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పెర్కొన్నారు. ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ మూకలే యుబి (బంటుపల్లి) పరిశ్రమలో కార్మిక నాయకులైనం దున వారి అక్రమ వసూళ్ల దాటికి యాజమాన్యం ఇబ్బందులకు గురై యాజమాన్యానికి కార్మికులకు సత్సంబందాలు లేనందున రాక్షస పాలన ముగిసి ధర్మమైన పాలకులు వచ్చినందున యుబి పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు నావద్దకు రావడంతో ఇరువురి మధ్య సయోద్య కుదరి గత తెదేపా పాలన హయాంలో మాదిరిగా కంపెనీ వైభంగా మంచి లాభాలతో నడిచేలా కార్మికులు, కంపెనీ అభివృద్ధికి మనస్ఫూర్తిగా పరిష్కరించగా ఇరువర్గాల వారు చాలా సంతోషించారని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ పెర్కొన్నారు. కాని గతంలో వలే వైసీపీ నాయకుల అక్రమ వసూళ్ల బెదిరింపులకు యాజమాన్యం అంగీకరించనందున నాపై బురద జల్లే ప్రయత్నంగా వారి సొంత పత్రికలో నాపై రోత ఆరోపణలను చేసేలా ఈనెల 21న రాయించారని ఆరాతల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన ఖండించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముందు నుండి ఎచ్చెర్ల అభ్యర్థిగా నన్ను ప్రకటించిన నాటి నుండి నా రాజకీయ భవిష్యత్‌ను దెబ్బతీసే ఉద్దేశ్యముతో తాజా మాజీ ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రోద్బలంతో వైఎస్సార్‌సీపీ పత్రికగా రోత రాతలు నాపై ఈఏడాది ఏప్రిల్ 3న ప్రచురించినందున ఆపత్రిక సభ్యులపై పరువు నష్ట సంబంధిత లీగల్ నోటీసు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ తెలిపారు. ఆకక్షతో మరియు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఘోరంగా పరాజయం పాలైనందున నేను నియోజకవర్గంలో ప్రజల సేవకుడిగా మంచి పేరు సంపాదించి ఎన్నడూ లేని మెజార్టీతో గెలుపొందినందున అది జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన దుయ్యబట్టారు. గత ఐదేళ్ల బాగా అక్రమ వసూళ్ల/కు అలవాటు పడిన తాజా మాజీ నాయకుడు, ఆయన అనుచరగళం ఓడినా అక్కసుతోమ వాళ్ల పార్టీ పత్రికలో ప్రస్తుత శాసన సభ్యుడినైన నాపై మరియు రాష్ట్ర మంత్రి కె అచ్చెన్నాయుడు ప్రతిష్టకు భంగం కలిగేలా నిరాధార ఆరోపణలు చేసినందుకు తప్పనిసరిగా తగు చట్టపరమైన చర్యలు తీస్కోవడం జరుగుతుందని పత్రికా ముఖంగా ఆయన తెలిపారు.

**CHANGE OF NAME**

I, SANA HARITHA, W/o Narayanasetti Venkata Kiran Kumar R/at D.No.6-7-3, Koti Street, SRIKAKULAM Town & Dist. Pin - 532001, A.P. State. I have changed my name from NARAYANASETTI VENKATA HARITHA (OLD NAME) To SANA HARITHA (New Name) shall henceforth be known as SANA HARITHA for all practical purposes.

25-6pg10.qxd:25-6pg10.qxd 1/1/02 6:01 AM Page 1



ఆట



# టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## జింబాబ్వే 5 మ్యాచ్‌ల సిరీస్‌కై జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** జింబాబ్వే పర్యనకు టీమిండియా సిద్ధమవుతోంది. వచ్చే నెలలో 6న జరగనున్న ఈ పర్యటనలో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్ ఆడేందుకు 15 మందితో కూడిన భారత్ జట్టును సోమవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టుకు యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డికి తొలిసారి టీమిండియాలోకి తీసుకున్నారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నితీశ్‌రెడ్డి ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో మంచి ప్రదర్శన కనపరిచారు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. నితీశ్‌రెడ్డి 303 పరుగులు, అభిషేక్ 484 పరుగులు, రియాన్ పరాగ్ 573 పరుగులు చేశారు. దీంతో వీరిని జింబాబ్వేతో ఆడే సిరీస్‌కు భారత్ జట్టులోకి తీసుకున్నారు. అలాగే రెండో వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌కు జట్టులో చోటు లభించింది. ఈ భారత్ జట్టులో శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్‌రెడ్డ, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అమ్మద్, ముఖేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. జింబాబ్వేతో తొలి టీ 20 జూలై 6న, రెండో మ్యాచ్ 7న, మూడో మ్యాచ్ 10న, నాలుగో మ్యాచ్ 13న, ఐదో మ్యాచ్ 14న హారారేలోని స్పోర్ట్స్ మైదానంలో జరగనున్నాయి. కాగా ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో టీమిండియా జట్టులోని సీనియర్లకు రెస్ట్ ఇవ్వనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా, రవీంద్ర జడేజాకు బిసిసిఐ రెస్ట్ ఇచ్చింది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత వీరంతా న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

# దక్షిణాఫ్రికా సెమీస్‌కు వరుణుడి హెల్ప్

## డక్‌వర్త్‌లో 3 వికెట్ల తేడాతో సఫారీల గెలుపు

## ఉత్కంఠ పోరులో ఓడిన వెస్టిండీస్





**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024లో భాగంగా 10వ సూపర్-8 మ్యాచ్‌లో వరుణుడు సహకరించడంతో దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. దీంతో గ్రూప్ 2 నుండి దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఓటమితో వెస్టిండీస్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. వివైన్ రిచ్‌హార్డ్స్ స్టేడియంలో సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 136 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం 3 ఓవర్లను కుదించారు. అనంతరం దక్షిణాఫ్రికా 17 ఓవర్లలో 124 పరుగులతో లక్ష్యాన్ని అందుకుంది. దీంతో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికా బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ 52 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించగా, కైల్ మేయర్స్ 35 పరుగులతో పర్వాలేదనిపించాడు. వీరిద్దరూ మినహా విండీస్ బ్యాటర్లంతా చేతులెత్తేశారు. హోప్, రూథర్ ఫోర్డులు ఒక్క పరుగూ చేయలేకపోయారు అలాగే పూరన్ 1 పరుగు, రోవ్‌మన్ పావెల్ 1 పరుగు, రసెల్ 15 పరుగులు, అకీల్ హోసెన్ 6 పరుగులతోనే సరిపెట్టి ఘోరంగా విఫలమయ్యారు. అల్జరీ జోసఫ్ 11 పరుగులతో నాటౌట్‌గాను, మోటీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. 10 పరుగులు ఎగస్ట్రాల రూపంలో వచ్చాయి. తబ్రేజ్ షంషి తన స్పిన్ మాయాజాలాన్ని ప్రదర్శించి విండీస్‌ను దారుణంగా దెబ్బకొట్టాడు. షంషి 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. షంషికి జతగా సఫారీ బౌలర్లంతా రాణించారు. జన్సెన్, మార్క్రమ్, కేశవ్ మహారాజ్, రబాడ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్ప పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఆటకు వరుణుడు రాకతో ఆటంకం ఏర్పడింది. అప్పటికే సఫారీల స్కోర్ 2 ఓవర్లలో 15/2 వద్ద ఉండగా, వర్షం మొదలైంది. దీంతో అక్కడే మ్యాచ్‌ను నిలిపివేశారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలవాలంటే మరో 18 ఓవర్లలో 121 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. ఈ దశలో దక్షిణాఫ్రికా టార్గెట్‌ను 17 ఓవర్లలో 123 పరుగులకు కుదించారు. చివరలో జేన్‌సన్ ఓ సిక్సర్, బౌండరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. ఫలితంగా లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 124 పరుగులు చేసి గెలుపు సాధించింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 3 వికెట్లు, రస్సెల్, జోసెఫ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

**ప్రమాదం లో ప్లేయర్‌కు తీవ్ర గాయాలు**

ఈ మ్యాచ్ జరుగుతున్న కీలక సమయంలో ఓ ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. మార్క్రమ్ బౌలింగ్ కైల్ మేయర్స్ కొట్టిన సిక్సర్‌ను క్యాచ్‌గా మలిచే క్రమంలో మార్కో జన్సెన్, రగిసో రబాడ తీవ్రంగా గాయపడ్డారు. బౌండరీ లైన్ వద్ద రబాడ, జన్సన్ ఒకరినొకరు దారుణంగా ఢీకొట్టుకున్నారు. ఈ ఘటనలో జన్సన్ తీవ్రంగా గాయపడగా, రబాడ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# ఆర్చరీ వరల్డ్ కప్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్-3లో భారత్ ఆర్చర్ల పతకాల వేట కొనసాగుతోంది. ఆంటల్యాలో జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో భారత్ ఆర్చర్లు భజన్ కౌర్-బొమ్మదేవర ధీరజ్ ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ రికర్వ్ ఈవెంట్‌లో 5-3తో మెక్సికన్ ఆర్చర్లు వలెన్సియా-గ్రాండెపై భజన్ కౌర్, ధీరజ్ ద్వయం విక్టరీ సాధించారు. అలాగే పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లోనూ 22 ఏండ్ల ధీరస్ 7-3తో ఇటీకి చెందిన నెస్పొలిపై గెలిచికాంస్యం సాధించాడు. ఈరికర్వ్ టోర్నీలోభారత్‌కుఇది నాలుగవ పతకం.



# వరల్డ్ టైటిల్ నెగ్గిన తొలి భారత్ అమ్మాయి

## తెలంగాణ ప్యాడ్లర్ శ్రీజ సరికొత్త చరిత్ర

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ఈవెంట్‌లో తెలంగా యువ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీలో సింగిల్స్ టైటిట్ నెగ్గిన తొలి భారతీయ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కింది. నైజీరియాలోని లాగోస్‌లో జరగిన ఫైనల్స్‌లో శ్రీజ 4-1 (10-12, 11-9, 11-6, 11-8, 11-6)తో చైనా యువ సంచలనం డింగ్ యిజిపై నెగ్గి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇదే టోర్నీలో మహిళల డబుల్స్‌లోనూ శ్రీజ-అర్చన ద్వయం 3-0తో భారత్‌కే చెందిన దియా-యశస్విని జంటపై గెలిచి విజేతగా నిలిచింది. ఇక పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోమానవ్ ఠక్కర్-హర్మీత్ దేశాయ్ ద్వయం 3-0 (11-8, 11-9, 11-8)తో నైజీరియాకు చెందిన ఒమొటయొ-సోలంకె జోడీపై గెలిచింది.

# అగ్రశ్రేణి జట్లకు అఫ్ఘాన్ షాక్

## 45 దేశాలపై జైత్రయాత్ర



**ఢిల్లీ:** ఒకప్పటి పసి కూన నేడు ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్లను ఒణికిస్తోంది. ఇప్పటి వరకూ 45 దేశాలపై విజయం సాధించి క్రికెట్ ప్రపంచంలో నబీ సరికొత్త చరిత్రను సృష్టించింది. గత ఏడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్‌లోనే ఆఫ్గనిస్థాన్ సంచలన ప్రదర్శన చేసింది. బలమైన పాకిస్థాన్, శ్రీలంక జట్లను ఓడించి తమ ఉనికిని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చాటుకుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్న టీ 20 ప్రపంచ కప్-2024లో రెండు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియాను మట్టి కరిపించింది. ఈ విజయంతో ఆ జట్టు వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర రికార్డు చేశాడు 45 దేశాలపై జట్టు సాధించిన విజయాలలో భాగమయ్యాడు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ ఇలా క్రికెట్ ఆడే పదే పది దేశాలకు అత్యంత ప్రాధాన్యతన ఉంది. అలాంటిది ఏకంగా 45 దేశాలపై ఆఫ్గనిసాథన్ జట్టు విజయాలు సాధించడం అంటే మామూలు విషయం కాదు. ఆఫ్గనిస్థాన్ జట్టు విజయాలు సాధించిన 45 దేశాల్లో ఐర్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, శ్రీలంక, బంగ్లాదేవ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పూర్తి స్థాయి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో సభ్య దేవాలు కావడం గమనార్హం. డెన్మార్క్, బహ్రెయిన్, మలేషియా, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, ఇరాన్ తదితర అన్ని దేశాలతోనూ తలపడడం, విజయం సాధించడం జరిగింది.

# క్లిష్ట దశలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎల క్ట్రానిక్స్ విడిభాగాల దిగుమతు లు పెరుగుతుండడం వల్ల దేశీయ సంస్థల ఉత్పత్తి ప్రమా దంలో పడుతుందని భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) హెచ్చరించింది. దీనివల్ల స్థానిక కంపెనీల స్థిరత్వంపై ప్రభావం పడుతుందని నివేదికలో పేర్కొంది. సిఐఐ తెలిపిన వివరాల ప్రకారం 'భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ క్లిష్ట దశ లో ఉంది. దిగుమతి ఆధారిత ఉత్పత్తులు పెరుగు తున్నాయి. విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు బదులుగా దేశీయంగా తయారవుతున్న పరికరాలను వినియోగించుకోవాలి. ఈ రంగంలో దేశీయ విలువ జోడింపు 15శాతం వద్దే ఉంది. దీన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ పరిశ్రమ ఊపందుకునేందుకు యేటా 6-8శాతం చొప్పున వృద్ధి నమోదవ్వాలి. ఎంపిక చేసిన విడిభాగాలను స్థానిక కంపెనీలు వినియోగించేలా, అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందించేలా పథకాలను రూపొందించాలి. 25-40 శాతం సబ్సిడీతో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్ల తయారీని ప్రోత్స హించడానికి ఒకప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలి. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కెమెరా మాడ్యూల్స్, డిస్ప్లే మాడ్యూల్స్ తయారీకి అవసర మయ్యే కాంపోనెంట్స్ దిగుమతి సుంకాలను తగ్గించాలి. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న నిపుణులు ఇతర దేశాలకు వలస వెళ్లకుండా అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది.



# ఎఫ్‌పిఒను భగ్నం చేయాలనే హిండెన్‌బర్గ్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** అమెరికా షార్ట్‌సెల్లర్ గత యేడాది అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు కుట్రపూరితమైనవని చైర్మన్ గౌతమ్ అదానీ పునరుద్ఘా టించారు. తమ మలిదళ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఒ)ను భగ్నం చేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు గుప్పించారని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ 32వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల వెనక రాజకీయశక్తులు కూడా ఉన్నా యని అదానీ ఆరోపించారు. వీటిని మీడియాలోని ఒక వర్గం మరింత ఎక్కువ చేసి చూపేందుకు ప్రయత్నిం చిందన్నారు. తద్వారా తమ గ్రూప్ ప్రతిష్ఠను దిగజార్చి కంపెనీల మార్కెట్ విలువను కుంగదీయాలని చూశార న్నారు. తమ కంపెనీలను అప్రతిష్ఠ పాల్జేసి ఆర్థికంగా హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే అలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తద్వారా తమ గ్రూప్‌పై మార్కెట్ వర్గాల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశా రని ఆరోపించారు.



హిండెన్‌బర్గ్ నిరాధార ఆరోపణలన్నింటినీ తాము సమర్థంగా ఎదుర్కొన్నామని అదానీ తెలిపారు. రూ.17,500 కోట్ల రుణ వాయిదాలను ముందస్తుగా చెల్లించి ఇన్వెస్టర్లు, రుణదాతల విశ్వాసాన్ని నిలబెట్టు కోగలిగామని పేర్కొన్నారు. ఎఫ్‌పిఒ విషయంలోనూ తమ కంపెనీ నైతిక విలువలకు కట్టుబడి వ్యవహరించిందని తెలి పారు. రూ.20వేల కోట్లు సమీకరించినప్పటికీ, వాట న్నింటిని తిరిగి ఇచ్చేశామని గుర్తుచేశారు. ఇన్వెస్టర్ల ప్రయోజనాలు, విలువలతో కూడిన వ్యాపారంపై తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. తమస్థానం లో ఇంకో కంపెనీ ఉన్నా, తిరిగి కోలుకోవడం సాధ్యం అయ్యేది కాదని అదానీ అభిప్రాయపడ్డారు. తమ వద్ద ఉన్న అధిక ద్రవ్యలభ్యతే తమని కాపాడిందని తెలి పారు. నగదునిల్వలను మరింత పెంచుకోవడం కోసం రూ.40వేల కోట్లు అదనంగా సమీకరించినట్లు వెల్లడిం చారు. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరలినన కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిం దని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు పాల్పడిన ట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరీబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రి స్తోందని తెలిపింది.

# హిందూజా ఫ్యామిలీకి జైలు శిక్ష అవాస్తవం!



**ముంబై, జూన్ 24:** హిందూజా కుటుం బానికి ఎటువంటి జైలు శిక్ష పడలేదని వారికి సంబంధించి న అధికార ప్రతినిధి తెలిపారు. హిందూజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందూజా, ఆయన భార్య కమల్ హిందూజా, కుమారుడు అజయ్, కోడలు నమ్రత తమ జెనివా నివాసంలో పనిచేసే భారతీయ వలస దారు సిబ్బందిని వేధించారంటూ స్విస్ కోర్టులో పిటి షన్ వేయగా కోర్టువారికి జైలుశిక్ష విధించినట్లు వార్తలు వచ్చాయి. అయితే హిందూజా కుటుంబంలోని నలు గురు సభ్యులను జైల్లో పెట్టలేదని, వారిపై మానవ అక్రమ రవాణా అభి యోగాలను కోర్టు కొట్టివేసినట్లు హిందూజా అధికార ప్రతినిధి ఒక ప్రక టనలో తెలిపారు. 'స్విస్ పౌరులైన హిందూజా కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు కమల్, ప్రకాశ్ హిందూజా, నమ్రత, అజయ్ హిందూజాలకు ఎలాంటి జైలు శిక్ష, నిర్బంధం విధించలేదు' అని పేర్కొన్నారు. మిగిలిన అభియోగాల్లో దిగువ కోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో తాము అపీల్ చేసినట్లు హిందూజా ప్రతినిధి చెప్పారు. 'స్విస్ చట్టాల ప్రకారం, అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పు వచ్చేంత వరకు నిర్దోషిత్వ భావన చాలా ముఖ్యమై నది కాబట్టి దిగువ కోర్టు తీర్పు పని చేయదు' అని వివరిం చారు. తమకు అర్థం కాని స్టేట్‌మెంట్లపై సంతకాలు చేయించారని బాధిత సిబ్బంది కోర్టులోప్రకటించారని, హిందూజా కుటుం బం తమను గౌరవంగా, హుందాగా, కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారని వారంతాసాక్ష్యం చెప్పా రని వివరించారు. స్విస్ న్యాయ ప్రక్రియపై తమకు పూర్తి విశ్వాసంఉందని, సత్యం గెలుస్తుం దని పేర్కొన్నారు.

# 'హీరో మోటోకార్ప్' ధరల పెంపు




**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన వాహనాల ధరలను పెంచనుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలు పెంచుతున్నట్లు హీరోమోటోకార్ప్ సోమవారం తెలిపింది. గరిష్ఠం 1500 రూపాయల వరకు ఈ పెంపు చేపడుతున్నట్లు పేర్కొంది. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరిగినందునే ధరలు పెంచా ల్సి వచ్చిందని హీరో ఓ ప్రకటనలో తెలిపింది. మోడల్‌ను బట్టి, మార్కెట్ ను బట్టి ఈ పెంపు ఉంటుందని తెలి పింది. హీరోసంస్థ స్ప్లెండర్, హెచ్‌ఎఫ్ డీలక్స్, గ్లామర్ వంటి మోటార్ సైకిళ్లతో పాటు జూమ్, డెస్టినీ 125 ఎక్స్‌టెక్ వంటి స్కూటర్లను విక్రయిస్తోంది. హీరో మోటోకార్ప్ షేరు స్వల్ప లాభంతో 5,477 రూపాయల వద్ద ట్రేడవుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఐసిఐసిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. నిఫ్టీ 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. మార్కెట్లు ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 131 పాయింట్లు పెరిగి 77,341 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.30 పాయింట్లు పెరిగి 23,547 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 43 పాయింట్లు పెరిగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 148 పాయింట్లు పెరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఆటో రంగానికి చెందిన షేర్లు లాభాల్లో కొనసాగడం మార్కెట్లను తిరిగి పుంజుకోవడంలో దోహదపడింది. ఎన్‌ఎస్‌ఇ లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, గ్రాసిమ్ ఇండియా, టాటా కన్జ్యూమర్, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్, హీరోమోటోకార్ప్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, బిపిసిఎల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బ్రిటానియా, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎల్ టిఐఎమ్, టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48గా ఉంది.



# వాణిజ్యం

## జిపి ఎకో సొల్యూషన్స్ ఐపిఒ భేష్

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లో జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో బంపర్ లిసింగ్ నమోదు చేసింది. కంపెనీ 298శాతం ప్రీమి యం ధరకు ఎన్‌ఎస్‌ఇ ఎస్ఎంఇలో రూ.375 వద్ద జాబితా చేయబడింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దరఖాస్తు చేసుకున్నప్పుడు షేర్లను పొందిన ఇన్వెస్టర్లు ఊహించని రాబడులను సోమవారం అందుకు న్నారు. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సోలార్ కంపెనీ షేర్లు మార్కెట్లో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్‌ఎస్‌ఇలో కంపెనీ షేర్ల ధర రూ.393.75 స్థాయికి చేరుకుంది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత ఐపిఒపై




బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్ల సొమ్ము కేవలం నిమి షాల్లోనే 4 రెట్లు పెరిగింది. వాస్తవానికి ఐపిఒ జూన్ 14న ప్రారంభించబడి జూన్ 19న ముగి సింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొ నేందుకు లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించిన విషయం విదితమే. దీని కింద పెట్టుబడి పెట్టాలంటే ఎవరైనా ఇన్వెస్టర్ కనీసం రూ.1,12,800 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్లను విజ యవంతంగా సమీకరించగా, ఇందుకోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. కంపెనీ జూన్ 13న యాంకర్ ఇన్వె స్టర్ల నుంచి రూ.8,30 కోట్లను సమీకరించింది. ఐపిఒ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉన్న మూడు రోజుల్లో 1187.72 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. చివరి రోజున 856.21 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. రిటైల్ విభాగంలోని ఐపిఒ చివరి రోజున 793 సార్లు సభ్యత్వం పొందగా, మొదటి రోజు 61.92 సార్లు, రెండ వ రోజు 269.59 సార్లు సబ్‌స్క్రిప్షన్ అందు కుంది. కంపెనీప్రమోటర్లు దీపక్ పాండే, అంజు పాండే, ఆస్తిక్‌మణి త్రిపాఠిలకు ఐపిఒకిముందర కంపెనీలో 86.40శాతం వాటా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.